సంపుటి 6, సంచిక 23
జూన్ 1-15, 2026
ఉచిత పంపిణీ కోసం

# న్యూ ఇండియా సమాచార్

12



సంవత్సరాలు

Follow Us @NISPIBIndia

## అభివృద్ధి కోసం విజన్

## దేశం కోసం మిషన్

నరేంద్ర మోదీ ప్రభుత్వం పుష్కర యానం (12 సంవత్సరాలు) సేవ, సుపరిపాలన, అభివృద్ధియానంలో నూతన లక్ష్యాలను నిర్దేశిస్తూ సాగిపోయింది. ఈ కాలంలో జాతి స్వయం-సమృద్ధిని, డిజిటల్ విప్లవాన్ని, మౌలిక వసతుల విస్తరణను సాధించింది. ప్రపంచ యవనికపై బలమైన గుర్తింపును పొందింది.

ఇ-కాపీ కోసం

ప్రపంచ పర్యావరణ దినోత్సవం – జూన్ 5

# ప్రకృతి, ప్రగతి
## రెండూ భారతదేశ సంస్కృతిలో అంతర్భాగాలు

*సహస్రాబ్ది చరిత్ర గల భారతీయ సంస్కృతిలో ప్రకృతితో సామరస్యపూర్వక సహజీవనం కీలకం. మన పూర్వీకులు पृथ्वीः पूः च उर्वी भव। (పృథ్వీః పూః చ ఉర్వీ భవ)అని ఆకాంక్షించారు.'మనం నివశిస్తున్న ఈ సమస్త భూమండలం, పర్యావరణం.. రెండూ మనందరికీ హితకరంగా మారి, మన కలలు సాకారం చేసుకునే అవకాశం కల్పించుగాక' అని దీని అర్థం. వాతావరణ మార్పుల ముప్పును ఎదుర్కోవడానికి ప్రస్తుతం ప్రపంచం యావత్తు తన కృషిని కేంద్రీకరించిన తరుణంలో భారత్ ఒక ఆశాజ్యోతిగా కనిపిస్తోంది. వాతావరణాన్ని, పర్యావరణాన్ని సంరక్షించుకునే దిశగా దేశం, పౌరులు అంకిత భావంతో ఐక్యంగా కృషి చేసినప్పుడే మనం భవిష్యత్తు తరాలకు సురక్షితమైన పర్యావరణాన్ని అందించగలుగుతాం.*

"

**పర్యావరణం, అభివృద్ధి మధ్య సమతూకం సాధించడం మన ప్రాచీన సాంప్రదాయంలో అంతర్గత లక్షణం. అదే సాంప్రదాయాన్ని నేడు మనం ''ఆత్మ నిర్భర్ భారత్''కు బలంగా మార్చుకుంటున్నాం. అన్ని ప్రాణులు, ప్రకృతి; వ్యక్తులు, సంఘటితత్వం; ఆత్మ, దైవిక భావం మధ్యన సమతూకం సాధించాలని మన ప్రాచీన గ్రంథాలు నిరంతరం బోధిస్తున్నాయి. మన కోసం మనం చేసుకునే పనులన్నీ పర్యావరణంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. అందుకే వనరుల సమర్థ వినియోగంపై భారతదేశం మరింత దృఢంగా కృషి చేస్తోంది.**

*–నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*



# న్యూ ఇండియా సమాచార్

సంపుటి 6, సంచిక 23 | జూన్ 1-15, 2026



సంపాదకులు
ధీరేంద్ర ఓఝూ
ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,
పత్రికా సమాచార కార్యాలయం,
న్యూఢిల్లీ

సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్
సంతోష్ కుమార్

సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్
పవన్ కుమార్

అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్స్
అఖిలేష్ కుమార్
చందన్ కుమార్ చౌదరి

లాంగ్వేజ్ ఎడిటర్లు
సుమిత్ కుమార్ (ఇంగ్లీష్)
రజనీశ్ మిశ్రా (ఇంగ్లీష్)
నదీమ్ అహ్మద్ (ఉర్దూ)

సీనియర్ డిజైనర్
ఫూల్ చంద్ తివారీ

డిజైనర్స్
అభయ్ గుప్తా
సత్యమ్ సింగ్




13 భాషల్లో అందుబాటులో ఉన్న 'న్యూ ఇండియా సమాచార్' చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి
https://newindiasamachar.pib.gov.in/news.aspx

'న్యూ ఇండియా సమాచార్' పాత సంచికలను చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి:
https://newindiasamachar.pib.gov.in.archive.aspx

'న్యూ ఇండియా సమాచార్' పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు 'X' లో @NISPIBIndiaను అనుసరించండి.

## లోపలి పేజీల్లో...




12 సంవత్సరాల సంకల్ప ప్రయాణం

### 'వికసిత భారత్' యానంలో నూతన శకం

జాతి సంకల్పాలను సాకారం చేయడంలో 2014-2026 సంవత్సరాల మధ్య కాలం నూతన అధ్యాయాన్ని రచించింది. ఈ కాలం అనేక కీలక పరివర్తనలను తీసుకువచ్చింది. నేడు దేశంలోని ప్రతి పౌరుడు ఈ మార్పులో తాను సైతం భాగం అని భావిస్తున్నాడు... | 8-68

### సోమనాథ ఆలయ పునరుద్ధరణకు 75 సంవత్సరాలు

చెక్కు చెదరని భారతీయ శక్తికి ప్రతీక సోమనాథ అమృత మహోత్సవ్



తన గుజరాత్ పర్యటనలో భాగంగా పిఎం నరేంద్ర మోదీ వడోదరాలో సర్దార్ ధామ్ హాస్టల్‌ను ప్రారంభించారు. | 72-74


**వ్యక్తిత్వం: దామోదర్ మీనన్**
స్వాతంత్ర్య పోరాటంలో కలాన్ని ఆయుధంగా మలచిన పాత్రికేయుడు | 4

**ఖరీఫ్ పంటలకు ఎంఎస్‌పి, రెండు సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం**
కేంద్ర మంత్రిమండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు | 5-7

**ఆధ్యాత్మికత, ఆధ్యాత్మిక చైతన్యం ఇనుమడింపచేసిన బెంగళూరు**
ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పిఎం నరేంద్ర మోదీ | 69


### ఆధునిక మౌలిక వసతులు నిర్మిస్తున్న భారత్




తెలంగాణలోని హైదరాబాద్‌లో మే 10వ తేదీన రూ.9,400 కోట్ల విలువ గల అభివృద్ధి ప్రాజెక్టుల్లో కొన్నింటికి శంకుస్థాపన చేసి, మరికొన్నింటిని ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ | 70-71


**Published:** Kanchan Prasad, Director General, on behalf of Central Bureau of Communication
**Communication Address :** Room No–1077, Soochna Bhawan, CGO Complex, New Delhi -110003.
**E-Mail : response-nis@pib.gov.in, RNI No. :** DELENG/2020/78829

# సంపాదకీయం...

## సంపూర్ణం - సమ్మిళితం - సర్వతోముఖ

### ప్రజా సేవ, ప్రజా విశ్వాసం, ప్రజా సంక్షేమంలో 12 సంవత్సరాలు

***నమస్కారం!***

2014 మే 26 సాయంత్రం భారత ప్రజాస్వామ్యంలో సువర్ణాక్షరాలతో లిఖితమైన సందర్భం. రాష్ట్రపతి భవన్ ప్రాంగణంలో తొలిసారిగా ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేసిన సాయంత్రం అది. ఆ తర్వాత 2024జూన్ 9వ తేదీన నరేంద్ర మోదీ వరుసగా మూడో సారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అలా ఆయన నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. అది కేవలం ఒక రాజకీయ యానం కాదు. "నవభారత" నిర్మాణానికి సాగిన సమగ్ర ప్రచారోద్యమం. ఈ అన్ని సంవత్సరాల కాలంలోనూ దేశ పౌరులందరూ ఎల్లప్పుడూ కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచారు. పేదలు, యువత, రైతులు, మహిళలు అభివృద్ధి చోదక శక్తులుగా గుర్తింపు పొందారు. పథకాలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, వాటి ప్రయోజనాలు సమాజంలో చిట్టచివరి వరుసలోని వ్యక్తికి కూడా చేరేలా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంది. "వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర" నిబద్ధతకు చక్కని ఉదాహరణగా నిలిచింది.

సాంస్కృతిక, ఆధ్యాత్మిక దృక్కోణంలో సైతం ఈ కాలం చారిత్రాత్మకమైనది. అంతర్జాతీయ యోగా దినోత్సవం ద్వారా భారతదేశ పురాతన సాంప్రదాయం యోగా అంతర్జాతీయ గుర్తింపు పొందింది. నేడు యావత్తు ప్రపంచం యోగాను ఆచరిస్తోంది.

జాతీయ భద్రతాపరంగా కూడా ప్రభుత్వం పలు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంది. ఉపాధి, వ్యవస్థాపకత్వం విభాగాల్లో కూడా భారత్ సరికొత్త గుర్తింపును సాధించింది. దేశంలో యువత ఇక ఏ మాత్రం ఉద్యోగార్థులు కాదు. వారు ఉద్యోగాల సృష్టికర్తలుగా మారుతున్నారు. ప్రపంచంలో మూడో పెద్ద స్టార్టప్ వ్యవస్థ గల దేశంగా, మొబైల్ తయారీలో రెండో అతి పెద్ద దేశంగా భారత్ గుర్తింపు సాధించింది. "డిజిటల్ ఇండియా" పాలనను పారదర్శకం చేసింది. పాలనను అందరికీ అందుబాటులోకి తెచ్చింది. అమిత వేగంగా రియల్ టైమ్ డిజిటల్ చెల్లింపులు (తక్షణ చెల్లింపు) జరుగుతున్న దేశంగా భారత్ గుర్తింపు సాధించింది. భారతదేశం ప్రపంచంలో అమిత వేగంగా పురోగమిస్తున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనేక దేశాల అత్యున్నత పౌర పురస్కారాలు అందుకున్నారు. ప్రపంచ యవనికపై పెరుగుతున్న భారత ప్రతిష్ఠకు ఇది నిదర్శనం.

గత 12 సంవత్సరాల కాలంలో ప్రభుత్వం గత కాలం నాటి లోపాలను సరిదిద్దడమే కాకుండా వర్తమానాన్ని కూడా పటిష్ఠం చేసింది. "2047 నాటికి వికసిత్ భారత్" ('Viksit Bharat @ 2047') అనే స్పష్టమైన లక్ష్యాన్ని జాతి ముందుంచింది. అలా **नागरिक देवो भव:** (నాగరిక్ దేవో భవః) (దేశ పౌరులే భగవద్ స్వరూపాలు) స్ఫూర్తిని బలోపేతం చేసింది. ప్రజా సేవ, ప్రజా విశ్వాసం, ప్రజా సంక్షేమం బాటలో కేంద్ర ప్రభుత్వం నిలకడగా ముందుకు సాగుతోంది. అలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని ప్రభుత్వం 12 సంవత్సరాల పాలనలోని విశేషాంశాలతో రూపుదిద్దుకున్నదే ఈ సంచికలోని ముఖపత్ర కథనం.

మా వ్యక్తిత్వ విభాగంలో స్వాతంత్ర్యోద్యమంలో కలాన్ని ఆయుధంగా మలచుకున్న దామోదర్ మీనన్ గురించిన కథనం ప్రచురించాం. ఇవి కాకుండా గత 15 రోజులుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న కార్యక్రమాల వివరాలు, కేంద్ర మంత్రిమండలి తీసుకున్న కీలక నిర్ణయాలు కూడా ఈ సంచికలో ప్రచురించాం.

కవర్ పేజీ లోపలి భాగంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం (జూన్ 5) సందర్భంగా ప్రత్యేక కథనం, వెనుక కవర్ పేజీపై జాతీయ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని ప్రధానమంత్రి ఇచ్చిన ఏడు ప్రధాన విజ్ఞప్తులను ప్రచురించాం.

***మీ అమూల్యమైన సలహాలు పంపుతూ ఉండండి.***

(ధీరేంద్ర ఓఝా)

**హిందీ, ఇంగ్లీషు సహా 11 భాషల్లో పత్రికను చదవండి/డౌన్ లోడ్ చేసుకోండి.**

*https://newindiasamachar.pib.gov.in/*

# మెయిల్ బాక్స్






## జాతీయాభివృద్ధి గురించి తాజా సమాచారం అందించడంలో కీలకం

న్యూ ఇండియా సమాచార్ 16-30, ఏప్రిల్ 2026 సంచికలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు ఇచ్చిన పిలుపు స్ఫూర్తిదాయకం. దేశ పౌరుల ఆరోగ్యం, సుసంపన్నత, అభివృద్ధికి సంబంధించిన ప్రతీ ఒక్క రంగంపై ప్రధానమంత్రి ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ సరైన సలహాల ద్వారా మార్గదర్శకం చేస్తున్నారు. ఇది అత్యంత కీలకమైన చర్య. అలాగే ఈ సంచికలోని సంపాదకీయం ద్వారా "భారతదేశంలో రెడ్ టెర్రరిజం అంతం" గురించిన సవివరమైన సమాచారం అందుకున్నాను. శ్రీ మోదీ ప్రభుత్వం సాధించిన ఘన విజయాల్లో ఇదొకటి. స్వాతంత్ర్యానంతరం గిరిజన ప్రాంతాల్లో నిరంతరాయంగా సాగిన నక్సల్ దాడులు ఆయా ప్రాంతాల అభివృద్ధిని నిలువరించాయి. ఎంతో ప్రజా సంపదకు నష్టం వాటిల్లింది. ఎందరో సైనికులు ప్రాణాలు కోల్పోయారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుని భారీ స్థాయిలో వ్యతిరేక ప్రచారోద్యమం సాగించడం ద్వారా నక్సలిజంను నిర్మూలించడంలో ఘన విజయం సాధించింది. అందుకే నరేంద్ర మోదీ ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలపై దేశ ప్రజలు దృఢమైన విశ్వాసం ఏర్పరచుకున్నారు.

birkhakd@gmail.com

## ఆర్థిక విధానాలపై సవివరమైన చక్కని సమాచారాన్ని అందిస్తున్నారు

న్యూ ఇండియా సమాచార్ కృషిని ప్రశంసిస్తూ నేను ఈ లేఖ రాస్తున్నాను. వృత్తిపరంగా చార్టర్డ్ అకౌంటెంట్ అయిన నేను జాతీయాభివృద్ధి, ప్రభుత్వ పథకాలు, ఆర్థిక విధానాలపై అందిస్తున్న సర్వసమగ్ర సమాచారం నా వృత్తికి ఎంతో ఉపయోగకరంగా ఉంటోంది. వృత్తి నిపుణులకు చక్కని సమాచారం అందించేందుకు కృషి చేస్తున్నందుకు మీకు ధన్యవాదాలు.

**ధర్మేష్ బెలాదియా**
dbeladiya32@gmail.com

## ప్రజలకు విలువైన సమాచార వనరు

న్యూ ఇండియా సమాచార్ ద్వారా అద్భుతమైన కృషి చేస్తున్నందుకు మీకు, మీ బృందానికి హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. ఇది అద్భుతమైన పత్రిక. తమిళం సహా అన్ని భారతీయ భాషల్లో అందించడం ద్వారా అది మరింత ప్రత్యేకంగా నిలిచింది. దేశవ్యాప్తంగా ప్రజలందరూ ప్రభుత్వ కార్యకలాపాలు, విజయాలు, విజన్ గురించి సులభంగా తెలుసుకోగలుగుతున్నారు. ప్రత్యేకించి ప్రధానమంత్రి పాల్గొంటున్న కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు, వివిధ ప్రభుత్వ కార్యక్రమాలన్నీ ఒకే వేదికపై అందిస్తున్న పత్రిక న్యూ ఇండియా సమాచార్. ఈ పత్రిక ప్రజలకు సమాచార వనరు. ప్రజలకు అధికారపూర్వకమైన, స్ఫూర్తిదాయకమైన సమాచారం అందించడంలో మీ అంకిత భావం, నిబద్ధత అత్యంత ప్రశంసనీయం. రాబోయే సంవత్సరాల్లో సైతం ఇలాగే విజయ పథంలో పయనించాలని మీకు, మీ బృందానికి శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను.

**ఎస్.రాజేశ్‌కన్నా**
kisanmorcha.gs@gmail.com

## ప్రభుత్వ కార్యక్రమాల సమాచారాన్ని అందించడం ఎంతో ఉపయోగకరం

నేను న్యూ ఇండియా సమాచార్ పత్రిక క్రమం తప్పకుండా చదువుతూ ఉంటాను. ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాల గురించిన సమాచారం తెలుసుకునేందుకు ఈ పత్రిక ఉపయోగకరంగా ఉంది. నా చుట్టుపక్కల వారికి కూడా నేను నిరంతరం ఆ సమాచారం తెలియచేస్తూ ఉంటాను.

**పరుల్ శర్మ**
ps308616@gmail.com

## న్యూ ఇండియా సమాచార్ ఉపయోగకరమైన పత్రిక

న్యూ ఇండియా సమాచార్ ఎంతో ఉపయోగకరమైన పత్రిక. మనం వికసిత్ భారత్ బాటలో పయనిస్తున్నాం. ఇది ప్రతీ ఒక్క భారతీయునికి గర్వకారణం.

**ఓం లత అఖోరీ**
omlata.akhouri@gmail.com

**ఉత్తర ప్రత్యుత్తరాల చిరునామా: రూమ్ నంబర్ -1077, సూచనా భవన్, సీజీఓ కాంప్లెక్స్, న్యూఢిల్లీ - 110003**

**E-Mail: response-nis@pib.gov.in**



స్వాతంత్ర్య పోరాటంలో

# కలాన్ని ఆయుధంగా మలచిన పాత్రికేయ ధీరుడు

జననం: జూన్ 10, 1906 | మరణం: నవంబర్ 1, 1980

***కెప దామోదర్ మీనన్.. భారతదేశ స్వాతంత్ర్యం కోసం సాగిన పోరాటంలో క్రియాశీల పాత్ర పోషించిన, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా శక్తిమంతమైన గళాన్ని వినిపించిన ప్రముఖ పాత్రికేయుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక కార్యకర్త. మాతృభూమి పత్రికతో సుదీర్ఘానుబంధం కలిగిన ఆయన పలు సామాజిక, రాజకీయ అంశాలపై ప్రభావవంతమైన వ్యాసాలు రాశారు. నిర్భీతి, సమగ్రత, పక్షపాత రహిత వైఖరి, ప్రజా ప్రయోజనాల పట్ల లోతైన అవగాహన ఆయన పాత్రికేయంలో కీలకమైన లక్షణాలు. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన ఈ లక్షణాలనే తిరుగులేని ఆయుధాలుగా మలుచుకున్నారు. ప్రజాసేవ అనే పవిత్రమైన లక్ష్యంతో స్వాతంత్ర్యానంతరం సైతం దామోదర్ మీనన్ ప్రజా చైతన్యం, విద్య, సామాజిక సంస్కరణలకు ఎనలేని కృషి చేశారు, అవిరళ సేవలందించారు.***

బ్రిటిషర్లు క్రూరత్వం ప్రదర్శించిన కాలంలో సైతం దామోదర్ మీనన్ ఆయన పాత్రికేయంలో నిర్భీతిని, పక్షపాత రహిత వైఖరిని ప్రదర్శించారు. కేరళలోని (ఇప్పుడు కేరళం) కరుమల్లూర్‌లో ఆయన 1906 జూన్10వ తేదీన జన్మించారు. సత్యం, సమగ్రత, సేవ అనే విలువలకు సజీవ నిదర్శనం మీనన్ జీవితం. తిరువనంతపురంలోని మహారాజా కళాశాలలో, ఆ తర్వాత బర్మాలోని (ప్రస్తుతం మయన్మార్) రంగూన్ విశ్వవిద్యాలయంలో ఆయన విద్యాభ్యాసం సాగింది. తదుపరి త్రివేండ్రంలో ఆయన న్యాయశాఖలో పట్టభద్రుడయ్యారు. విద్యాభ్యాసం అనంతరం ఆయన ప్రజాసేవ, జర్నలిజం వైపు ఆకర్షితులయ్యారు. మహాత్మా గాంధీ స్ఫూర్తితో ఆయన తదుపరి దశలో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు.


దామోదర్ మీనన్ జీవితంపై మహాత్మా గాంధీ, ఆయన ఆదర్శాలు బలమైన ముద్ర వేశాయి. మహాత్మా గాంధీ నాయకత్వంలో సాగిన "ఉప్పు సత్యాగ్రహం", "శాసనోల్లంఘన" ఉద్యమాల్లో ఆయన చురుకైన పాత్ర పోషించారు. ఆయన పోషించిన క్రియాశీల పాత్ర కారణంగా జైలు శిక్ష కూడా అనుభవించారు. ఆయన "క్విట్ ఇండియా ఉద్యమం"లో సైతం పాల్గొని, ఆ ఉద్యమ కీలక నేతల్లో ఒకరుగా ఎదిగారు. ఈ కారణంగా బ్రిటిష్ అధికారులు ఆయనను మరోసారి అరెస్టు చేశారు. 1942-1945 సంవత్సరాల మధ్య కాలంలో ఆయనను నిర్బంధంలో ఉంచారు.

దామోదర్ మీనన్ 1948 వరకు ప్రఖ్యాత మలయాళ పత్రిక "మాతృభూమి" సంపాదకుడిగా పని చేసిన కాలంలో పలు ప్రజా సమస్యలు వెలుగులోకి తెచ్చారు. ఆ పత్రిక ద్వారా భారతీయులపై బ్రిటిషర్ల అణచివేత ధోరణులను ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆయన తన కెరీర్‌లో భాగంగా "సమదర్శి", "స్వతంత్ర", "కాహళం", "పవర్ శక్తి" వంటి పత్రికలకు సంపాదకత్వం వహించారు. స్వాతంత్ర్యానంతరం సైతం ఆయన జాతీయ ప్రయోజనాలే లక్ష్యంగా తన కృషి కొనసాగించారు. ఆయన లోక్‌సభకు, రాష్ట్ర లెజిస్లేటివ్ అసెంబ్లీకి కూడా ఎన్నికయ్యారు. కేరళ లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎన్నికైన అనంతరం ఆయన రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా కూడా చేరారు. ఆయన సరళమైన ఆర్థిక విధానాలను ప్రోత్సహించారు. ఆయన కులాంతర వివాహాలే కాకుండా మతాంతర వివాహాలకు కూడా మద్దతు ఇచ్చారు. 1980 నవంబర్ 1వ తేదీన ఆయన కన్నుమూశారు. 2022 మార్చి 18వ తేదీన "మాతృభూమి" శతాబ్ది వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా దామోదర్ మీనన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుర్తు చేసుకుని, నివాళి అర్పించారు.

కేంద్ర మంత్రిమండలి నిర్ణయాలు

# ఖరీఫ్ పంటలకు ఎమ్ఎస్‌పి,

## రెండు సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం



*దేశవ్యాప్తంగా రైతుల ప్రయోజనాల పరిరక్షణకు, వారి ఆదాయాల పెంపునకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం విశేషమైన నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే 2026 ఖరీఫ్ సీజన్‌కు కనీస మద్దతు ధరల (ఎమ్ఎస్‌పి) పెంపునకు కేంద్ర మంత్రిమండలి ఆమోదించింది. రైతుల ఆదాయాల పెంపు, వ్యవసాయానికి గిట్టుబాటు ధరలు అందించడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠత కృషిలో ఇది ఒక విశేషమైన అడుగు. దీనికి తోడు మంత్రిమండలి అనేక కీలక ప్రతిపాదనలు ఆమోదించింది. ఇండియా సెమీ కండక్టర్ మిషన్ (ఐఎస్ఎమ్) లో భాగంగా మరో రెండు సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది.*

**నిర్ణయం: 2026-27 మార్కెటింగ్ సీజన్‌లో 14 ఖరీఫ్ పంటలకు ఎమ్ఎస్‌పికి ఆమోదం**

**ప్రభావం:** రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులకు సరైన ధర పొందేందుకు వీలుగా 2026–27 మార్కెటింగ్ సీజన్‌లో 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలను (ఎంఎస్‌పి) ప్రభుత్వం పెంచింది. సన్‌ఫ్లవర్ గింజలు (క్వింటాలుకు రూ.622), పత్తి (క్వింటాలుకు రూ.557), నైజర్ సీడ్ (క్వింటాలుకు రూ.515), నువ్వులు (క్వింటాలుకు రూ.500) పంటలకు గత సంవత్సరంతో పోల్చితే కనీస మద్దతు ధరలు అధికంగా పెరిగాయి.

**నిర్ణయం: ఇండియా సెమీ కండక్టర్ మిషన్ (ఐఎస్ఎమ్) లో భాగంగా మరో రెండు ప్రాజెక్టులకు ఆమోదం**

**ప్రభావం:** కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన ఈ రెండు ప్రతిపాదనల ద్వారా గుజరాత్‌లో సుమారు రూ.3,936 కోట్ల పెట్టుబడితో రెండు సెమీ కండక్టర్ తయారీ యూనిట్లు ఏర్పాటవుతాయి. వీటి ద్వారా వృత్తి నిపుణులకు 2,230 ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని అంచనా.

- ఈ రెండు అనుమతులతో దేశానికి చెందిన సెమీ కండక్టర్ వ్యవస్థకు విశేషమైన ఉత్తేజం కలుగుతుంది. ఐఎస్ఎమ్ లో భాగంగా అనుమతించిన మొత్తం ప్రాజెక్టుల సంఖ్య 12కి చేరుతుంది. మొత్తం పెట్టుబడుల విలువ రూ.1.64 లక్షల కోట్లకు చేరుతుంది.

- ఈ ప్రాజెక్టులు దేశం ప్రపంచ శ్రేణి చిప్ డిజైన్ సామర్థ్యాలు సాధించడానికి సహాయకారిగా నిలుస్తాయి. ప్రభుత్వం 315 విద్యా సంస్థలు, 104 స్టార్టప్‌లకు డిజైన్

మౌలిక వసతుల మద్దతు కల్పించడం ద్వారా ఈ కార్యక్రమం మరింత వేగం అందుకుంది.

- దేశంలో సెమీ కండక్టర్ వ్యవస్థ ఉత్తేజితం కావడంతోపాటు ఆ వ్యవస్థలో వేగం పెరుగుతుంది. ఇప్పటికే ఆమోదం పొందిన 10 ప్రాజెక్టులు వివిధ దశల్లో అమలులో ఉన్నాయి.

**నిర్ణయం: ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారంటీ పథకం (ఇసిఎల్‌జిఎస్) 5.0కు ఆమోదం.**

**ప్రభావం:** పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ఎదురైన సవాలు నుంచి వ్యాపార సంస్థలు కోలుకునేందుకు సహాయం అందించడం ఈ పథకం లక్ష్యం. దీనికి తోడు వ్యాపార సంస్థలు నిలకడగా కార్యకలాపాలు సాగించేందుకు, ఉద్యోగాలను సంరక్షించేందుకు, సరఫరా వ్యవస్థలను స్థిరంగా నిర్వహించేందుకు సహాయం అందించడం కూడా దీని లక్ష్యం.

- ప్రతిపాదిత క్రెడిట్ గ్యారంటీ పథకం వ్యాపారాలకు ప్రత్యేకించి ఎమ్ఎస్ఎమ్ఇలకు, విమానయాన రంగానికి ఆర్థిక సహాయం అందించడంలో కీలకంగా నిలుస్తుంది. వాటి అదనపు వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తీరుస్తాయి.
- సకాలంలో నిధులు అందుబాటులో ఉంచడం ద్వారా వ్యాపారాలు నిలదొక్కుకునేందుకు, ఉద్యోగ నష్టాలు నివారించేందుకు ఈ పథకం సహాయపడుతుంది.
- దేశీయ ఉత్పత్తి నిరంతరాయంగా సాగేందుకు, వ్యవస్థలో స్థితిస్థాపకతను కాపాడేందుకు కూడా సహాయకారిగా నిలుస్తుంది.

**నిర్ణయం: గుజరాత్‌లోని వడినార్‌లో నౌకా మరమ్మత్తు కేంద్రానికి ఆమోదం**

**ప్రభావం:** వడినార్ నౌకా మరమ్మత్తు కేంద్రం దేశంలో నౌకల మరమ్మత్తు మౌలిక వసతుల్లో ప్రస్తుత లోటును పరిష్కరిస్తుంది. ప్రస్తుతం దేశంలో 230 మీటర్ల కన్నా పొడవైన భారీ నౌకల మరమ్మత్తుకు సరైన వసతులు లేవు. 300 మీటర్ల కన్నా పొడవైన నౌకలను మరమ్మత్తు చేయడానికి అనువైన వడినార్ కేంద్రం దేశంలోనే భారీ నౌకలకు అధిక విలువ గల మరమ్మత్తులు చేపట్టే వీలు కల్పిస్తుంది. దీని వల్ల భారీ నౌకల మరమ్మత్తుల కోసం విదేశీ నౌకాశ్రయాలపై ఆధారనీయత తగ్గి విలువైన విదేశీ మారక ద్రవ్యం తరలిపోవడాన్ని నివారించగలుగుతాం.

- ఈ ప్రాజెక్టు స్థిరమైన ఉద్యోగావకాశాలు అందుబాటులోకి తెస్తుందని భావిస్తున్నారు. నౌకల రిపేర్, లాజిస్టిక్స్, అనుబంధ పరిశ్రమల్లో 290 ప్రత్యక్ష; 1,100 పరోక్ష ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. విస్తృతమైన సాగర పారిశ్రామిక వ్యవస్థకు ఇది చోదకంగా ఉంటుంది.

**నిర్ణయం: మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర్ ప్రదేశ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని 19 జిల్లాల్లో విస్తరించిన రైల్వే మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులకు ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం**

**ప్రభావం:** ఈ నిర్ణయం వల్ల ప్రస్తుతం ఉన్న భారతీయ రైల్వే నెట్‌వర్క్‌కు 901 కిలోమీటర్లు అదనంగా జోడవుతుంది.


- ఈ ప్రాజెక్టుల మొత్తం అంచనా వ్యయం రూ. 23,437 కోట్లు. 2030-31 నాటికి ఈ ప్రాజెక్టులు పూర్తి కావాలని నిర్దేశించారు.
- ఈ ప్రతిపాదిత మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులు ఉమ్మడిగా 83 లక్షల జనాభా ఉన్న సుమారు 4,161 గ్రామాలకు కనెక్టివిటీని పెంచుతాయి.

**వీటిలో ఈ దిగువ ప్రాజెక్టులున్నాయి.**

**నగ్దా-మథుర: 3వ, 4వ లైన్లు**

**గుంతకల్-వాడి: 3వ, 4వ లైన్లు**

**బర్వాల్-సితాపూర్: 3వ, 4వ లైన్లు**



**నిర్ణయం: సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) సవరణ బిల్లు 2026 పార్లమెంటులో ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదనకు ఆమోదం**

**ప్రభావం:** సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) చట్టం 1956ను సవరించి తద్వారా ప్రధాన న్యాయమూర్తి మినహా సుప్రీంకోర్టులో మొత్తం న్యాయమూర్తుల సంఖ్యను ప్రస్తుతం ఉన్న 33 నుంచి 37కి పెంచడం ఈ బిల్లు లక్ష్యం.

- న్యాయమూర్తుల సంఖ్యను పెంచడం వల్ల సుప్రీంకోర్టు మరింత సమర్థవంతంగా, సమర్థనీయంగా పని చేయగలుగుతుంది, వేగంగా న్యాయం అందించగలుగుతుంది.
- న్యాయమూర్తులు, ఇతర సహాయక సిబ్బంది వేతనాలు, భత్యాలను కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ఇండియా నుంచి భరిస్తారు.

**నిర్ణయం: 2026-27 చక్కెర ఉత్పత్తి సీజన్‌లో చెరకుకు న్యాయబద్ధమైన, సరైన ధర (ఎఫ్ఆర్‌పి) క్వింటాలుకు రూ.365గా నిర్ణయం**

**ప్రభావం:** చక్కెర రైతుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం 5 కోట్ల మంది చెరకు రైతులు, 5 లక్షల మంది చక్కెర మిల్లు కార్మికులు, అనుబంధ కార్యకలాపాల్లో పని చేస్తున్న వారికి ప్రయోజనం చేకూరుస్తుంది.

**నిర్ణయం: నాగపూర్ అంతర్జాతీయ విమానాశ్రయం స్థాయి పెంపునకు కేబినెట్ ఆమోదం**

**ప్రభావం:** నాగపూర్‌లో మల్టీ మోడల్ ఇంటర్నేషనల్ కార్గో హబ్, విమానాశ్రయం (మిహాన్ - MIHAN) అభివృద్ధి ప్రాజెక్టు కింద నాగపూర్ విమానాశ్రయాన్ని ప్రధాన ప్రాంతీయ ఏవియేషన్ హబ్‌గా తీర్చిదిద్దే క్రమంలో ఈ ప్రాజెక్టు ఒక ప్రధాన ఘట్టంగా నిలుస్తుంది. ప్రభుత్వ పర్యవేక్షణ, ప్రైవేట్ రంగ సామర్థ్యాలను ఉపయోగించుకుని ఈ విమానాశ్రయం భారీ పెట్టుబడులతో ఆధునికంగా రూపాంతరం చెందనుంది. మెరుగైన ప్రయాణికులు, కార్గో సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి.

- ఈ దశలవారీగా అభివృద్ధి ప్రణాళిక పూర్తయ్యే నాటికి విమానాశ్రయ వార్షిక ప్రయాణికుల రాకపోకల సామర్థ్యం 3 కోట్లకు చేరనుంది. తద్వారా సెంట్రల్ ఇండియాలో ప్రధాన విమానాశ్రయాల్లో ఒకటిగా ఇది సుస్థిరం కానుంది.

- ఈ పరివర్తనతో విదర్భ ప్రాంతంలో కనెక్టివిటీ మెరుగుపడడంతో పాటు ఆర్థిక మౌలిక వసతులకు ఉత్తేజం ఏర్పడుతుంది. సరకు రవాణా సామర్థ్యాలు కూడా గణనీయంగా పెరుగుతాయని అంచనా.



మంత్రిమండలి నిర్ణయాల పత్రికా సమావేశం వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

**నిర్ణయం: రూ.37,500 కోట్ల పెట్టుబడితో గనులకు చేరువలోనే ఏర్పాటయ్యే కోల్/లిగ్నైట్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టుల ప్రోత్సాహక పథకానికి ఆమోదం**

**ప్రభావం:** దేశంలో కోల్ /లిగ్నైట్ గ్యాసిఫికేషన్ కార్యకలాపాలు వేగవంతం చేయడం, తద్వారా 2030 నాటికి 10 కోట్ల టన్నుల జాతీయ గ్యాసిఫికేషన్ లక్ష్యం సాధించడం ఈ పథకం లక్ష్యం.

- ఈ పథకం దేశంలో ఇంధన భద్రత పటిష్ఠతకు దోహదపడుతుంది. కీలక ఇంధనాల దిగుమతి ఆధారనీయత తగ్గుతుంది. ప్రస్తుతం ఎల్ఎన్‌జి (50% పైగా), యూరియా (20%), అమ్మోనియా (100%), మెథనాల్ (80-90%) దిగుమతి చేసుకుంటున్నాం.

**నిర్ణయం: గుజరాత్‌లోని అహ్మదాబాద్ జిల్లాకు చెందిన నూతన ప్రాజెక్టులకు ఆమోదం**

**ప్రభావం:** దీనివల్ల భారతీయ రైల్వేల ప్రస్తుత నెట్‌వర్క్‌కు సుమారు 134 కిలోమీటర్లు జోడవుతుంది. ఈ ప్రాజెక్టుల మొత్తం అంచనా వ్యయం రూ.20,667 కోట్లు. 2030-31 నాటికి ఈ ప్రాజెక్టులు పూర్తి కావలసి ఉంది.

- ఈ ప్రాజెక్టు సెక్షన్ వల్ల అహ్మదాబాద్, ధోలేరా ఎస్ఐఆర్, త్వరలో అందుబాటులోకి రానున్న ధోలేరా విమానాశ్రయం, లోథాల్ నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్‌లకు కనెక్టివిటీ మెరుగుపడుతుంది.

- అహ్మదాబాద్, ధోలేరా మధ్య అనుసంధానత కారణంగా ప్రయాణికులకు ప్రయాణ వ్యవధి తగ్గుతుంది. ఉభయ నగరాల మధ్య రాకపోకలు సౌకర్యవంతం అవుతాయి. ఒకే రోజు తిరుగు ప్రయాణానికి కూడా వీలు కలుగుతుంది.

- సెమీ హై స్పీడ్ రైల్వే కనెక్టివిటీ వల్ల వందలాది కిలోమీటర్ల దూరంలో ఉంటున్న భిన్న నగరాల్లో నివశిస్తున్న ప్రజలు ఒకరికొకరు మరింత చేరువవుతారు.

**నిర్ణయం: 2030-31 నాటికి ప్రపంచ టెక్స్‌టైల్ మార్కెట్లతో పోటీ సామర్థ్యాన్ని పెంచుకోవడం, పత్తి రంగంలో స్వయం-సమృద్ధి సాధించడం లక్ష్యంగా రూ.5,659.22 కోట్ల పెట్టుబడితో చేపట్టిన "పత్తి ఉత్పాదక మిషన్"కు ఆమోదం**

**ప్రభావం:** భారత ప్రభుత్వ "5ఎఫ్" విజన్‌కు (వ్యవసాయ క్షేత్రాల నుంచి ఫైబర్‌కు, ఫైబర్ నుంచి ఫ్యాక్టరీకి, ఫ్యాక్టరీ నుంచి ఫ్యాషన్‌కు, ఫ్యాషన్ నుంచి విదేశాలకు లేదా ఫార్మ్ టు ఫైబర్ టు ఫ్యాక్టరీ టు ఫ్యాషన్ టు ఫారెన్) అనుగుణంగా ఈ మిషన్ రూపొందించారు.

- వ్యాధులు, పురుగులను తట్టుకుని అధిక దిగుబడి అందించగల విత్తనాలు (హెచ్‌వైవి) అభివృద్ధి చేయడం ద్వారా పత్తి ఉత్పాదకత పెంచడంపై ఈ మిషన్ దృష్టి సారిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు, కృషి విజ్ఞాన కేంద్రాలు, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు (ఎస్ఏయు) కనుగొన్న అత్యాధునిక పంట ఉత్పత్తి టెక్నాలజీలు ఉపయోగించి వినూత్న పంట ఉత్పత్తి విధానాలు అనుసరించడం, పరిశ్రమకు కలుషిత విత్తనాల సరఫరా తగ్గించడం, అధిక నాణ్యత గల పత్తి ఎగుమతులను ప్రోత్సహించడం ఈ మిషన్ ప్రధానాంశాలు.

- అంతేకాదు పరిశ్రమకు కాలుష్యం అతి తక్కువగా ఉన్న పత్తి సరఫరా చేయడం ద్వారా అధిక నాణ్యత గల పత్తి ఎగుమతులను ప్రోత్సహిస్తుంది. ●




12 సంవత్సరాల సంకల్ప యాత్ర

# వికసిత భారత్

# దిశగా ప్రస్థానంలో నవ శకం




## ముఖపత్ర కథనం
# 12 సంవత్సరాల
## వికాస యాత్ర

ఒక దేశ ప్రగతి ప్రస్థానం ఏదో ఒక దశలో కీలక మలుపు తిరుగుతుంది. అప్పుడు ఆ దేశం తననుతాను వినూత్నంగా రూపొందించుకుంటూ, నవ్య సంకల్పాలను స్వీకరిస్తుంది. వాటి సాకారానికి మార్గాలు అన్వేషించుకుంటూ అకుంఠిత దీక్షతో అంతిమ లక్ష్యం చేరడానికి పునరంకితం అవుతుంది. ఇటువంటి సందర్భాల్లోనే రూపాంతరీకరణకు పునాదులు పడి, అశేష ప్రజానీకం స్మృతిలో తరతరాలు నిలిచిపోయే మార్పులు సంభవిస్తాయి. దేశ రాజకీయాలలో పెనుమార్పులకు 2014లో బీజం పడింది.. ప్రజలు తమ వినూత్న తీర్పుతో నవోదయానికి నాంది పలికారు. ఆనాడు శ్రీకారం చుట్టుకున్న పురోగమన యాత్ర నేటికీ నిర్విరామంగా, నిరంతరాయంగా కొనసాగుతోంది. ఈ జాతి పునర్నిర్మాణ క్రమంలో జూన్ 9 నాటికి ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఇది 'వికసిత భారత్' దృఢ సంకల్ప సాకారం లక్ష్యంగా సాగుతున్న మహా యజ్ఞం. శాస్త్రోక్త సంప్రదాయానుసారం 'పుష్కరం'గా వ్యవహరించే '12' అంకెకు భారతీయ సంస్కృతిలోని అనేక ఆధ్యాత్మిక గ్రంథాల్లో ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. సాధకుడి పుష్కర కాల తపస్సు అతడిని ఆధ్యాత్మిక జ్ఞానం, స్వీయ సాక్షాత్కారం వైపు నడిపిస్తుంది. కాలంతో సమానంగా కఠోర తపమాచరించే ఈ దీక్ష అందరికీ సాధ్యమయ్యేది కాదు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన కొనసాగిన ఈ 12 ఏళ్ల అభివృద్ధి యాత్ర దేశ ప్రజల తక్షణావసరాలను తీర్చడంతో సరిపెట్టకుండా దీర్ఘ దృష్టితో, సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతూంది. ఈ 12 ఏళ్లుగా కఠోర తపస్సు, నిబద్ధత సహిత మథనం ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం 'విజయామృతం' సాధించింది. అమృతోపమాన కృషి పునాదిగా 'అమృత కాలం'లో దేశాన్ని 'వికసిత భారత్'గా తీర్చిదిద్దే అకుంఠిత దీక్షతో పునర్నిర్మాణ పథంలో జాతి నిర్ణయాత్మకంగా ముందడుగు వేస్తోంది.

పుష్కర కాలపు సంకల్ప సాధన యాత్రలో సేవా తత్వమే ప్రధానాశయంగా నిలిచింది. కర్తవ్య పథంలో అచంచల నిబద్ధతతో దూసుకెళ్లే క్రమంలో పాత విధానాలకు పాతర వేస్తూ, సరికొత్త ప్రగతికి బాటలు పడ్డాయి. దేశంలోని అణగారిన వర్గాల ప్రయోజనార్థం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలు చేసిన కార్యక్రమాలు తమదైన శాశ్వత ముద్రతో వాస్తవిక స్వేచ్ఛా భావనను రగిలించాయి. 'స్వాతంత్ర్య అమృత కాలం' నుంచి శ్రీకారం చుట్టుకున్న ఈ యాత్ర, శతాబ్ది వేడుకల దిశగా సాగుతూ 'నవ భారత్' ఉజ్వల భవితకు దారులు నిర్మిస్తోంది. యువత కలలకు ఈ నవ భారత్ రూపమిస్తోంది... నారీశక్తి ఆకాంక్షలు నెరవేరుస్తూ, పేదల ముందంజకు విస్తృత అవకాశాలు కల్పిస్తోంది. మధ్యతరగతి ఆశయాలకు రెక్కలు తొడుగుతూ కొత్త ఎత్తులకు చేరుస్తోంది. ఆర్థిక వ్యవస్థ శరవేగంతో పయనిస్తుండగా, గత 12 ఏళ్లలో అనేక పథకాల ప్రయోజనాలు లక్షలాది పేదల ముంగిటకు చేరాయి. ప్రతి పేద పౌరుడూ ఇవాళ 'ఉజ్వల నుంచి ఆయుష్మాన్ భారత్' వరకూ వివిధ పథకాల రూపాంతరీకరణ సామర్థ్యాన్ని గుర్తిస్తున్నాడు. ప్రభుత్వ పథకాల అమలు వేగం ఇనుమడించడంతో లక్ష్యాల సాధనలో అవి స్థిరంగా ముందడుగు వేస్తున్నాయి. మునుపటితో పోలిస్తే దేశం ఇప్పుడు మరింత వేగంగా సాగుతోంది. ఈ వేగాన్ని

*దేశ సంకల్పాల సాకారంలో 2014 నుంచి 2026 వరకూ గడచిన కాలం భారత ప్రగతి గాథలో నూతనాధ్యాయాన్ని లిఖించింది. విశిష్ట పరిణామాలకు దారితీసిన ఈ పుష్కర కాలపు మార్పు వైతాళికులలో తానూ ఒకడినని ప్రతి పౌరుడూ నేడు భావిస్తున్నాడు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన ఈ 12 ఏళ్లుగా సాధించిన విజయాలన్నీ కఠోర తపస్సు, నిబద్ధతల సహిత మథనం వల్ల లభించిన 'అమృతం'తో సమానం. ఈ అమృతోపమాన కృషి పునాదిగా ప్రస్తుత 'అమృత కాలం'లో దేశాన్ని 'వికసిత భారత్'గా తీర్చిదిద్దే అకుంఠిత దీక్షతో పునర్నిర్మాణ పథంలో జాతి నిర్ణయాత్మకంగా ముందడుగు వేస్తోంది.*

ముఖపత్ర కథనం 12 సంవత్సరాల సంకల్ప యాత్ర

కొనసాగిస్తూ ఈ 'అమృత కాలం'లో ప్రగతి ప్రస్థానానికి భారత్ శ్రీకారం చుట్టింది. ప్రతి గ్రామానికి రహదారి, ప్రతి కుటుంబానికీ బ్యాంకు ఖాతా, ప్రతి లబ్ధిదారుకూ ఆయుష్మాన్ భారత్ కార్డు, అర్హులైన ప్రతి ఒక్కరికీ 'ఉజ్వల' గ్యాస్ కనెక్షన్ వంటి లక్ష్యాలతో దూసుకెళ్తోంది. అదే విధంగా బీమా, పెన్షన్లు, గృహ నిర్మాణం వంటి పథకాలు సహా కార్యక్రమాలేవైనా, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. వీధి వ్యాపారులు, హాకర్లు 'స్వానిధి' పథకం ద్వారా బ్యాంకింగ్ వ్యవస్థతో ఏకీకృతం అవుతున్నారు. మరోవైపు 'హర్ ఘర్ జల్' కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం అమలు చేస్తోంది. సమగ్ర, సమాన, సార్వజనీన ప్రగతి సూత్రంతో దేశంలో ఏ ఒక్కరూ వెనుకబడకుండా.. ఏ ప్రాంతమూ నిర్లక్ష్యానికి గురికాకుండా కేంద్ర ప్రభుత్వం జాగ్రత్త వహిస్తోంది. మహిళలు, యువశక్తి, రైతులు, పేదలు, అణగారిన వర్గాలు... ఒకటనేమిటి- అన్ని వర్గాలపైనా సమ దృష్టితో ప్రగతి ఫలాలను సమగ్రంగా అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. తదనుగుణంగా గత 12 సంవత్సరాల్లో వెనుకబడిన ప్రాంతాల ముందంజకు ఎంతో కృషి చేసింది. తూర్పు భారతం, ఈశాన్య ప్రాంతం, యావత్ హిమాలయ ప్రాంతం, జమ్మూ, కశ్మీర్, లద్దాఖ్ సహా తీర, గిరిజన ప్రాంతాలన్నీ భారత భవిష్యత్ ప్రగతి ప్రస్థానానికి సారథ్యం వహిస్తున్నాయి. సుపరిపాలన తారకమంత్రంగా ఈ ప్రాంతాలన్నింటికీ కేంద్ర ప్రభుత్వం మార్గనిర్దేశం చేస్తోంది. ఆధిపత్యంతో పాలన కాకుండా సర్వజన సమ్మతి భావనను ప్రోది చేస్తోంది. "అందరి మద్దతు, అందరి విశ్వాసం, అందరి కృషి, అందరి ప్రగతి" (సబ్‌కా సాథ్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్, సబ్‌కా వికాస్) నినాదంతో పేదరికం, అవినీతి, ఉగ్రవాదం, జాతి-మతవాదాలకు తావులేని భారత్ పునర్నిర్మాణం వైపు స్థిరంగా ముందడుగు వేస్తోంది.



## వికసిత భారత్ మార్గం మరింత బలోపేతం

స్వాతంత్ర్యం సిద్ధించిన తక్షణం ప్రారంభించాల్సిన అనేక కార్యక్రమాల గురించి ఎర్రకోట బురుజుల పైనుంచే కాకుండా వివిధ వేదికల ద్వారానూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తావించారు. కానీ, నాటి పాలకులు దీర్ఘ దృష్టితో సుస్థిర పరిష్కారాన్వేషణపై దృష్టి సారించింది లేదు. పర్యవసానంగా అనేక ప్రాజెక్టులు ఏడు దశాబ్దాలుగా కునారిల్లుతూనే వచ్చాయి. అటువంటివన్నీ నేటి ప్రభుత్వ నాయకత్వంలో సాకారం అవుతున్నాయి. దేశం ఇవాళ అదృష్ట దేవత కరుణ కోసం కళ్ళుకాయలు కాచేలా ఎదురు చూడకుండా విస్పష్ట దృక్కోణం, దీర్ఘకాలిక విధానాలు, సుస్థిర పరిష్కారాలపై కేంద్రీకృత దృక్పథంతో నవ్య ప్రగతి సంప్రదాయాలకు శ్రీకారం చుడుతోంది. ఇవన్నీ 'నవ భారత్'ను రూపొందించేందుకు బాటలు వేస్తున్నాయి. గడచిన 12 ఏళ్లలో భారత్ తన ఆర్థిక పరిమాణాన్ని రెట్టింపు చేసింది. ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనతో వృద్ధి వేగం పుంజుకుంది. ఈ 12 ఏళ్ల కాలంలో రైల్వేలు, రహదారులు, విమానాశ్రయాలు, ఓడరేవులు, విద్యుత్తు, నీటి సరఫరా, గ్యాస్ పైప్లైన్ వంటి కీలక రంగాలకు బడ్జెట్ కేటాయింపులు దాదాపు 6 రెట్లు పెరిగాయి. దేశవ్యాప్తంగా అనేక భారీ ప్రాజెక్టుల పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఉత్తరాన జమ్మూ, కశ్మీర్లో ప్రపంచంలోనే ఎత్తయిన రైలు వంతెనల్లో ఒకటి 'చీనాబ్ వంతెన' నిర్మాణం పూర్తయింది. పశ్చిమాన ముంబయి నగరంలో దేశంలోనే పొడవైన సముద్ర వంతెన 'అటల్ సేతు' నిర్మితమైంది. తూర్పున అస్సాంలో బోగీబీల్ బ్రిడ్జి రూపుదిద్దుకుంది. దక్షిణాన ప్రపంచంలోనే అరుదైన నిట్టనిలువు వంతెన 'పంబన్ బ్రిడ్జి' నిర్మితమైంది.

అదేవిధంగా తూర్పు, పశ్చిమ ప్రత్యేక సరకు రవాణా కారిడార్లు కూడా త్వరలోనే పూర్తవుతాయి. దేశంలో తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్టు పనులు వేగంగా సాగుతున్నాయి. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ వంటి ఆధునిక రైళ్లు ఇప్పటికే దేశ రైల్వే వ్యవస్థను

మరింత ఆధునికీకరించాయి. దేశంలోని ప్రతి ప్రాంతం పరస్పర అనుసంధానితమైతే వికసిత భారత్ రూపొందే మార్గం మరింత సుగమం కాగలదు. ఈ సూత్రమే ప్రస్తుత పురోగమనానికి వెన్నుదన్నుగా ఉంటోంది. 'స్వయంసమృద్ధ భారత్' మూల సూత్రాన్ని నేడు కొత్త పార్లమెంట్ సౌధం, సెంట్రల్ విస్టా ప్రాజెక్టు ప్రతిబింబిస్తున్నాయి. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పనకు ఉద్దేశించిన తొలి చారిత్రక బిల్లుపై ఆమోద ముద్రకు ఈ కొత్త సౌధం ప్రత్యక్ష సాక్షిగా నిలిచింది. అలాగే, 34 సంవత్సరాల తర్వాత కొత్త జాతీయ విద్యా విధానం రూపుదిద్దుకుంది. భారత్ను ప్రపంచ జ్ఞానశక్తిగా నిలపడంలో ఇదొక గొప్ప ముందడుగు. ఇక ముమ్మారు తలాఖ్ రద్దు చట్టం, రామ మందిర నిర్మాణం, బోడో ఒప్పందం, ఆర్టికల్ 370 రద్దు సహా దేశంలో శాంతి, సామరస్యాలు పరిఢవిల్లేందుకు అనేకానేక నిర్ణయాలు బాటలు పరిచాయి. ఇవన్నీ దశాబ్దాలుగా అపరిష్కృత సమస్యల జాబితాకెక్కి మూలుగుతున్నవే. కానీ, ప్రధానమంత్రి మోదీ నాయకత్వాన దీర్ఘకాలిక పరిష్కారాలతో ఇవన్నీ సమసిపోగా 'నవ భారత్' క్రమంగా సాకారమవుతోంది.

## సాంకేతికత సారథ్యాన పరిణామాత్మక నవ శకం

భవిష్యత్ దృక్పథంతో సాంకేతిక విధానాలను రూపొందించే ప్రపంచ దేశాల్లో భారత్ అగ్రస్థానాన నిలిచింది. అనేక రంగాలపై లోతైన ప్రభావం చూపుతున్న సాంకేతిక పరిజ్ఞానం పారదర్శకతలో నూతనాధ్యాయానికి నాంది పలికింది. పట్టణాలతో పోలిస్తే గ్రామీణ భారత ప్రజానీకమే నేడు ఇంటర్నెట్ అధికంగా వాడుతున్నారు. కోవిడ్ సమయంలో 'యూపీఐ' వంటి చెల్లింపు వేదికలకు నవ్యోత్తేజం లభించడమే ఇందుకు నిదర్శనం. ఆధునిక డిజిటల్ లావాదేవీలను ప్రజలు తమ జీవనశైలిలో అంతర్భాగం చేసుకున్నారు. ఈ-కామర్స్ ద్వారా విస్తృత విపణులు వారికి చేరువయ్యాయి. సాంకేతికత వల్లనే అనేక పథకాల 100 శాతం ప్రయోజనాలు లబ్ధిదారుల ముంగిటకు చేరుతున్నాయి. ఒకానొక కాలంలో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం వెచ్చించే ప్రతి రూపాయిలో 15 పైసలు మాత్రమే లబ్ధిదారులకు చేరేదని సాక్షాత్తూ దేశాన్ని ఏలినవారే చెప్పేవారు. కానీ, ఇప్పుడా దుస్థితి లేదు... పథకాల అమలు, పర్యవేక్షణలో సాంకేతికతే ప్రధాన శక్తిగా ఉన్నందువల్ల గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అది దోహదం చేస్తోంది. హాజరీ రహిత ఆదాయపు పన్ను మదింపు వంటి సదుపాయాలతో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. 'ఈ-ఆఫీస్' వంటి కార్యక్రమాలు పరిపాలనను వేగిరపరచాయి. గ్రామాల్లో పోస్టల్ బ్యాంకుల ఏర్పాటు, పాఠశాలల్లో అటల్ ఇన్నొవేషన్ మిషన్ అమలు ద్వారా నవ్యావిష్కరణ సంస్కృతికి బీజం పడింది. ఒకప్పుడు భారత యువతలో ఉద్యోగాన్వేషణ ఒక సహజ ధోరణిగా ఉండేది. ప్రధానమంత్రి మోదీ దీన్ని పూర్తిగా మార్చేశారు. యువతరం ఉద్యోగార్థులుగా కాకుండా ఉపాధి సృష్టికర్తలుగా ఎదిగే సంస్కృతిని ప్రోత్సహించారు. అంకుర సంస్థలకు చేయూతతో పాటు ముద్రా పథకం ద్వారా యువత కొత్త శిఖరాలను అధిరోహిస్తున్నారు. గతంలో 'స్టార్టప్' అంటే ఏమిటో తెలిసింది కొద్దిమందికి మాత్రమే కాగా, ఇవాళ గ్రామీణులకూ దాని ప్రాధాన్యం అర్థమవుతోంది. అందుకే, అంకుర సంస్థలను 'యూనికార్న్'లుగా తీర్చిదిద్దడంలో వారు కూడా కృషి చేస్తున్నారు. ఫలితంగా భారత్ నేడు ప్రపంచంలో మూడో అతిపెద్ద అంకురావరణ వ్యవస్థగా ఆవిర్భవించింది.

## ప్రపంచంలో అగ్రస్థానానికి చేరే శుభ తరుణమిదే

గడచిన పుష్కర కాలంలో జాతీయంగా, అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠ ఇనుమడించి, మన దేశం విశ్వసనీయ నాయకత్వ స్థాయికి ఎదిగి, వర్ధమాన దేశాల తరఫున తన గళం వినిపించింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధ సంక్షోభంలో 'ఆపరేషన్ గంగ' ద్వారా, గ్లాస్గోలో 'కాప్26', షర్మ్ అల్-షేక్లో 'కాప్27' సదస్సులలో భారత్ పోషించిన పాత్రే ఇందుకు నిదర్శనం. ఐక్యరాజ్య సమితి, 'బిమ్స్టెక్' జి20 వంటి అంతర్జాతీయ వేదికల పైనా భారత్ గళాన్ని ప్రపంచం విశ్వసిస్తోంది. 'జి20'కి అధ్యక్షత వహించిన సందర్భంగా భారత్ ప్రపంచానికి ఓ కొత్త మార్గం చూపింది. ఇందులో భాగంగా భారతీయ సంస్కృతీ వైభవాన్ని, సామర్థ్యాన్ని ప్రపంచం గుర్తించేలా చేసింది. పర్యావరణ పరిరక్షణలో 'మిషన్ లైఫ్', 'ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్' వంటి కార్యక్రమాల ద్వారా ప్రకృతితో, వన్యప్రాణులతో సమరస జీవన మార్గాన్ని చూపింది. 'వసుధైవ కుటుంబకం' అనే సౌహార్ద భావనతో ఇరుగుపొరుగు సహా ప్రపంచ దేశాల్లో అనేక సంక్షోభాల సందర్భంగా భారత్ సదా ఆపన్నహస్తం అందించింది. కోవిడ్ మహమ్మారి సమయంలో అంతర్జాతీయ ఔషధాగారంలా ఆదుకుంది. మొత్తం మీద వివిధ కార్యకలాపాల ద్వారా గడచిన 12 సంవత్సరాల్లో ప్రపంచ దేశాలకు విశ్వసనీయ భాగస్వామిగా అంతర్జాతీయ వేదికపై తన గుర్తింపును విస్తృతం చేసుకుంది. ఇటు దేశంలోనూ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో పరిస్థితులు పూర్తిగా మారాయి. సామాన్యుడు నేడు కేంద్ర ప్రభుత్వ పథకాలతో మమేకమై, దేశ ప్రగతి ప్రస్థానంలో వాస్తవ భాగస్వామిగా అవతరించాడు.

సాహసోపేత, పరిణామాత్మక సంస్కరణలకు మార్గదర్శకుడిగా, దూరదృష్టిగల నేతగా అవతరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'నవ్యారంభం-నవ్యోత్సాహం' భావనకు ప్రతీకగా నిలిచారనడంలో సందేహం లేదు. ఈ విధంగా 'నవ భారత్-వికసిత భారత్' దృక్కోణాన్ని సురక్షిత, సుసంపన్న, పురోగమన భారత రూపకల్పన యజ్ఞం ప్రస్ఫుటం చేస్తోంది. గడచిన 12 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వ సంకల్పాలు నెరవేరడాన్ని దేశంలోని ప్రతి పౌరుడూ ఇవాళ ప్రత్యక్షంగా గమనిస్తున్నాడు.

***ఈ నేపథ్యంలో 12 ఏళ్ల సంకల్ప యాత్ర సాధించిన విజయాలను మనమిప్పుడు- 'సంకల్పంతో సత్ఫలితం' (సంకల్ప్ సే సిద్ధి) దృక్కోణంలో తదుపరి ఐదు విభాగాల ద్వారా అవలోకిద్దాం...***




ముఖపత్ర కథనం
12 సంవత్సరాల
వికాస యాత్ర

# ప్రజా సేవకు అంకితం

***"నేనెవరో తెలిసిన వాళ్లకు నేనేమిటో కూడా తెలుసు. ఈ జీవితం నా కోసమో లేదా నా వాళ్ల కోసమో కాదు.. నేనున్నది పేదల కోసమే! పేదరికంలో పుట్టిన నాకు, అదెంత దుర్భరమో బాగా తెలుసు.. పేదల బాధలు ఎలాంటివో నాకు అనుభవైకవేద్యమే."***

*ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తననుతాను పరిచయం చేసుకునే తీరు. ఈ మాటలు దేశంలోని దళితులు, పేదలు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల వేదనపై అపరిమిత అవగాహన, కరుణగల సున్నితమైన వ్యక్తి హృదయ స్పందనకు ప్రతీక. అందుకే, ప్రతి నిర్ణయం 'అంత్యోదయ' ప్రాధాన్యంతో, పేదల సంక్షేమం లక్ష్యించేదిగా, ఆయన వ్యక్తిత్వాన్ని చాటేదిగా ఉంటుంది. ప్రతి జాతీయ ఆలోచన, భారతీయ సంస్కృతి, సిద్ధాంతం.. తదితరాలన్నీ 'వికసిత భారత్' స్వర్ణ స్వప్న సాకారానికే అంకితమయ్యాయి. ప్రజా సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే ఆయన దృక్కోణానికి ప్రాతిపదిక. ఈ దృక్పథమే దేశంలోని రైతులు, గ్రామీణ పేదలు, మధ్యతరగతి ప్రజానీకానికి రక్షణ కవచంగా నిలిచింది. ఆ మేరకు ప్రధానమంత్రి జనారోగ్య యోజన (పీఎం-జేఏవై) ద్వారా వారందరికీ ఆరోగ్య భద్రత లభించింది. గడచిన 12 సంవత్సరాల్లో పేదలు, రైతులు, మధ్యతరగతి ప్రజల ఆశలు చిగురించాయి. సార్వజనీన ప్రగతి సమగ్ర భద్రత వలయంతో ప్రతి పౌరుడినీ అనుసంధానించింది. స్వయంసమృద్ధ భారత్ దిశగా నిర్ణయాత్మక ముందడుగుకు దోహదం చేసిన అంశమిదే!*

# పేదల సంక్షేమం

## నిరుపేదకు సంక్షేమం నుంచి గౌరవప్రద జీవనం దాకా...

*కేంద్ర ప్రభుత్వ విజయాలు చర్చకు వచ్చినపుడు పేదల సంక్షేమమే నేడు ప్రధానాంశంగా నిలుస్తోంది. గడచిన 12 సంవత్సరాల్లో పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. వారి జీవన సముద్ధరణే ధ్యేయం తప్ప బుజ్జగించడం దీని లక్ష్యం కాదు. ఈ కృషిలో భాగమైన 'ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన' దేశ జనాభాలో విస్తృత వర్గాలకు ఆహార భద్రతనిచ్చింది. 'పేదల సంక్షేమం'పై 2014లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన సంకల్ప సాకారం దిశగా రూపొందిన పథకాలన్నీ గ్రామీణ, వెనుకబడిన వర్గాల జీవితాల్లో ఎన్నో సానుకూల మార్పులు తెచ్చాయి. కాబట్టే, భారత్లో పేదరికం వేగంగా తగ్గుతున్నదని విశ్వసనీయ అంతర్జాతీయ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రతి నిర్ణయంలోనూ పేదల సంక్షేమం–సాధికారతకు ప్రాధాన్యం ఇవ్వడమన్నది 'అంత్యోదయ' సూత్ర నిర్దేశిత నాయకత్వ శాశ్వత ధోరణిగా రూపాంతరం చెందింది.*

### పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన



**81** కోట్ల మంది ప్రజలకు 'పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన' కింద ఆహార ధాన్యాలు ఉచితంగా లభిస్తున్నాయి.

**5** సంవత్సరాల పాటు.. అంటే- 2024 జనవరి 1 నుంచి 2028 దాకా ఈ పథకాన్ని ప్రభుత్వం పొడిగించింది.

- దేశవ్యాప్తంగా 2024 మార్చి నుంచి పేదలకు సాధారణ బియ్యం స్థానంలో బలవర్ధక బియ్యం సరఫరా పథకాన్ని ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోంది.
- జాతీయ ఆహార భద్రత చట్టం కింద దేశమంతటా రేషన్ కార్డుల డిజిటలీకరణ 100 శాతం పూర్తయింది.
- అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరిధిలోని లబ్ధిదారులందరికీ 'ఒకే దేశం-ఒకే రేషన్ కార్డు' పథకాన్ని 2026 మార్చి నుంచి ప్రభుత్వం అమలులోకి తెచ్చింది.

### ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో...

**25** కోట్ల మంది పౌరులు పేదరికం నుండి విముక్తులయ్యారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రిగా తన మూడోసారి పదవీకాలంలో ఆయన మరింత వేగంగా వారికి సాధికారత కల్పించే కార్యక్రమాలను అమలు చేస్తున్నారు.

2015 నాటికి దేశంలో సామాజిక భద్రత స్థాయి **19%** అయితే, 2025 నాటికి ఇది 64.3 శాతానికి చేరింది. ప్రస్తుతం 94 కోట్ల మందికి పైగా ప్రజలకు కనీసం ఒక్క సామాజిక భద్రత పథకం కింద లబ్ధి చేకూరుతోంది.

**120** మిలియన్ మరుగుదొడ్లను 'స్వచ్ఛ భారత్ పథకం' లో భాగంగా నిర్మించడం ద్వారా దేశాన్ని బహిరంగ విసర్జన విముక్తం చేశారు. ప్రజారోగ్యం, పారిశుధ్యం దిశగా ఇదొక గణనీయ విజయం.




### ఆర్థిక భద్రత

**58.12** కోట్ల మేర 2026 ఏప్రిల్ 15 నాటికి ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన (పీఎంజేడీవై) బ్యాంకు ఖాతాలు ప్రారంభం కాగా, దాదాపు ₹2.94 లక్షల కోట్ల సొమ్మును ఈ ఖాతాల్లో జమ చేశారు.




**32.21** కోట్ల (55.8%) దాకా జన్‌ధన్ ఖాతాలు మహిళల పేరిట ఉండగా, మొత్తం ఖాతాలలో సుమారు 45.17 కోట్లు (78.2%) గ్రామీణ, పాక్షిక-పట్టణ ప్రాంతాల్లో ప్రారంభమైనవి కావడం గమనార్హం.



# ₹2 లక్షలు

ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన (పీఎంజేజేబీవై) లో భాగంగా పాలసీ తీసుకున్న వారు మరణిస్తే, వారి కుటుంబానికి లభించే మొత్తం. ఈ పథకం కింద ఇప్పటిదాకా 27.33 కోట్ల మంది నమోదయ్యారు.

- ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పీఎంఎస్‌బివై) పాలసీదారు మరణించినా, శాశ్వత వైకల్యం పాలైనా ₹2,00,000 దాకా బీమా రక్షణ లభిస్తుంది. శాశ్వత పాక్షిక వైకల్యానికి గురైతే ₹1,00,000 పరిహారంగా అందుతుంది. ఈ పథకం కింద ఇప్పటిదాకా 57.92 కోట్ల మంది నమోదయ్యారు.



**9 మిలియన్ల మందికి పైగా లబ్ధిదారులు అటల్ పెన్షన్ యోజన (ఏపీవై) లో భాగంగా నమోదు చేసుకున్నారు. ఈ పథకంలో అర్హులైన చందాదారులకు నెలవారీ పెన్షన్ లభిస్తుంది.**

- 'స్టాండప్ ఇండియా' పథకంలో భాగంగా షెడ్యూల్డు కులాలు-తెగలు సహా మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు 2,75,000 ఖాతాల ద్వారా ₹62,790 కోట్ల మేర రుణాలిచ్చారు. తద్వారా తయారీ, వ్యాపారం, సేవలు, వ్యవసాయం-అనుబంధ రంగాల్లో కొత్త వాణిజ్య-వ్యాపారాలను వారు ప్రారంభించారు.
- జన్‌ధన్-ఆధార్-మొబైల్ (జేఏఎం-జామ్) త్రయంతో శక్తిమంతమైన ఆర్థిక సార్వజనీనత కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ మేరకు జన్ధన్ ఖాతా, మొబైల్ నంబర్, ఆధార్ను సంధానించింది.
- **పీఎం స్వానిధి పథకం** – ప్రారంభం నుంచి 2026 ఏప్రిల్ 15 వరకూ 74.90 కోట్ల మంది వీధి వర్తకులకు రుణాలిచ్చారు.

## జల్ జీవన్ మిషన్

**126.1** మిలియన్ల గ్రామీణ గృహాలకు 2026 మే 13 నాటికి అదనంగా కొళాయి కనెక్షన్లు ఇచ్చారు.

ఈ కార్యక్రమం 2019లో ప్రారంభమైనప్పుడు దేశంలోని 32.3 మిలియన్ల (16.7 శాతం) గ్రామీణ గృహాలకు మాత్రమే కొళాయి కనెక్షన్ ఉండేది.

**15.85 కోట్ల కుటుంబాలకు 2026 మే 13 నాటికి కొళాయి నీరు సరఫరా అవుతుండగా, దేశంలోని మొత్తం గ్రామీణ కుటుంబాల సంఖ్య 19.36 కోట్లు కావడం గమనార్హం.**

- జల్ జీవన్ మిషన్ (జేజేఎం)ను 2028 డిసెంబరు వరకూ పొడిగించేందుకు 2026 మార్చి 10 నాటి సమావేశంలో కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది.



"

**నేనెంత కష్టపడినా నాకెప్పుడూ అలసట అనేది ఉండదు. నా కృషితో పేదల వదనాల్లో మెరిసే చిరునవ్వు ఎనలేని సంతృప్తినిస్తుంది.**

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

# రైతు సంక్షేమం: నవ శకారంభం

*భారత దేశానికి అన్నదాత... దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన రైతన్న దేశ ప్రగతి ప్రస్థానంలో నేడు అవిభాజ్య భాగస్వామిగా మారాడు. కేంద్రంలో వ్యవసాయ మంత్రిత్వ శాఖ పేరును 'వ్యవసాయ-రైతు సంక్షేమ శాఖ'గా మార్చడమే రైతులోకంపై ప్రభుత్వ పరంగా దృక్కోణ పరమైన మార్పును ప్రతిబింబిస్తుంది. ఒకనాటి ఉదాసీనత నేడు ఔదార్యంగా మారిన నేపథ్యంలో గత 12 ఏళ్ల నుంచీ రైతుల ప్రతి అవసరాన్నీ ప్రభుత్వం సమగ్రంగా తీరుస్తూ వస్తోంది. తొలకరి వానలతో దుక్కి నుంచి మొదలుపెట్టి 'విత్తనం నుంచి విపణి' దాకా- ప్రతి దశలో వివిధ పథకాల ద్వారా రైతుకు చేయూతనిస్తోంది. రైతు సంక్షేమంలో నవ శకారంభానికి ఈ సంఘటిత కృషి నాంది పలికింది.*

## ఆహార ధాన్యాల దిగుబడిలో వృద్ధి

**357.73** మిలియన్ టన్నులకు పైగా ఆహార ధాన్యాల దిగుబడిని 2024-2025 వ్యవసాయ సంవత్సరంలో భారత్ సాధించింది.

**150** మిలియన్ టన్నుల ఉత్పత్తి పరిమాణంతో ప్రపంచంలోనే అత్యధిక వరి ఉత్పాదక దేశంగా భారత్ ఆవిర్భవించింది.



- మన దేశం ప్రపంచంలో రెండో అతిపెద్ద మత్స్య ఉత్పత్తిదారుగానూ రికార్డు సృష్టించింది. 'నీలి ఆర్థిక వ్యవస్థ'లో భారత్ విజయానికి ఇదే నిదర్శనం.



- పాల ఉత్పాదనలోనూ ప్రపంచంలో అత్యంత విజయవంతమైన దేశాలలో ఒకటిగా భారత్ గుర్తింపు పొందింది. ఈ ఘనతకు దోహదం చేసింది పాడి సహకారోద్యమ బలమే!



## పీఎం కిసాన్ సమ్మాన్ నిధి

**ఈ పథకంలో భాగంగా అన్నదాతకు ఏటా ₹6,000 వంతున ఆర్థిక సహాయం లభిస్తుంది. ప్రత్యక్ష లబ్ధి బదిలీ (డీబీటీ) రూపంలో ఆధార్‌తో అనుసంధానించిన రైతుల బ్యాంకు ఖాతాల్లో మూడు వాయిదాలలో ఈ మొత్తం నేరుగా జమ అవుతుంది. ఈ పథకం ప్రారంభం నుంచి ఇప్పటిదాకా 22 వాయిదాలలో దేశంలోని రైతులకు ₹4.27 లక్షల కోట్లకు పైగా నిధులు పంపిణీ అయ్యాయి.**



## కనీస మద్దతు ధర పెంపును కొనసాగించిన ప్రభుత్వం

- అన్నదాత సాగుచేసే దాదాపు అన్ని రకాల పంటలకూ 2018-19 నుంచి ప్రభుత్వం కనీస మద్దతు ధరను పెంచుతోంది. సాగు వ్యయంపై కనీసం 1.5 రెట్లు అధికంగా.. అంటే- ఖర్చును మించి 50 శాతం ఎక్కువగా ధర లభించేలా భరోసా ఇస్తోంది.

ముఖపత్ర కథనం 12 సంవత్సరాల వికాస యాత్ర

## వ్యవసాయాభివృద్ధికి నిధులు

కేంద్ర బడ్జెట్ 2026-27లో వ్యవసాయ రంగానికి ₹1,32,561 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. అలాగే వ్యవసాయ విద్య-పరిశోధనల కోసం దాదాపు ₹9,967 కోట్లు కేటాయించడాన్ని బట్టి, వ్యవసాయ రంగ పురోగమనంపై ప్రభుత్వ నిబద్ధత స్పష్టమవుతోంది.

### ప్రధానమంత్రి కిసాన్ మాన్‌ధన్ యోజన

**60** ఏళ్లు, అంతకుపైబడిన వారికోసం కనీసం ₹3,000 వంతున నెలవారీ పెన్షన్ లభించేలా ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా నమోదు చేసుకునే నాటికి లబ్ధిదారులు తమ వయసును బట్టి ₹55 నుంచి ₹200 వరకూ చందా చెల్లించాల్సి ఉంటుంది.

**24.96** కోట్ల మంది రైతులు 2026 ఫిబ్రవరి 6 నాటికి ఈ పథకంలో నమోదు చేసుకున్నారు.



“

**రైతుకు ఖర్చులు తగ్గించడానికి, వారి ఆర్థిక భారాన్ని పంచుకోవడానికి ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో కృషి చేస్తోంది. ఈ మేరకు ప్రపంచంలోనే అతిపెద్ద పథకం ‘పిఎమ్ కిసాన్ సమ్మాన్ నిధి’ ద్వారా నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు ఆర్థిక సహాయాన్ని జమ చేస్తోంది.**

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

### రైతుకు రాయితీతో ఎరువుల సరఫరా కొనసాగింపు

కోవిడ్-19 మహమ్మారి, తదనంతర ప్రపంచ సంఘర్షణల ఫలితంగా అంతర్జాతీయ విపణిలో ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయి. దీనివల్ల విదేశాల నుంచి ఎరువుల కొనుగోలు కూడా అత్యంత కష్టసాధ్యంగా మారింది. అయినప్పటికీ, రైతులపై ఈ సంక్షోభ భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది.

**3,000** **రూపాయల అంతర్జాతీయ ధర గల యూరియా బస్తాను దేశంలోని రైతులకు ₹300 లోపు ధరకే కేంద్ర ప్రభుత్వం అందించింది.**



- ఈ కార్యక్రమం కోసం ₹12 లక్షల కోట్లకు పైగా నిధులు వెచ్చించడం ద్వారా రైతుపై ఆర్థిక భారాన్ని తగ్గించింది.
- గడచిన 12 ఏళ్లలో ప్రభుత్వం రైతు చుట్టూ బలమైన రక్షణ వలయాన్ని నిర్మించింది. ఈ మేరకు కనీస మద్దతు ధర, తక్కువ వడ్డీతో రుణాలు, పంటల బీమా, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి వంటి పథకాలు రైతులోకానికి అండదండగా నిలిచాయి.
- ఆధునిక సాంకేతికతతో వ్యవసాయ రంగ సంధానం వల్ల రైతులు సరికొత్త నీటిపారుదల పద్ధతుల వైపు మళ్లారు. పంటల సాగు సంపూర్ణ ప్రయోజనం లక్ష్యంగా ‘ప్రతి నీటిచుక్కతో మరింత ఫలితం’ (పర్ డ్రాప్ మోర్ క్రాప్) విధానాన్ని ప్రభుత్వం రూపొందించింది. దీని కింద డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ నీటి పారుదల సాంకేతికతలను రైతుకు అందుబాటులోకి తెచ్చింది.
- ప్రభుత్వం ప్రారంభించిన ‘కుసుమ్’ పథకంతో లబ్ధిపొందిన అనేక మంది రైతులు నేడు సోలార్ పంపులతో నీటిపారుదల ద్వారా పంటలు పండిస్తున్నారు. అంతేగాక, వాటి ద్వారా విద్యుదుత్పాదనతో అదనపు ఆదాయం కూడా ఆర్జిస్తున్నారు.



# మధ్యతరగతి ఆకాంక్షలకు కొత్త రెక్కలు

*భారత్‌లో అభివృద్ధి లేదా సుపరిపాలన పరంగా రూపాంతరీకరణ వేగం పుంజుకుంది. ప్రభుత్వ సంకల్ప శక్తి, సాహసోపేత నిర్ణయాలతో ప్రతి రంగంలోనూ మధ్యతరగతి ప్రజానీకం శక్తిమంతమైన వర్గంగా ఎదిగింది. దేశ జనాభాలో మూడో వంతుగానూ.. 'స్వయంసమృద్ధ, వికసిత భారత్' సంకల్ప సాకారంలో కీలక శక్తిగానూ నిలుస్తున్న మధ్యతరగతి వర్గం ఆకాంక్షలకు గడచిన 12 ఏళ్లుగా ప్రభుత్వం కొత్త రెక్కలు తొడిగింది.*

## ఆదాయపు పన్ను ఉపశమనం

కొత్త ఆదాయపు పన్ను విధానంలో వార్షికాదాయం **₹12** లక్షలుగా ఉన్నప్పటికీ పన్ను ఉండదు..



**₹75,000** ప్రామాణిక తగ్గింపు ఫలితంగా జీతభత్యాలపై జీవించే ఉద్యోగులు మొత్తం ₹12.75 లక్షల దాకా ఆదాయంపై పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు.

- పన్ను చెల్లింపుదారులందరికీ ప్రయోజనం కల్పిస్తూ 2025-26 కేంద్ర బడ్జెట్లో ఆదాయపు పన్ను శ్లాబుల సమగ్ర సవరణ.
- శ్లాబు శాతాల తగ్గింపు, మినహాయింపుల ద్వారా మధ్యతరగతి ప్రజానీకానికి ఆదాయపు పన్నులో గణనీయ ఉపశమనం. తద్వారా కుటుంబ వినియోగ వ్యయం, పెట్టుబడుల దిశగా నవ్యోత్తేజం.
- దేశంలో ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసేవారి సంఖ్య 2022లో 6.9 కోట్లు కాగా, 2025 నాటికి 9.2 కోట్లకు పెరిగింది.

## ఉడాన్ పథకం



**1.64+** కోట్ల మందికి పైగా పౌరులు 'ఉడాన్' పథకం ద్వారా 3.45 లక్షల విమాన ప్రయాణ సేవలను వినియోగించుకున్నారు.

ఈ పథకం అమలు వ్యవధిని ప్రభుత్వం పొడిగించింది. ఇందుకోసం దాదాపు ₹29,000 కోట్ల మేర నిధులను కూడా మంజూరు చేసింది.

**95** విమానాశ్రయాలు, హెలిపోర్టులు, జల విమానాశ్రయాలు ఇప్పుడు దేశంలోని 665 మార్గాలతో అనుసంధానమయ్యాయి.

- భవిష్యత్తులో దేశంలోని చిన్న పట్టణాల్లో 100 కొత్త విమానాశ్రయాలు, 200 హెలిపోర్టులు నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోంది.
- దేశంలో 2014కు ముందు 74 విమానాశ్రయాలు పని చేస్తుండగా, ఇప్పుడు 160కి పైగా విమానాశ్రయాల్లో కార్యకలాపాలు సాగుతున్నాయి.

## వందే భారత్ రైళ్లు

వందే భారత్ రైళ్లు ప్రారంభమైన నాటి నుంచి 2026 మార్చి 31 వరకూ లక్ష ట్రిప్పుల ద్వారా **9.1** కోట్ల మంది ప్రయాణికులు ప్రయాణించారు.


దేశంలో ఇప్పటిదాకా ప్రారంభమైన వందే భారత్ రైళ్ల సంఖ్య **162**. ఈ రైళ్ల వల్ల అనేక మార్గాల్లో ప్రయాణ సమయం గరిష్ఠంగా 45 శాతం తగ్గింది.

- **90** రైళ్లు 8 పెట్టెలతో నడుస్తుండగా,
- **38** రైళ్లు 20 పెట్టెలతోనూ
- **34** రైళ్లు 16 పెట్టెలతోనూ నడుస్తున్నాయి.

**పేదలకు, మధ్యతరగతికీ సేవలందించేందుకు అంకితమైన భారత రైల్వేలు నేడు 100 శాతం విద్యుదీకరణ దిశగా శరవేగంతో పురోగమిస్తున్నాయి.**



## ఉమంగ్ యాప్ ఒకే వేదిక,అనేక సేవలు




**11.02** కోట్ల మంది ప్రజలు ఉమంగ్ యాప్‌లో నమోదు చేసుకున్నారు.

**766.35** కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి.

**2,517** సేవలు ఈ వేదికపై లభ్యం.

ఈ యాప్ 2017లో ప్రారంభమైన నేపథ్యంలో- మధ్యతరగతికి ప్రభుత్వ సేవల సౌలభ్యం కలిగింది. తద్వారా అధిక నియంత్రణతోపాటు జనం బారులు తీరాల్సిన అగత్యం తప్పడమే కాకుండా సేవల వేగం కూడా పెరిగింది.

DigiLocker

**63.88** కోట్ల మందికి పైగా నమోదిత వినియోగదారులున్నారు.

**950** కోట్లకు పైగా పత్రాలు జారీ.



## దిగొచ్చిన మొబైల్ డేటా ధర

**97%** దాకా మొబైల్ డేటా ధర తగ్గడంతో 2014తో పోలిస్తే 2025-26లో చౌకగా లభిస్తోంది.

### స్థిరాస్తి రంగం నియంత్రణ

- ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజన పరిరక్షణతోపాటు గృహనిర్మాణ రంగంలో పారదర్శకత దిశగా 'రియల్ ఎస్టేట్ (రెగ్యులేషన్ అండ్ డెవలప్మెంట్) యాక్ట్-2016' (రెరా)ను పార్లమెంటు ఆమోదించింది.
- దేశంలోని 35 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నేడు 'రెరా' (RERA) అమలవుతుండగా, ఇప్పటిదాకా 1.57 లక్షల కేసులు పరిష్కృతమయ్యాయి.
- దేశవ్యాప్తంగా 'రెరా' పరిధిలో ప్రస్తుతం 1.61 లక్షలకు పైగా స్థిరాస్తి ప్రాజెక్టులు, 1.13 లక్షల మందికి పైగా రియల్ ఎస్టేట్ ఏజెంట్లు నమోదయ్యారు.



## పీఎం ఆవాస్ యోజన (అర్బన్)

పేదలకు గృహవసతి కల్పనలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కృషికి తోడ్పాటుగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన—అర్బన్ (పీఎంఏవై-యు)లో భాగంగా 2015 జూన్ 25 నుంచి కేంద్ర గృహనిర్మాణ-పట్టణ వ్యవహారాల శాఖ ఆర్థిక సహాయం అందిస్తోంది. దేశవ్యాప్తంగా పట్టణ లబ్ధిదారులలో అర్హతగల యువకులు, ఉద్యోగులు కనీస సౌకర్యాలతో కూడిన పక్కా ఇళ్లు పొందేలా చూడటమే ఈ కార్యక్రమ లక్ష్యం.




మొత్తం **125.15** లక్షల ఇళ్లను ఇప్పటిదాకా మంజూరు చేయగా, ఇందులో 13.67 లక్షల దాకా 'పీఎంఏవై-యు 2.0' లో భాగంగా మంజూరు చేసిన ఇళ్లు ఉన్నాయి.

మంజూరు చేసిన వాటిలో 116.57 లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాగా, 2026 మార్చి 2 నాటికి 97.30 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించారు.

### తపాలా ఆఫీసులలో పాస్‌పోర్టు సేవా కేంద్రాలు

**452** పోస్టాఫీసులలో పాస్‌పోర్టు సేవా కేంద్రాలను 23 సర్కిళ్ల పరిధిలో ఏర్పాటు చేశారు.



## పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన

**36.88** లక్షల కుటుంబాలు 2026 ఏప్రిల్ 30 నాటికి 'ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన'లో భాగంగా తమ ఇళ్ల పైకప్పు మీద సౌరవిద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నాయి.



**ఈ పథకంలో భాగంగా ₹19,480 కోట్ల మేర ప్రభుత్వం రాయితీ ఇచ్చింది.**

ఈ పథకంలో భాగంగా స్థాపిత సౌర విద్యుత్ సామర్థ్యం 10.77 గిగావాట్లు.

### శరవేగంగా పురోగమిస్తున్న ఆర్థిక వ్యవస్థ

గడచిన 12 ఏళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థ పునాదులు గణనీయంగా బలోపేతమయ్యాయి. అనేక అంతర్జాతీయ సంక్షోభాలు అవరోధంగా నిలిచినా, ప్రపంచంలో శరవేగంగా పురోగమించే ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ తన వేగాన్ని కొనసాగించింది. ఈ క్రమంలో ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడంలో తన సమర్థతను నిరూపించుకుంది. ఈ చర్యల ప్రత్యక్ష ఫలాలు నేడు దేశంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందుతున్నాయి.


> "దేశ పురోగమనంలో కీలక పాత్ర పోషించే మధ్యతరగతి కుటుంబాలకు తమ జీవన ప్రమాణాల మెరుగుదలపై గల ఆకాంక్షలను నెరవేర్చేలా నిరంతరం కృషి అవశ్యం. మన దేశం 2047 నాటికి 'వికసిత భారత్' కావాలన్న స్వప్నం సాకారమైతే, సామాన్యుల జీవితాల్లో ప్రభుత్వ జోక్యం తగ్గిపోవడం దాని ప్రధాన విశిష్టతలలో ఒకటిగా ఉంటుందన్నది నా ఆశావహ అంచనా."

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

# ఆరోగ్యం, సౌభాగ్యాల వైపు భారత్

*దేశ పౌరుల ఆయుర్దాయం సగటున ఒక ఏడాది పెరిగితే స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 4 శాతం పెరుగుదలకు తోడ్పడుతుందని మీకు తెలుసా? సరిగ్గా ఈ దృక్కోణంతోనే స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారి కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి ఆరోగ్య రంగానికి ఎనలేని ప్రాధాన్యమిచ్చింది. అంతేకాదు.. విధాన, రాజకీయ కార్యక్రమాల జాబితాలోనూ ఆ రంగాన్ని అగ్ర స్థానంలో నిలిపింది. ఆరోగ్య సంరక్షణ సదుపాయాల కల్పన ద్వారా ఆరోగ్యకర భవిష్యత్తుకు భరోసా ఇస్తూ గడచిన 12 ఏళ్లలో మెరుగైన ఫలితాల సాధన దిశగా భారత్ గణనీయ స్థాయిలో ముందడుగు వేసింది. ఇందులో భాగంగా ప్రపంచంలోనే అత్యంత భారీ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం 'ఆయుష్మాన్ భారత్'ను అమలు చేస్తోంది.*

## వైద్య విద్యలో 12 ఏళ్ల విప్లవం



**23** దేశంలో ఇప్పుడున్న 'అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ'ల (ఎఐఐఎంఎస్-ఎయిమ్స్) సంఖ్య.

**323** దంతవైద్య కళాశాలు, 942 'ఆయుష్' విద్యా సంస్థలు కూడా ఉన్నాయి.

**1,28,975** ఎంబీబీఎస్ సీట్లు ప్రస్తుతం అందుబాటులో ఉండగా, 2014తో పోలిస్తే ఈ సంఖ్య 51,384 నుంచి గణనీయంగా పెరిగింది.

**172%** గడచిన 12 సంవత్సరాల్లో వైద్య విద్య సీట్ల పెరుగుదల.

**818** అల్లోపతి వైద్య కళాశాలలు ప్రస్తుతం అందుబాటులో ఉండగా, 2014లో వాటి సంఖ్య 387 మాత్రమే.

**85,020** పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య విద్య సీట్లు నేడు అందుబాటులో ఉండగా, 2014లో వాటి సంఖ్య 31,185 మాత్రమే.

## టీకాలు



నవజాత శిశువులు, బాలలు, కిశోర బాలలకు **12** రకాల వ్యాధుల నుంచి రక్షణ కోసం టీకాల కార్యక్రమం.

- మిషన్ ఇంద్రధనుష్ (2015లో ప్రారంభం) ద్వారా టీకాలు పొందని లేదా స్వల్ప స్థాయిలో మాత్రమే పొందిన బాలలు, గర్భిణుల ఆరోగ్య రక్షణే లక్ష్యం.
- ఏటా 2.9 కోట్ల మంది గర్భిణులు, 2.54 కోట్ల మంది శిశువులకు ఉచిత టీకాలు లభిస్తున్నాయి.
- గర్భాశయ ముఖద్వార కేన్సర్ నుంచి రక్షణ కోసం 2026లో 'హెచ్‌పీవీ' టీకా ప్రారంభం.
- దేశంలో సంపూర్ణ టీకాల విస్తరణ 2015లో 62 శాతం కాగా, 2026 జనవరికల్లా 98.4 శాతానికి పెరిగింది.
- కోవిడ్-19 మహమ్మారి సమయంలో భారత్ 200 కోట్లకు పైగా కోవిడ్ టీకా డోసులు అందించింది.



## మెరుగైన ఫలితాలు

- దేశంలో 1990 నుంచి ప్రసూతి మరణాల్లో తగ్గుదల 86 శాతం కాగా, ప్రపంచ సగటు 48 శాతం మాత్రమే కావడం గమనార్హం.
- ఐదేళ్ల లోపు బాలల మరణాలు తగ్గుదలలో ప్రపంచ సగటు 61 శాతం కాగా, భారత్లో 78 శాతంగా నమోదైంది.
- నవజాత శిశు మరణాలు 70 శాతం తగ్గగా, ప్రపంచ సగటు తగ్గుదల 54 శాతమే.
- శిశు మరణాలు గత దశాబ్ద కాలంలో 37 శాతం తగ్గాయి.. 2013లో 1,000 సజీవ జననాలకు 40 మరణాలు నమోదవగా, 2023లో 25కు క్షీణించాయి.



### సంస్థాగత ప్రసవాలు

| | గ్రామీణ ప్రాంతాలు | | పట్టణ ప్రాంతాలు | |
|---|---|---|---|---|
| | సంవత్సరం 2017-18 | సంవత్సరం 2025 | సంవత్సరం 2017-18 | సంవత్సరం 2025 |
| సంస్థాగత ప్రసవాలు | 90.5% | 95.6% | 96.1% | 97.8% |

### ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన (పీఎం-జేఏవై)

- దేశంలో 2018 సెప్టెంబరు 23న ప్రారంభమైన ఈ పథకం ప్రపంచంలోనే అత్యంత భారీ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమంగా పరిగణన పొందింది.
- సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కుటుంబాలు సహా 70 ఏళ్లు దాటిన పౌరులందరికీ ఏటా ₹5 లక్షల వంతున ఉచిత ఆరోగ్య బీమా రక్షణ.

**12** కోట్ల మందికి పైగా ప్రజలు ఉచిత వైద్యం పొందారు.

**36,038** ఆస్పత్రులు పథకంలో భాగంగా నమోదయ్యాయి.

**43.93** కోట్లకు పైగా ఆయుష్మాన్ కార్డుల పంపిణీ.




### ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్

**1,84,235** ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు 2026 ఫిబ్రవరి 27 నాటికి దేశవ్యాప్తంగా పని చేస్తున్నాయి.

**42.6** కోట్ల మందికి పైగా 2025 డిసెంబరు 31 నాటికి దూరవైద్య సేవలు పొందారు.






## వైద్య పర్యాటకం

- 2025లో భారత్‌ను సందర్శించిన పర్యాటకులలో 5,07,244 మంది వైద్య చికిత్స కోసమే వచ్చారు.
- భారత వైద్య పర్యాటక విపణిలో వృద్ధి 2030 నాటికి $16.2 బిలియన్లకు చేరుతుందని అంచనా.
- ప్రపంచంలోని 172 దేశాలకు భారత్ ఇ-మెడికల్ వీసా, ఇ-మెడికల్ అటెండెంట్ వీసా సదుపాయం కల్పించింది.

## వైద్య పర్యాటక సూచీ 2020-21 ప్రకారం...

- ప్రపంచంలోని 46 ప్రధాన వైద్య పర్యాటక దేశాల్లో భారత్ 10వ స్థానంలో ఉంది.
- ప్రపంచంలోని 20 కీలక శ్రేయో విపణుల జాబితాలో భారత్ 12వ స్థానంలో ఉంది.
- ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోని 10 ప్రధాన ఆరోగ్య సంరక్షణ గమ్యాల్లో భారత్ 5వ స్థానంలో ఉంది..

## చౌకధరతో నాణ్యమైన మందులు




**19,200** నాణ్యమైన జనరిక్ మందులు 'ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన' (పీఎంబీజేపీ)లో భాగంగా జన ఔషధి కేంద్రాల్లో చౌకధరతో లభిస్తున్నాయి.

- ఈ కేంద్రాలలో 2,100కి పైగా మందులు మరియు 315 శస్త్రచికిత్స ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి; వీటిని మార్కెట్ ధరల కంటే 50 నుండి 90 శాతం తక్కువ ధరలకు విక్రయిస్తున్నారు.

దాదాపు **40,000** కోట్లకు పైగా సొమ్మును చౌకధర మందుల ద్వారా ప్రజలు పొదుపు చేశారు.

### తగ్గిన ఆర్థిక భారం

- ఆరోగ్య రక్షణ కోసం సొంత సొమ్ము 2014-15లో 62.6 శాతం ఖర్చు కాగా, 2020-21 నాటికి అది 39.4 శాతానికి తగ్గింది. 'ఆయుష్మాన్ భారత్-ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన' పథకం ఇందుకు గణనీయంగా తోడ్పడింది.



## జాతీయ ఆరోగ్య విధానం-2017

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన 2017 మార్చి 15వ తేదీ సమావేశమైన కేంద్ర మంత్రిమండలి జాతీయ ఆరోగ్య విధానం-2017కు ఆమోద ముద్ర వేసింది. సమగ్ర ఆరోగ్య సంరక్షణ విధానంతో ప్రజలకు ఆరోగ్య రక్షణ సదుపాయాల సార్వత్రిక లభ్యతపై భరోసా ఇవ్వడం దీని లక్ష్యం. తద్వారా ప్రజలపై ఆర్థిక భారం పడకుండా వారికి అత్యంత నాణ్యమైన ఆరోగ్య సేవలు లభించేలా చూడాలని ప్రభుత్వం నిశ్చయించింది.

### కీలక ఘట్టాలు

- భారత్ 2014లో పోలియో విముక్త దేశంగా అవతరించింది.
- నవజాత శిశువులలో టెటనస్ సమస్యను 2015లో పూర్తిగా నిర్మూలించింది.
- ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) 2024లో భారత్ను 'ట్రకోమా' విముక్త దేశంగా ప్రకటించింది.
- 'బ్లాక్ ఫీవర్' వ్యాధిని పూర్తిగా నిర్మూలించిన దేశంగా భారత్ త్వరలోనే రికార్డులకెక్కనుంది.






# నిరంతర సాధికారత యాత్ర

## అనుక్షణం అభివృద్ధి, ప్రతి మలుపులోను సరికొత్త అవకాశాలు

*ప్రగతి, ప్రతిష్ఠల పథంలో ప్రయాణం ప్రారంభించడానికి ముందు- అనాదిగా నిర్లక్ష్యానికి, ఉదాసీనతకు గురైన వర్గాలపై ప్రత్యేక దృష్టి అవశ్యం. ఆ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారిని గుర్తించడమే కాకుండా అంతకు మించి గౌరవించారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించే అన్ని విధానాలు, ప్రజా సంక్షేమ పథకాలలో అణగారిన వర్గాలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. ఇక "ఎక్కడ స్త్రీలకు గౌరవం లభిస్తుందో అక్కడ దేవతలు కొలువుదీరుతారు.. ఎక్కడ స్త్రీలకు అగౌరవం కలుగుతుందో అక్కడ అన్ని కార్యాలూ వ్యర్థమే" అనే మన ప్రాచీన నానుడి మహిళల సారథ్యంలో అభివృద్ధికి తారకమంత్రంగా మారింది. తదనుగుణంగా గడచిన 12 ఏళ్ల కృషితో ప్రతి రంగంలోనూ నారీశక్తి తన ప్రతిభను చాటుకుంది. అదే తరహాలో "ఇదే సముచిత తరుణం.. ఇదే సరైన సమయం.. ఇది భారత్‌కు అమూల్య సమయం" అనే పిలుపు 'వికసిత భారత్' దిశగా యువతకు కరదీపికగా మారింది. భారత యువత తమ ఆకాంక్షలకు కొత్త రెక్కలు తొడుక్కోవడానికి సిద్ధంగా ఉందనే వాస్తవానికి ఇదొక తిరుగులేని ఉదాహరణ. యువ శక్తి సామర్థ్యానికి నేడు సరికొత్త గుర్తింపు లభిస్తుండగా భారతీయ జ్ఞాన-విజ్ఞాన, శాశ్వత విజయాలకు నేటి 'అమృత తరం' ప్రతీకగా అవతరించింది. ఈ క్రమంలో గడచిన పుష్కర కాలం ఒక ప్రత్యేక యుగంగా కొనసాగింది. అణగారిన వర్గాలు, మహిళలు, యువత, రైతుల సాధికారతకు ఇది అంకితమైంది. అవగాహనా లోచనం, సమగ్ర దృక్పథం గల నవ భారత నాయకత్వం ప్రతి వర్గాన్ని.. ప్రాంతాన్ని అభివృద్ధిలో భాగస్వామిని చేసింది. ఈ విధంగా స్వర్ణ భారత్ ప్రగతి ప్రస్థానం శ్రీకారం చుట్టింది.*

# మహిళా సారథ్యం.. సాధికారత దిశగా భారత్

*"नारी तू नारायणी, तुमसे ही सामर्थ्य है, तुम्ही हो राष्ट्रशक्ति" "నారీ తూ నారాయణీ, తుమ్సే హీ సామర్ధ్య హై, తుమ్హీహో రాష్ట్రశక్తి" (నారీ నీవే నారాయణివి, సామర్థ్యానికి నీవే ప్రతీకవు, జాతికి శక్తిప్రదాతవు నీవే)– ఈ సంకల్పంతోనే నైపుణ్యాభివృద్ధి చరిత్రలో నవ భారత్ సదా నూతనాధ్యాయాలను రచిస్తోంది. మహిళా శక్తి పాత్రలేని దేశ సౌభాగ్యం ఊహల్లోనైనా సాధ్యం కాదన్నది నిజం! కాబట్టే, గత 12 ఏళ్లుగా ఈ దృక్కోణం జాతీయ విధానాలకు మార్గనిర్దేశం చేస్తోంది. తదనుగుణంగా ప్రభుత్వం మహిళోద్ధరణతో సరిపెట్టడం కాకుండా మహిళల సారథ్యంలో ప్రగతిని నిరంతరం ప్రోత్సహిస్తోంది. విద్య, ఆరోగ్యం, ఆర్థిక శ్రేయస్సు, నాయకత్వ అవకాశాల కల్పన తదితరాలన్నిటా అమలు చేసిన అనేక కార్యక్రమాలు మహిళా సాధికారతలో కీలక పాత్ర పోషించాయి. ఈ నేపథ్యంలో పార్లమెంటుతోపాటు రాష్ట్రాల శాసనసభల్లో నారీశక్తికి 33 శాతం రిజర్వేషన్ దిశగా ప్రభుత్వం నిబద్ధతతో ముందడుగు వేస్తోంది.*

## మహిళా సాధికారత లక్ష్యంగా చర్యలు

**2023** లో ఈ దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. 'నారీశక్తి వందన్ అధినియం' (చట్టసభల్లో మహిళా రిజర్వేషన్) బిల్లుకు ఆమోదంతో పార్లమెంటు కొత్త భవన ప్రారంభోత్సవానికి నూతన శోభ అమరింది.

దేశవ్యాప్తంగా నేడు 14 లక్షల మందికి పైగా మహిళలు స్థానిక సంస్థల్లో సేవలందిస్తున్నారు. సుమారు 21 రాష్ట్రాల్లోని పంచాయతీలలో వారి భాగస్వామ్యం దాదాపు 50 శాతానికి పెరిగింది.



- గడచిన 12 ఏళ్లలో 3 కోట్ల మందికి పైగా మహిళలు 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన'లో భాగంగా సొంత ఇంటి యజమానులయ్యారు.
- ఈ పథకంలో భాగంగా కేటాయించిన ఇళ్లలో 70 శాతం మహిళల పేరిట (వ్యక్తిగతం లేదా సంయుక్తంగా) రిజిస్ట్రేషన్ చేశారు.



- 'స్టాండప్ ఇండియా' పథకంలో భాగంగా విడుదలైన రుణాల్లో 75 శాతం మహిళలకు లభించాయి. 'జన్ ధన్' బ్యాంకు ఖాతాల్లో మహిళల వాటా 55 శాతం.

**70%** ముద్రా యోజన' రుణాలు మహిళలకే దక్కాయి.

- మహిళలకు ప్రసూతి సెలవు 26 వారాలకు పొడిగింపు.
- గడచిన 12 ఏళ్లలో 10 కోట్ల మంది మహిళలు స్వయం సహాయ సంఘాల్లో సభ్యులయ్యారు.
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ప్రగతిని వేగిరపరచడంలో భాగంగా 6 కోట్ల మంది మహిళలను 'లక్షాధికారి సోదరి' (లఖ్‌పతి దీదీ)గా మార్చాలని ప్రభుత్వం లక్ష్యనిర్దేశం చేసుకుంది. వీరిలో 3 కోట్ల మందికి పైగా మహిళలు ఇప్పటికే ఆ స్థాయిని అందుకున్నారు.
- 'ఆరోగ్య నారి–శక్తిమంతమైన కుటుంబం' (స్వస్థ్ నారి, సశక్త్ పరివార్) కార్యక్రమం (2025 సెప్టెంబరు)లో భాగంగా సుమారు 7 కోట్ల మంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.
- దేశంలో టీకాలు పొందని లేదా పాక్షికంగా మాత్రమే టీకాలు పొందిన బాలలు, గర్భిణులకు టీకాలివ్వడమే లక్ష్యంగా మిషన్ ఇంద్రధనుష్ (2015) ప్రారంభమైంది.



- మిషన్ శక్తి పోర్టల్ (2025 జనవరి) ప్రారంభమయ్యాక, 2026 మార్చి 23 నాటికి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తమ పరిధిలోని 2,428 మంది మహిళా రక్షణ అధికారుల వివరాలను నవీకరించాయి.




## మహిళలకు సాధికారత

**48** శాతానికి పైగా అంకుర సంస్థలలో కనీసం ఒక మహిళా డైరెక్టర్ ఉన్నారు.


- భారత మహిళా క్రికెట్ జట్టు తొలిసారి వరల్డ్ కప్ కైవసం చేసుకుంది. అలాగే, దృష్టి లోపం గల మహిళా క్రికెట్ జట్టు కూడా వరల్డ్ కప్ గెలిచింది.
- నేషనల్ డిఫెన్స్ అకాడమీలో తొలి మహిళా కేడెట్ల బృందం ఉత్తీర్ణత సాధించింది.

**మహిళా కార్మిక శక్తి నిష్పత్తి**




**పీహెచ్‌డీ కోర్సులలో మహిళా పరిశోధకుల ప్రవేశం గడచిన ఎనిమిదేళ్లలో (2014-15 నుంచి 2022-23) అసాధారణంగా 135.6 శాతం పెరిగి 64,724 మంది అదనంగా చేరారు.**

**గణిత, విజ్ఞాన శాస్త్రాలు, ముఖ్యంగా 'స్టెమ్' కోర్సులు అభ్యసించే విద్యార్థినులు**



ముఖపత్ర కథనం 12 సంవత్సరాల వికాస యాత్ర

## మహిళా శ్రేయస్సుకు కరదీపిక: ఉజ్వల పథకం

**10.57** కోట్లకు పైగా వంటగ్యాస్ కనెక్షన్లను ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద 2026 మార్చి 1 నాటికి ఇచ్చారు.

ఈ పథకం అమలు ఫలితంగా లోగడ వంటచెరకు తెచ్చుకోవడం, కట్టెల పొయ్యి మీద వంట చేయడం కోసం వెచ్చించే సమయంలో రోజుకు 2 నుంచి 3 గంటలు మహిళలకు ఆదా అవుతోంది. ఈ సమయాన్ని వారు ఆదాయార్జన కార్యకలాపాలకు లేదా కుటుంబ సంరక్షణ కోసం సద్వినియోగం చేసుకుంటున్నారు.



## బేటీ బచావో, బేటీ పఢావో (బీబీబీపీ) పథకం

ఈ పథకాన్ని 2015 జనవరి 22న హరియాణాలోని పానిపట్ నుంచి ప్రారంభించిన నేపథ్యంలో ఇప్పటికి దశాబ్దం పైగా దాటిపోయింది.

### జాతీయ స్థాయిలో జనన సమయ లింగ నిష్పత్తి మెరుగుదల



| 2014-15 | 2024-25 |
|---|---|
| 918 | 929 |

### మాధ్యమిక విద్య స్థాయిలో బాలికల స్థూల నమోదు నిష్పత్తి పెరుగుదల

| | |
|---|---|
| 2014-15 | 75.51% |
| 2024-25 | 80.2% |



## ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ (పీఎంఎస్ఎంఏ)

**8,812** మంది నమోదిత స్వచ్ఛంద కార్యకర్తలు

**22,349** 'పీఎంఎస్ఎంఏ' కింద సేవాప్రదాన సంస్థల సంఖ్య

## ప్రధానమంత్రి మాతృవందన యోజన (పీఎమ్ఎమ్‌వీవై)

సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల గర్భిణులకు, బిడ్డలకు స్తన్యమిచ్చే తల్లులకు ఈ పథకం ద్వారా ప్రసూతి ప్రయోజనాలు సమకూరుతాయి. దీనిలో భాగంగా తొలి బిడ్డకు ₹5,000 (దీనికి 'జననీ సురక్ష యోజన' ప్రోత్సాహకం కూడా కలిపి సగటున ₹6,000), రెండో కాన్పులో ఆడపిల్ల పుడితే ₹6,000 వంతున ఆర్థిక సహాయం లభిస్తుంది.



**4.28** కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరింది.

**4.92** కోట్ల మంది మహిళలు నమోదయ్యారు.

మొత్తం **₹20,150** కోట్ల దాకా నిధులు పంపిణీ అయ్యాయి.

## సుకన్య సమృద్ధి యోజన: ఆడపిల్లలకు సాధికారత

- 'బేటీ బచావో, బేటీ పఢావో' కార్యక్రమంలో భాగంగా పొదుపు మొత్తంపై 8.2 శాతం వడ్డీ లభించేలా 'సుకన్య సమృద్ధి యోజన'ను 2015 జనవరి 22న ప్రారంభించారు.
- ఈ పథకంలో భాగంగా ఇప్పటిదాకా 4.6 కోట్లకు పైగా ఖాతాలు తెరవగా, వీటిలో జమ చేసిన మొత్తం ₹3.33 లక్షల కోట్లు దాటింది.

> **దేశం నేడు 'వికసిత భారత్' దిశగా పయనిస్తున్న నేపథ్యంలో మహిళల పాత్ర మరింత కీలకం. ప్రజలు 2014లో దేశానికి సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు నేనెంతో సంతోషించాను. నాటి నుంచి నేటి దాకా మా ప్రభుత్వం మహిళల జీవితంలోని ప్రతి దశకూ తగిన పథకాలను రూపొందించి విజయవంతంగా అమలు చేస్తోంది.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*


# జాతీయ పతాకాన్ని సమున్నతంగా ఎగురవేస్తున్న వైతాళికులు

*"ఇదే సముచిత తరుణం; ఇదే సరైన సమయం.. ఇది భారత్‌కు అమూల్య క్షణం" అనే పిలుపు భారత యువతరం తమ ఆకాంక్షలకు కొత్త రెక్కలు తొడగడానికి సిద్ధమైందన్న స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. ప్రపంచంలో అత్యధిక యువ జనాభాగల దేశంగా భారత్ పరిగణన పొందుతున్న శకమిది. గత 12 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం దూరదృష్టితో ప్రణాళికలను రూపొందించడం వల్ల యువత శక్తిసామర్థ్యాలకు ఓ కొత్త గుర్తింపు లభించింది. తద్వారా భారత జ్ఞాన-విజ్ఞానాలకు, శాశ్వత విజయాలకు ఈ 'నవ భారత అమృత తరం' ప్రతీకగా నిలుస్తున్నది.*

## అంకుర సంస్థలు


దేశంలో **2.23** లక్షలకు పైగా అంకుర సంస్థలు ఏర్పాటు కాగా, వాటి ద్వారా 23.36 లక్షలకు పైగా ఉద్యోగావకాశాలు లభించాయి. ఈ సంస్థలకు నిధులు, రుణాలుసహా వీటి నుంచి ప్రభుత్వ కొనుగోళ్లలో గణనీయ వృద్ధి నమోదైంది.

- భారత్లో 2014 నాటికి యూనికార్న్ సంస్థల సంఖ్య కేవలం 4 కాగా, ఇవాళ 127 చురుకైన యూనికార్న్ లతో దేశం కళకళలాడుతోంది.



**55,200** అంకుర సంస్థలకు 2025-26లో ప్రభుత్వ గుర్తింపు లభించింది. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నాటి నుంచీ ఒకే ఏడాదిలో ఇన్ని సంస్థలకు గుర్తింపు లభించడం ఇదే మొదటిసారి.

## ప్రధానమంత్రి ముద్రా యోజన (పీఎంఎంవై)



**₹40.07** లక్షల కోట్లకు పైగా నిధులను 577.9 మిలియన్ రుణ ఖాతాల ద్వారా గత 11 సంవత్సరాల్లో పంపిణీ చేశారు. దీంతో సూక్ష్మ-చిన్నతరహా పరిశ్రమలకు రుణవితరణ వ్యవస్థ గణనీయంగా బలోపేతమైంది.

- 'ముద్రా' పథకంలో భాగంగా కార్పొరేటేతర, వ్యవసాయేతర ఆదాయార్జన కార్యకలాపాల కోసం ₹20 లక్షలదాకా హామీ రహిత సంస్థాగత రుణాలు సులభంగా లభిస్తాయి.



## విద్యా సంస్థల సంఖ్య పెరుగుదల

2014 నుంచి ఇప్పటిదాకా:

- 'ఐఐటీ'ల సంఖ్య 16 నుంచి 23కు పెరిగింది.
- 'ఐఐఎమ్'ల సంఖ్య 13 నుంచి 21కి పెరిగింది.




'ఎయిమ్స్' (ఏఐఐఎంఎస్) సంఖ్య 7 నుంచి **23**


- వైద్య కళాశాలల సంఖ్య 387 నుంచి 818కి పెరిగింది.
- జాంజిబార్, అబుధాబిలలో ఐఐటీ అంతర్జాతీయ ప్రాంగణాలు ఏర్పాటయ్యాయి.

## ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై)

సుమారు **1.64** కోట్ల మంది అభ్యర్థులకు 'పీఎంకేవీవై'లో భాగంగా 35కు పైగా రంగాల్లో శిక్షణ ఇచ్చారు.

**3,15,014**

**మంది అభ్యర్థులకు నిర్మాణ, దూరసంచార, ఆరోగ్య సంరక్షణ రంగాల్లోనే కాకుండా.. భవిష్యత్ ఉపాధి-విద్యా సలహాదారులుగా వివిధ బాధ్యతలు-విధులు నిర్వర్తించేలా శిక్షణ ఇచ్చారు.**



ముఖపత్ర కథనం 12 సంవత్సరాల వికాస యాత్ర

## యువతరం సాధికారత కోసం 12 ఏళ్లకు పైగా అంకితభావంతో కృషి

**12**

లక్షలు దాటిన 'రోజ్‌గార్ మేళా' ఉద్యోగ నియామకాలు.



**10,000** కు పైగా అటల్ టింకరింగ్ లేబొరేటరీల ఏర్పాటుతో 11 లక్షల మంది పాఠశాల విద్యార్థులకు ఆవిష్కరణల దిశగా ప్రోత్సాహం



- దేశంలో మూడు దశాబ్దాల తర్వాత కొత్త 'జాతీయ విద్యా విధానం-2020' అమలులోకి వచ్చింది.
- ప్రపంచంలో అత్యధిక యువ జనాభాగల భారత్లో సుమారు 65 శాతం 35 ఏళ్లలోపు యువతరమే.
- న్యూఢిల్లీలోని 'భారత్ మండపం'లో 2026 జనవరి 9 నుంచి 12 వరకూ ఘనంగా 'జాతీయ యువజనోత్సవం' నిర్వహణ.
- పీఎం-శ్రీ (పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా)- దేశంలోని పాఠశాలలను జాతీయ విద్యా విధానం స్ఫూర్తికి అనుగుణంగా ఆదర్శ విద్యా సంస్థలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం.
- 'ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్గార్ యోజన' 2025 ఆగస్టు 15 నుంచి అమలులోకి రాగా, సుమారు 3.5 కోట్ల మంది యువతకు కొత్త ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

> **భారత యువతరం ప్రపంచ వేదికపై తమదైన ముద్ర వేశారు. గతిశీలత, సృజనాత్మకత, దృఢ సంకల్పం మన 'యువశక్తి'కి పర్యాయపదాలు. సాటిలేని ఉత్తేజం, దృఢ విశ్వాసంతో భారత పురోగమనానికి యువతరం సారథ్యం వహిస్తోంది.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

## ఖేలో ఇండియా

**27,500** మందికి పైగా క్రీడాకారులు ప్రస్తుతం 'ఖేలో ఇండియా' కేంద్రాలలో శిక్షణ పొందుతున్నారు.




## అగ్నిపథ్ పథకం

- ఈ పథకాన్ని ప్రభుత్వం 2022 జూన్ 15న ప్రారంభించింది. దీనిలో భాగంగా త్రివిధ (సైనిక, నావిక, వైమానిక) సాయుధ దళాల్లోని అధికారుల స్థాయికి దిగువ ర్యాంకులలో నాలుగేళ్ల కాలపరిమితితో పురుష-మహిళా అభ్యర్థులు 'అగ్నివీరులు'గా నియమితులవుతారు.

**17.5** ఏళ్ల నుంచి 21 ఏళ్ల మధ్య వయస్కులైన యువతీయువకులు నాలుగేళ్ల పాటు 'అగ్నివీరులు'గా సైనిక సేవలు అందించడం ఈ కార్యక్రమ లక్ష్యం.

**46,000** మందితో ఈ పథకంలో భాగంగా ఎంపిక చేసిన తొలి బృందం 2023లో శిక్షణ పూర్తి చేసుకుంది. వారందరూ క్రమశిక్షణతోపాటు నాయకత్వ-సాంకేతిక నైపుణ్యాలలో శిక్షణ పొందారు. నాలుగేళ్ల సేవ పూర్తయ్యాక 'సేవానిధి' ప్యాకేజీ సహా సేవానంతరం ఉద్యోగాలలో వీరికి ప్రాధాన్యం లభిస్తుంది.



# సుపరిపాలనకు ప్రతీక: అణగారిన వర్గాలకు పెద్దపీట

*సమానత్వ స్ఫూర్తితో నేడు దేశ పురోగమన కృషి కొనసాగుతున్న ఫలితంగా గత 12 ఏళ్లలో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు రూపొందారు. అయితే, 2014కు ముందు సమాజంలోని కీలక వర్గానికి కనీస సౌకర్యాలు కూడా కరవయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలినాళ్ల నుంచే నరేంద్ర మోదీ అణగారిన వర్గాలకు ప్రాధాన్యమివ్వడం ప్రారంభించారు. దీంతో దశాబ్దాల నుంచీ వివిధ పథకాలు, ప్రయోజనాలకు దూరమైన నిర్భాగ్యులకు కేంద్ర ప్రభుత్వం తొలిసారి చేరువైంది. "ఎవరినైతే.. ఏ ఒక్కరూ.. ఎన్నడూ చేరదీయలేదో వారందరికీ మోదీ చేరువవుతారు" అని ప్రధానమంత్రి తరచూ చెబుతుంటారు. అందుకు తగినట్లుగానే వారికి గౌరవప్రద జీవితాన్నిచ్చి, దేశ ప్రగతిలో భాగస్వాములను చేశారు.*

## గిరిజన వారసత్వానికి ప్రోత్సాహం



**728** ఏకలవ్య ఆదర్శ ఆశ్రమ పాఠశాలలను కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ మంజూరు చేసింది. వీటిలో ప్రస్తుతం 428 భవనాల నిర్మాణం పూర్తి కాగా, మరో 249 నిర్మాణ దశలోనూ, 46 నిర్మాణ పూర్వ దశలోనూ ఉన్నాయి.

- గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా జయంతి వేడుకలను 2021 నవంబరు 15న నిర్వహించిన సందర్భంగా ఆయన జన్మదినాన్ని 'జన్ జాతీయ గౌరవ్ దివస్' గా ప్రభుత్వం ప్రకటించింది.



**11**

గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల ప్రదర్శనశాలల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వీటిలో ఇప్పటిదాకా మూడు రాష్ట్రాల్లో... ఝార్ఖండ్-1, ఛత్తీస్‌గఢ్-1, మధ్యప్రదేశ్-2 వంతున 4 మ్యూజియంలు ఏర్పాటు కాగా, మిగిలిన 7 ప్రదర్శనశాలల నిర్మాణం కొనసాగుతోంది.

## అణగారిన వర్గాలకు ప్రయోజనాలు, సౌకర్యాల విస్తరణ

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2024 మార్చి 13న 'ప్రధానమంత్రి సామాజిక్ ఉత్థాన్ ఏవం రోజ్‌గార్ ఆధారిత్ జనకళ్యాణ్' (పీఎం-సూరజ్) పేరిట జాతీయ పోర్టల్‌ను ఆవిష్కరించారు. సమాజంలోని అట్టడుగు వర్గాలకు రుణ సహాయం దిశగా ప్రాధాన్యంపై ప్రభుత్వ నిబద్ధతకు ఈ పోర్టల్ ఒక నిదర్శనం.



**1.15** కోట్ల మంది వీధి వర్తకులకు పునర్ వ్యవస్థీకృత 'పీఎం స్వానిధి' పథకంలో భాగంగా ప్రయోజనం చేకూరుతుంది. ఇందులో భాగంగా ఇప్పటికే 74.90 లక్షల మందికి రుణాలు పంపిణీ చేయగా, మిగిలిన వారికి రుణ పంపిణీ గడువును 2030 మార్చి 31 వరకూ పొడిగించారు.

- విధానపరంగా పటిష్ఠ చర్యలతో 60 కోట్ల మందికి పైగా ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల సహా 25 కోట్ల మందిని దారిద్ర్య రేఖకు ఎగువకు తేవడంలో ప్రభుత్వం గణనీయ ప్రగతి సాధించింది.
- దేశవ్యాప్తంగా 31.65 కోట్లకు పైగా 'ఇ-శ్రమ్' కార్డులు జారీ చేయగా, ప్రస్తుతం 14 సామాజిక సంక్షేమ పథకాలకు ఈ విధానాన్ని వర్తింపజేస్తున్నారు.
- కార్మిక-ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ 2025 ఫిబ్రవరి 24న 'ఇ-శ్రమ్' మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది.
- వెనుకబడిన తరగతుల జాతీయ కమిషన్కు 2018 నాటి 102వ రాజ్యాంగ సవరణ చట్టం కింద ప్రభుత్వం రాజ్యాంగ హోదా కల్పించింది.
- దేశవ్యాప్తంగా 75 లక్షల మందికి పైగా షెడ్యూల్డు కులాల లబ్ధిదారులకు 2025-26లో ₹7,981.47 కోట్లు పంపిణీ చేసిన నేపథ్యంలో ప్రధాన ఉపకార వేతన పథకాలలో గణనీయ పెరుగుదలను ఇది ప్రతిబింబిస్తోంది.
- కేంద్ర బడ్జెట్ 2026-27లో దివ్యాంగుల కోసం 'దివ్యాంగ్ కౌశల్ యోజన', 'దివ్యాంగ్ సహారా యోజన'లను ప్రభుత్వం ప్రకటించింది.




### ప్రధానమంత్రి సహజ్ బిజిలి హర్ ఘర్ యోజన

దీనిలో భాగంగా దేశంలో 2.86 కోట్ల గృహాలకు విద్యుత్తు సదుపాయం కల్పించారు. విద్యుత్తు సౌకర్యం లేని, కనెక్షన్ కోసం సుముఖత తెలిపిన గృహాలన్నింటినీ గుర్తించి, 2019 మార్చి 31 నాటికి అన్ని రాష్ట్రాల్లో 100 శాతం విద్యుదీకరణ లక్ష్యాన్ని పూర్తిచేశారు.

### కార్మిక చట్టాలు

నాలుగు కార్మిక చట్టాలను అమలు చేస్తూ ప్రకటన- వేతన స్మృతి-2019, పారిశ్రామిక సంబంధాల స్మృతి-2020, సామాజిక భద్రత స్మృతి-2020, వృత్తి భద్రత-ఆరోగ్యం-పని పరిస్థితుల స్మృతి-2020 పేరిట 2025 నవంబరు 21 నుంచి అమలులోకి వచ్చాయి. అంతకుముందున్న 29 పాత చట్టాలను క్రోడీకరించి వాటి స్థానంలో ఈ కొత్త చట్టాలను రూపొందించారు.





### ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన విజయాలు

దాదాపు 30 లక్షల మంది చేతివృత్తుల వారు, హస్త కళాకారులు ఈ పథకంలో నమోదు చేసుకున్నారు.

వీరిలో

**4,78,020**

మందికి ₹41,188 కోట్ల మేర రుణాలు మంజూరు చేశారు.

అలాగే

**26,36,865**

మంది చేతివృత్తుల వారికి నైపుణ్య ధ్రువీకరణ పత్రాలిచ్చారు.

**23,69,249**

ఇ-వోచర్లను జారీ చేశారు.

**ది వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్)**
**(వీబీ-జీ రామ్ జీ యాక్ట్-2025)**
**ఈ చట్టం కింద ప్రతి గ్రామీణ కుటుంబానికీ, ప్రతి ఆర్థిక సంవత్సరంలో కనీసం 125 రోజుల వేతన ఉపాధికి హామీ లభిస్తుంది. ఇంతకుముందు ఈ పని హామీ 100 రోజులు కాగా, ప్రస్తుత చట్టంలో 25 రోజులు పెంచారు.**



“

**నిరుపేదలు, అణగారిన వర్గాలు సహా గత ప్రభుత్వ కార్యాలయాల ద్వారాలు తెరుచుకోని రీతిలో నిర్లక్ష్యానికి గురైన ప్రజల సంక్షేమమే నా ప్రాథమ్యం. వారి బాగును కేవలం ప్రథమ ప్రాధాన్యంగా పరిగణించడంతో నరేంద్ర మోదీ సరిపెట్టడు... వారిని తన కుటుంబంలో ఒకరుగా గౌరవిస్తాడు. నా దృష్టిలో దేశంలోని ప్రతి నిరుపేద ఒక అత్యంత ప్రధానమైన వ్యక్తే. దేశంలోని ప్రతి మాతృమూర్తి, సోదరి, కుమార్తె కూడా 'వీఐపీ'లే... ప్రతి రైతు, యువత కూడా నా దృష్టిలో 'వీఐపీ'లే.**

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

# స్వయంసమృద్ధ భారత్‌కు పునాది

*వ్యవసాయ రంగంలో స్వావలంబనే 'స్వయంసమృద్ధ భారత్'కు మూలస్తంభం. 'శ్రీ అన్న' (చిరుధాన్యాల)కు అంతర్జాతీయ గుర్తింపు, సాగు వ్యయంపై రైతుకు ఒకటిన్నర రెట్లు అధికంగా గిట్టుబాటయ్యే ధర లభించే విధంగా కనీస మద్దతు ధర పెంపు లేదా అన్నదాత ఆదాయం రెట్టింపు దిశగా కృషి వంటివి కేవలం వాగ్దానాలకు పరిమితం కాలేదు. ఇవన్నీ ప్రభుత్వ దృఢ సంకల్పానికి నిదర్శనాలుగా నిలుస్తున్నాయి. వ్యవసాయ రంగాన్ని ఒక పరిశ్రమలా అభివృద్ధి చేసే లక్ష్యంతో ప్రభుత్వం గత 12 ఏళ్లుగా అనేక విధానాలు, కార్యక్రమాలను రూపొందించింది. వీటి ద్వారా అన్నదాత ఆర్థిక సాధికారతకు మార్గం సుగమమైంది. భారత్ ఎక్కువగా దిగుమతులపై ఆధారపడుతున్న రంగాలను గుర్తించి, స్వయంసమృద్ధి దిశగా నిర్ణయాత్మక చర్యలు చేపడుతూ 'సాధికార రైతు-సుసంపన్న దేశం' దార్శనికతతో భారత్ దూసుకెళ్తోంది.*

## జాతీయ వ్యవసాయ మార్కెట్ (ఇ-నామ్)

ఈ ఏడాది మార్చి నాటికి

**1,656**

మండీలు (టోకు ధర విపణులు) 23 రాష్ట్రాలు, 4 కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలో ఏకీకృతమయ్యాయి.

అంతేకాకుండా

**1.80**

కోట్ల మందికి పైగా రైతులు, 2.73 లక్షల మంది వ్యాపారులు సహా 4,724 రైతు ఉత్పత్తిదారు సంస్థలు (ఎఫ్పీఓ) ఇ-నామ్ కింద నమోదయ్యాయి.

- దేశంలో 2016 నుంచి 2026 మార్చి మధ్య కాలంలో ₹4.84 లక్షల కోట్ల విలువైన 13.25 కోట్ల టన్నుల వాణిజ్య పరిమాణం నమోదైంది.
- వాణిజ్య విలువ 2024లో ₹3.19 లక్షల కోట్లు కాగా, గణనీయంగా పెరిగి 2026 నాటికి ₹4.84 లక్షల కోట్లకు చేరింది. విపణి విస్తరణ, అనుసంధానం భారీగా విస్తరించాయని దీన్నిబట్టి రుజువవుతోంది.
- ఈ ఏడాది మార్చి నాటికి 204.76 లక్షల టన్నుల మేర వ్యవసాయ ఉత్పత్తుల వాణిజ్యం నమోదు కావడాన్నిబట్టి, ఈ వ్యవస్థ నిరంతర క్రియాశీలత, పని వేగం ప్రస్ఫుటమవుతున్నాయి.
- 'ఇ-నామ్' యాప్ ద్వారా లభించే మొబైల్ ఆధారిత ధరల సమాచార సేవల జాబితాలో 247 రకాల వ్యవసాయ ఉత్పత్తులను చేర్చారు.





**శ్రీ అన్న - చిరుధాన్యాల ప్రాధాన్యాన్ని ప్రపంచానికి చాటుతూ 2018లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఐక్యరాజ్య సమితిలో తీర్మానం ప్రతిపాదించగా, 2023ను 'అంతర్జాతీయ చిరుధాన్య సంవత్సరం'గా ఐరాస ప్రకటించింది.**

- దేశంలో శ్రీ అన్న (చిరుధాన్యాల) దిగుబడి 2024-25లో సుమారు 18.59 మిలియన్ టన్నులకు చేరడంతో ఈ పంటల సాగులో భారత్ ప్రపంచంలో అగ్రస్థానంలోకి దూసుకెళ్లింది. ఈ ఘనత అధిక శాతం రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందుతుంది.

### ప్రధానమంత్రి కిసాన్ మాన్‌ధన్ యోజన (పీఎం-కేఎంవై)



ఈ పథకంలో భాగంగా 2026 ఫిబ్రవరి 2 నాటికి 24.95 లక్షల మంది రైతులు నమోదయ్యారు. తద్వారా చిన్న-సన్నకారు రైతులందరికీ సామాజిక భద్రత లభించింది.

### పంటల బీమాతో రైతుకు రక్షణ

- ప్రధానమంత్రి పంటల బీమా పథకం (పీ.ఎం.ఎఫ్.బీ.వై)లో భాగంగా 2024-25లో 4.19 కోట్ల మంది రైతులు బీమా చేయించగా, 6.2 కోట్ల హెక్టార్ల విస్తీర్ణంలో పంటలకు రక్షణ లభించింది.
- దేశవ్యాప్తంగా 2016-17 నుంచి 2026 మార్చి వరకూ రైతులకు ₹1.90 లక్షల కోట్లకు పైగా పరిహారం చెల్లించారు. ఇదే వ్యవధిలో పంటల బీమా కోసం 86 కోట్లకు పైగా దరఖాస్తులు వచ్చాయి.
- బీమా పరిధిలో 2022-23తో పోలిస్తే నేడు 32 శాతం పెరుగుదల నమోదు కాగా, వాతావరణ-మార్కెట్ సంబంధిత ముప్పుల నుంచి రక్షణ మరింత బలోపేతమైంది.

ముఖపత్ర కథనం
12 సంవత్సరాల
వికాస యాత్ర

## కీలక పథకాలకు శ్రీకారం



- దేశ స్వావలంబనను ప్రోత్సహించడంతో పాటు రైతు సంక్షేమానికి భరోసా ఇస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2025 అక్టోబరు 11న రెండు కొత్త ప్రధాన పథకాలకు శ్రీకారం చుట్టారు.
- ఇందులో మొదటిది- 'ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన' కాగా, రెండోది 'పప్పుధాన్యాల స్వావలంబన కార్యక్రమం.'

**₹ 24,000**

**కోట్ల మేర 'ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన'కు, ₹1,440 కోట్ల మేర 'పప్పుధాన్యాల స్వావలంబన కార్యక్రమా'నికి ప్రభుత్వం బడ్జెట్ కేటాయించింది.**

- ఈ పథకాలపై ₹35,000 కోట్లకు పైగా నిధులు వెచ్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ రెండు కార్యక్రమాలు దేశంలోని కోట్లాది రైతుల ఉజ్వల భవిష్యత్తుకు భరోసా ఇస్తాయి.



### కిసాన్ క్రెడిట్ కార్డు

**₹ 10**

లక్షల కోట్లకు పైగా రుణాలను 2025 డిసెంబరు 31 నాటికి కిసాన్ క్రెడిట్ కార్డు పథకం కింద 7.57 కోట్ల మంది రైతులకు ప్రభుత్వం పంపిణీ చేసింది.

- వ్యవసాయం, పశుపోషణ సంబంధిత అవసరాల కోసం కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రైతులకు తక్కువ వడ్డీతో సులభంగా రుణం లభిస్తోంది.

**1.55**

**కోట్ల రూపే కిసాన్ క్రెడిట్ కార్డులను 2026 జనవరి 31 నాటికి సహకార సంఘాల సభ్యులకు జారీ చేశారు.**





## గడచిన 12 సంవత్సరాల్లో విజయాలు

- భారత వ్యవసాయ ఎగుమతులు దాదాపు రెట్టింపయ్యాయి. వివిధ ధాన్యాల ఉత్పత్తి సుమారు 90 మిలియన్ టన్నుల మేర పెరిగింది.
- పండ్లు-కూరగాయల ఉత్పత్తి కూడా 64 మిలియన్ టన్నులకు మించి పెరిగింది. పాల దిగుబడి రీత్యానూ ప్రపంచంలో భారత్ అగ్రస్థానంలో ఉంది.
- ప్రపంచంలో రెండో అతిపెద్ద చేపల ఉత్పత్తిదారుగానూ భారత్ నిలిచింది. ఇక 2014తో పోలిస్తే తేనె ఉత్పత్తి రెండు రెట్లు పెరిగితే, గత 12 ఏళ్లలో గుడ్ల ఉత్పత్తి కూడా రెట్టింపైంది.
- ఈ పుష్కర కాలంలో 6 ప్రధాన ఎరువుల కర్మాగారాలు ఏర్పాటు కాగా, 25 కోట్లకు పైగా 'భూసార కార్డుల'ను రైతులకు పంపిణీ చేశారు.
- దేశవ్యాప్తంగా 10 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణానికి సూక్ష్మ సేద్య సదుపాయం విస్తరించింది.
- 'పిఎమ్ ఫసల్ బీమా యోజన'లో భాగంగా రైతులకు సుమారు ₹2,00,000 కోట్ల విలువైన పరిహారం లభించింది.
- గడచిన 12 ఏళ్లలో 10,000కు పైగా రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్పీఓ) ఏర్పాటయ్యాయి.

## అంతర్జాతీయ వ్యవసాయ విపణిలో భారత్

- వ్యవసాయ ఎగుమతుల ద్వారా 2020లో సమకూరిన ఆదాయం 34.5 బిలియన్ డాలర్లు కాగా, 2025 నాటికి 51.1 బిలియన్ డాలర్లకు పెరిగింది.
- ప్రాసెస్ చేసిన ఆహారోత్పత్తులు సహా వ్యవసాయ-ఆహార ఎగుమతులు 2025లో 49.43 బిలియన్ డాలర్లకు చేరగా, దేశం నుంచి మొత్తం ఎగుమతులలో ఇది 11.2 శాతంగా నమోదైంది.

**గడచిన 12 ఏళ్లలో వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం బడ్జెట్ కేటాయింపు 6 రెట్లు పెంపు**




**దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి దశాబ్దాలు గడిచిన తర్వాత రైతుల సమస్యలు, ఆందోళనలను అర్థం చేసుకునే ప్రభుత్వం ఒకటి నేడు కొలువుదీరింది. కాబట్టే, రైతు ప్రయోజనాలపై నిరంతరం దృష్టి సారిస్తూ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం స్థిరమైన నిర్ణయాలు తీసుకుంటోంది. ఆ మేరకు 'విత్తు నుంచి విపణి' దాకా అన్నదాత కోసం సరికొత్త వ్యవస్థలను మేం రూపొందిద్దాం.**

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*




# దేశ పురోగమనం

## వికసిత భారత్ సంకల్ప సాకారమే మన వాస్తవ 'జాతీయ విధానం'

*" ది కేక్ సైజ్ మేటర్స్" అన్నది ఓ ఆంగ్ల నానుడి... అంటే- కేక్ ఎంత పెద్దది అన్నదే ముఖ్యం" అని అర్థం. అదెంత పెద్దదిగా ఉంటే, అంత తీయని ఫలితం ప్రజలకు లభిస్తుంది. ఈ దృక్పథంతోనే దేశ ఆర్థిక వ్యవస్థను 5 ట్రిలియన్ డాలర్ల పరిమాణానికి చేర్చాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యనిర్దేశం చేసుకుంది. ఆర్థిక వ్యవస్థ ఎంత పెద్దదిగా ఎదిగితే దేశ సౌభాగ్యం సహజంగానే అంత ఎక్కువ స్థాయికి చేరుతుంది. ప్రతి వ్యక్తి, ప్రతి కుటుంబ ఆదాయంతోపాటు జీవన ప్రమాణంలో వినూత్న మార్పు తీసుకొచ్చేది ఈ సౌభాగ్యమే. మన ఆర్థిక వ్యవస్థ ప్రగతి ప్రస్థానానికి పునాది ఇదే. ఇక ఏ దేశ ప్రగతికైనా మౌలిక సదుపాయాలే మూలస్తంభం. తద్వారా తయారీ, రవాణా రంగాల్లో పోటీతత్వం మెరుగుపడటమే కాకుండా సామాజిక సామరస్యాన్ని బలోపేతం చేస్తూ ఆర్థిక వృద్ధి పరుగుకు మరింత వేగాన్నిస్తుంది. ఈ వృద్ధి గమనంతో శాస్త్ర-సాంకేతికతలను సంధానిస్తే 'వాణిజ్య సౌలభ్యం' రూపుదిద్దుకుని, ప్రజల్లో విశ్వాసాన్ని పెంచడంతోపాటు 'జనజీవన సౌలభ్యాన్నీ' మెరుగుపరుస్తుంది. ఈ దిశగా పుష్కర కాలం నుంచీ పురోగమిస్తున్న దేశానికి 'అష్టలక్ష్మి'.... అంటే- ఈశాన్య భారతం కూడా కీలక ప్రగతి చోదక శక్తిగా తన వంతు సారథ్య పాత్రను పోషిస్తోంది. మొత్తం మీద సామాజిక పురోగమనం, ఆర్థిక సమతౌల్యం వైపు ఎదుగుదలలో ప్రగతి సంబంధిత సార్వజనీన దృక్పథం మార్గనిర్దేశం చేస్తోంది. దేశ పురోగమన చరిత్రలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టి విధానపరమైన సంస్కరణలు నేడు వికసిత భారత్ సంకల్ప సాకారానికి మార్గం సుగమం చేస్తున్నాయి.*

# ఆర్థిక వ్యవస్థ అమృత యాత్ర

*సంపూర్ణ అభివృద్ధి దృక్కోణంతో సామాజిక పురోగమనం, ఆర్థిక సమతౌల్యం దిశగా ప్రభుత్వం వివిధ చర్యలు చేపట్టింది. తద్వారా విధాన సంస్కరణలు ఆర్థిక వృద్ధిలో నూతన అధ్యాయానికి నాంది పలికాయి. సంబంధిత ఆర్థిక విధానాలు, ద్రవ్య సంబంధిత అంశాలు సామాన్యులతో ఎలా ముడిపడ్డాయంటే- ఈ ప్రగతి ప్రస్థానంలో తమనుతాము ఓ క్రియాశీల భాగస్వామిగా ప్రతి పౌరుడూ భావించడం ప్రారంభించారు. తమ సమస్యలను నిజంగానే పట్టించుకునే వారు ఒకరున్నారని వారు గ్రహించారు. పన్ను సంస్కరణలు, ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను నిర్దేశించే కార్యక్రమాలు, వస్తుసేవల పన్ను, పన్ను చెల్లింపుదారు సేవల పత్రం లేదా హాజరీ రహిత పన్ను మదింపు వ్యవస్థ... వగైరా నిర్మాణాత్మక సంస్కరణలు ఆర్థిక వ్యవస్థను కొత్త మలుపు తిప్పాయి. ఫలితంగా పరిణామశీల, వికసిత భారత ఆర్థిక వ్యవస్థలో నవ శకం ప్రారంభమైంది.*



## అభివృద్ధి చెందిన దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు

- దేశ ఆర్థిక వ్యవస్థ ఎప్పటికప్పుడు కొత్త శిఖరాలను చేరుకుంటోంది. విదేశీ వాణిజ్యంలో.... ప్రత్యేకించి ఎగుమతుల రీత్యా నిత్యం ఓ కొత్త రికార్డును సృష్టిస్తోంది.
- ఇటీవలి కాలంలో భారత ఆర్థిక వృద్ధి వేగం పుంజుకోవడానికి ప్రధాన కారణం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ద్వారా భారత విపణి ప్రపంచవ్యాప్తంగా విస్తరించడమే!


**భారత్-న్యూజిలాండ్ మధ్య 2026 ఏప్రిల్ 27న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఇటీవలి కాలంలో**

**38** **అభివృద్ధి చెందిన దేశాలతో కుదుర్చుకున్న ఇలాంటి ఒప్పందాల్లో ఇది తొమ్మిదవది కావడం గమనార్హం.**

## మరింత పుంజుకున్న వృద్ధి వేగం

భారత్ 2025లో జపాన్‌ను వెనక్కు నెట్టి, ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించింది.

**భారత స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 2030 నాటికి**




**7.3** ట్రిలియన్ అమెరికా డాలర్ల స్థాయికి చేరుతుందని అంచనాలు పేర్కొంటున్నాయి.

- ప్రపంచ వాణిజ్య, విధానపరమైన అనిశ్చితి నడుమ బలమైన దేశీయ డిమాండ్ ఫలితంగా 2024-25 నాలుగో త్రైమాసికంలో నమోదైన 7.4 శాతం వాస్తవ జీడీపీ వృద్ధితో పోలిస్తే 2025-26 రెండో త్రైమాసికంలో వృద్ధి 8.2 శాతంగా నమోదైంది. ప్రపంచ ప్రధాన ఆర్థిక వ్యవస్థలన్నిటా ఇదే అత్యధికం కావడం విశేషం.
- పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధి ఫలితంగా వాస్తవ స్థూల విలువ జోడింపు (జీవీఏ) 8.1 శాతం దాకా పెరిగింది.

## ప్రపంచంలో శరవేగంగా పురోగమిస్తున్న ఆర్థిక వ్యవస్థ

- భారత ఆర్థిక వ్యవస్థ 2026—27లో సుమారు 6.6 శాతం వృద్ధి నమోదు చేస్తుందని ప్రపంచ బ్యాంకు అంచనా అంటే- అత్యంత వేగంగా పురోగమించే ప్రపంచ ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుంది.

## ఐఎమ్ఎఫ్ ప్రపంచ ఆర్థిక దృక్కోణ నివేదిక

- అభివృద్ధి చెందిన దేశాల వృద్ధి 1.8 శాతం కాగా, వాటితో పోలిస్తే భారత్ వృద్ధి 6.5 శాతంగా నమోదు కాగలదని అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎమ్ఎఫ్) 'అవుట్ లుక్-2026' నివేదిక అంచనా వేసింది. వర్ధమాన దేశాల్లో 3.9 శాతం, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో 3.1 శాతంగా ఉంటుందని ప్రకటించింది.

■ అమెరికా: 2.3% ■ జర్మనీ: 0.8% ■ యూకే: 0.8%

■ చైనా: 4.4% ■ బ్రెజిల్: 1.9%

## స్వయంసమృద్ధితో ఎగుమతులలో వృద్ధి

భారత వస్తుసేవల ఎగుమతులు గత సంవత్సరంతో పోలిస్తే 4.22 శాతం పెరిగి, 2025–26లో 860.09 బిలియన్ అమెరికా డాలర్ల స్థాయికి చేరి రికార్డు సృష్టించాయి. అయితే, 2014లో మన ఎగుమతుల విలువ 479 బిలియన్ డాలర్లు మాత్రమే.




**$48** బిలియన్ విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులను 2025-26లో భారత్ ఎగుమతి చేసింది.. 2014-15 నాటి $6.3 బిలియన్తో పోలిస్తే ఎగుమతులలో వార్షిక సగటు వృద్ధి 20.3 శాతంగా ఉంది.

- భారత వ్యవసాయ-ఉద్యాన, సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు 2013-14లో 39.6 బిలియన్ డాలర్లు కాగా, 2025-26లో 52.6 బిలియన్ డాలర్లకు పెరిగాయి.


### 166 రెట్లు పెరిగి రికార్డు సృష్టించిన మొబైల్ ఫోన్ ఎగుమతులు

(₹లక్షల కోట్లలో)






20 రెట్లు వృద్ధి నమోదు చేసిన రక్షణ ఎగుమతులు






## 'ఎమ్ఎస్ఎమ్ఇ'లు: ఆర్థిక వ్యవస్థ బలోపేతం



**7.47** కోట్లకు పైగా 'ఎమ్ఎస్ఎమ్ఇ'లు తయారీ, సేవలు, వాణిజ్య కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్నాయి.

**31.1%** భారత స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో ఈ రంగం వాటా.

**48.58%** దేశం నుంచి మొత్తం ఎగుమతులలో 'ఎమ్ఎస్ఎమ్ఇ'ల వాటా.

**35.4%** తయారీ రంగ ఉత్పాదనలో 'ఎమ్ఎస్ఎమ్ఇ'ల వాటా.

**32.8** కోట్ల మందికి 'ఎమ్ఎస్ఎమ్ఇ'ల ద్వారా జీవనోపాధి

## బలాన్ని, స్థిరత్వాన్ని ప్రతిబింబించే గణాంకాలు

**357.14** లక్షల కోట్ల రూపాయల మేర ప్రస్తుత ధరల వద్ద 2025-26 జీడీపీ నమోదవుతుందని అంచనా.. భారత ఆర్థిక వ్యవస్థ బలాన్ని ఈ అంచనాలు స్పష్టం చేస్తున్నాయి.

**484** 'బీఎస్ఈ' మార్కెట్ మూలధనం ₹484 లక్షల కోట్లకు (2026 మే 14 నాటి గణాంకాలు) చేరడం ద్వారా భారత స్టాక్ మార్కెట్ బలం ఇనుమడించిందని స్పష్టమవుతోంది.

- ఈ ఏడాది మార్చి నాటికి 'పీఎల్ఐ' పథకంలో భాగంగా ₹20.41 లక్షల కోట్ల విలువైన విక్రయాలు నమోదయ్యాయి.
- మన దేశానికి 2025-26లో 135.4 బిలియన్ డాలర్ల మేర విదేశీ నిధులు బదిలీ అయ్యాయి. తద్వారా ప్రపంచంలో అత్యధిక విదేశీ నిధులు పొందిన దేశంగా భారత్ నిలిచింది.
- దేశంలోని షెడ్యూల్డు వాణిజ్య బ్యాంకుల నిరర్థక ఆస్తుల (ఎన్పీఏ) నిష్పత్తి 2015 మార్చిలో 4.28 శాతం (₹3.23 లక్షల కోట్లు) కాగా, 2025 డిసెంబరు నాటికి 1.89 శాతంగా (₹4.03 లక్షల కోట్లు) నమోదైంది.
- వస్తుసేవల పన్ను వసూళ్లు 2025-26లో ₹22 లక్షల కోట్ల స్థాయిని దాటి కొత్త రికార్డు సృష్టించాయి.
- దాదాపు ₹3.99 లక్షల కోట్ల మేర మొండి బకాయిలను 'ఐబీసీ' ప్రక్రియ ద్వారా 2025 సెప్టెంబరు నాటికి రుణప్రదాన సంస్థలు తిరిగి రాబట్టగలిగాయి.

**701**
**బిలియన్ డాలర్లు**




భారత్ వద్ద ఉన్న విదేశీమారక ద్రవ్య నిల్వలు 2026 జనవరి నాటికి కాగా, 2025 మార్చి నాటికి నిల్వ 668.3 బిలియన్ డాలర్లుగా ఉంది.

## అదనపు ఖర్చుల కోసం ఇకపై డబ్బు ఆదా అవుతుంది

**12.75** లక్షల దాకా వార్షికాదాయంపై కొత్త ఆదాయపు పన్ను చట్టం కింద పన్ను మినహాయింపు లభిస్తోంది. తద్వారా అదనపు ఖర్చుల కోసం ప్రజల వద్ద మిగులు ధనం ఉంటుంది.






**ప్రభుత్వంపై విశ్వాసం ఇనుమడిస్తూ...**
**ఆదాయపు పన్ను రిటర్నుల సంఖ్య రెట్టింపైంది.**




**28** లక్షల కోట్ల రూపాయలకు పైగా 2025-26లో ప్రత్యక్ష పన్నుల స్థూల వసూళ్లు నమోదయ్యాయి.

- భావితరం వస్తుసేవల పన్ను (జీఎస్‌టీ) సరళీకరణతో పన్ను చెల్లింపుదారుల సంఖ్య 1.5 కోట్లకు చేరింది. దీంతో 2025 ఏప్రిల్ నెలలో జీఎస్‌టీ వసూళ్లు ₹2.36 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

**2.43**
**లక్షల కోట్ల రూపాయల మేర వస్తుసేవల పన్ను కింద 2026 ఏప్రిల్ నెలలో వసూళ్లు నమోదయ్యాయి.**




**10.9%**
2026-27లో జీడీపీతో పన్ను రాబడి నిష్పత్తి అంచనా.. 2025-26 నాటి సవరించిన అంచనా 10.8 శాతంతో పోలిస్తే స్వల్ప పెరుగుదల కనిపిస్తోంది.

## వృద్ధి, శ్రేయస్సుకు దోహదం చేస్తున్న కొత్త ఉద్యోగాలు


- దేశంలో నిరుద్యోగిత తగ్గుదల భారత్ ఆర్థికవృద్ధిలోని అంతర్లీన బలాన్ని ప్రతిబింబిస్తోంది.
- నిరుద్యోగం గణనీయంగా తగ్గడాన్ని... భాగస్వామ్య శాతం సహా కార్మిక శక్తి నిష్పత్తిలో గణనీయ మెరుగుదలను 'పీఎల్ఎఫ్ఎస్-2025' సర్వే సూచిస్తోంది.
- దేశంలో 15 ఏళ్లు, అంతకన్నా ఎక్కువ వయసున్న వ్యక్తులలో నిరుద్యోగం 2025 అక్టోబరులో 5.4 శాతం కాగా, అదే ఏడాది నవంబరులో 4.8 శాతానికి తగ్గింది.
- నిరుడు (2025) ఏప్రిల్ గణాంకాలతో (5.1 శాతం) పోలిస్తే ఇదే అత్యల్ప స్థాయి.



# ఆధునిక మౌలిక సదుపాయాలతో భారత్ పునాదులు బలోపేతం

సాహసోపేత సంస్కరణలు, అసాధారణ మౌలిక సదుపాయాల కల్పన ద్వారానే 'నవ భారత్' సాకారం సాధ్యమవుతుంది. మౌలిక సదుపాయాల ఆధారిత వృద్ధికి పెద్దపీట వేస్తూ భూ, జల, గగనాలు సహా ప్రతి రంగంలోనూ భారత్ అసమాన వేగంతో, విస్తృతితో దూసుకెళ్తోంది. నూతన పార్లమెంటు సౌధం, భారత్ మండపం, యశోభూమి వంటి ప్రతిష్ఠాత్మక కట్టడాలు సహా వందలాది వంతెనలు, రైలు మార్గాల వంటివి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నాయి. ఈ నేపథ్యంలో స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల ముంగిట నిలిచిన మన దేశం మౌలిక సదుపాయాల కల్పన వేగం పెంచి, 'వికసిత భారత్' స్వప్న సాకారానికి రాచబాట పరుస్తోంది...

**మౌలిక సదుపాయాలపై గత 12 సంవత్సరాల్లో ప్రభుత్వ వ్యయం 6 రెట్లు పెంపు**




## 2,000 మౌలిక సదుపాయాల ప్రాజెక్టులతో భారత్ మరింత బలోపేతం

**41.5**

లక్షల కోట్ల రూపాయలకు పైగా విలువైన 1900కు పైగా ప్రాజెక్టుల పనులు కొనసాగుతుండగా, వీటిలో ప్రతి దానిపైనా ₹150 కోట్ల దాకా ఖర్చవుతోంది.

- ఈ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక డిజిటల్ వేదిక పీఏఐఎమ్ఏఎన్ఏ (PAIMANA) ద్వారా పర్యవేక్షిస్తోంది. తద్వారా సకాలంలో సమీక్ష సహా సమాచార ఆధారిత నిర్ణయాలకు వీలు కలుగుతోంది.
- దేశవ్యాప్తంగా పురోగమనంలో గల ఈ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై 2026 మార్చి నాటికి సుమారు ₹20 లక్షల కోట్లు ఖర్చు చేయగా, సవరించిన అంచనా వ్యయాల్లో సుమారు 48.02 శాతానికి ఇది సమానం.

**1,428**

ప్రాజెక్టులు (అధిక శాతం) రవాణా, తత్సంబంధిత రంగాలతో ముడిపడినవి కాగా, ₹22.66 లక్షల కోట్లతో వీటిని నిర్మిస్తున్నారు. అనుసంధానాధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధిని ఇవి ప్రతిబింబిస్తాయి.

**777**

ప్రాజెక్టుల పనుల్లో పురోగమనం ఇప్పటికే 80 శాతానికి పైగా నమోదైంది.

**1,941**

మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పనులు కొనసాగుతుండగా, వీటిలో 786 భారీ ప్రాజెక్టులను ₹1,000 కోట్లు, అంతకుమించిన వ్యయంతో నిర్మిస్తున్నారు.

### ప్రాజెక్టుల స్తంభన-జాప్యాలకు చెల్లు చీటీ


- ప్రగతి – క్రియాశీల పరిపాలన, సకాలంలో అమలుకు సంక్షిప్త రూపమైన 'ప్రగతి' వేదికను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2015లో ప్రారంభించారు. దీనిలో భాగంగా ఆయన నాయకత్వాన సాంకేతిక పరిజ్ఞాన తోడ్పాటుతో ప్రాజెక్టులపై నిశిత పర్యవేక్షణ కొనసాగుతుంది.
- దీనివల్ల ప్రాజెక్టు పనులలో జాప్యానికి తావులేకుండా చూడటంతోపాటు వ్యయం పెరుగుదలకు అడ్డుకట్ట పడింది.

**₹85**

లక్షల కోట్లకు పైగా విలువైన 382 ప్రాజెక్టులను 'ప్రగతి' వేదికపై సమీక్షిస్తూ, ఎక్కడెక్కడ అవరోధాలున్నాయో గమనించి, ప్రధానమంత్రి ఆదేశాలకు అనుగుణంగా నిర్దిష్ట వ్యవధి ప్రాతిపదికన వాటిని పరిష్కరిస్తున్నారు.



## ప్రపంచంలో రెండో అతిపెద్ద రహదారి నెట్ వర్క్ నేడు భారత్ సొంతం




దేశంలో 2014 నాటికి ప్రవేశ నియంత్రణగల జాతీయ హై-స్పీడ్ కారిడార్లు/ఎక్స్ ప్రెస్ వేల పొడవు కేవలం 93 కిలో మీటర్లు కాగా, ఇప్పుడు 3,052 కి.మీ.లకు చేరింది.

'భారత్ మాల పరియోజన'లో భాగంగా 2026 ఫిబ్రవరి నాటికి 22,223 కిలో మీటర్ల మేర జాతీయ రహదారులు నిర్మితం కాగా, మరో 26,425 కిలో మీటర్ల రహదారులకు అనుమతి మంజూరైంది.



### రైల్వేలు: పరిశుభ్రం, సురక్షితం, వేగం

- రైల్వేలకు బడ్జెట్ కేటాయింపులు 9 రెట్లు పెరిగాయి... ఈ మేరకు 2014-15 నాటి ₹32,000 కోట్ల స్థాయి నుంచి 2025-26లో ₹2.78 లక్షల కోట్లకు దూసుకెళ్లాయి.

**1,338** స్టేషన్లను 'అమృత భారత్ స్టేషన్ పథకం' కింద పునర్నవీకరిస్తున్నారు. వీటిలో ఇప్పటికే 200కు పైగా స్టేషన్ల ఆధునికీకరణ పూర్తికాగా, 2025-26లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 119 స్టేషన్లను ప్రారంభించారు.

**139** టెర్మినళ్లను 'పీఎం గతిశక్తి' పథకంలో భాగంగా ప్రారంభించగా, మరో 300 ప్రదేశాలలో కొత్త టెర్మినళ్ల నిర్మాణానికి అనుమతి లభించింది.

**162** వందే భారత్ రైలు సర్వీసులు ప్రారంభం కాగా, మొత్తం 4,500 రైళ్ల సెట్లను నడపాలన్న లక్ష్యంలో భాగంగా 2030 నాటికి 800 రైళ్ల కార్యకలాపాలు ప్రారంభం కాగలవని అంచనా.

- గువాహటి–హౌరా మార్గంలో 2026 జనవరి నెలలో 'వందే భారత్ స్లీపర్' రైలు ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో మొత్తం 260 వందే భారత్ స్లీపర్ రైలు సెట్లను నడిపే ప్రణాళిక సిద్ధంగా ఉంది.
- మిజోరంను దేశీయ రైల్వే నెట్వర్క్తో అనుసంధానించేందుకు ఉద్దేశించిన 51 కిలోమీటర్ల పొడవైన 'బైరాబి–సైరంగ్' రైలుమార్గం పూర్తి కావడంతో ఆ రాష్ట్ర ప్రజలు హర్షం ప్రకటిస్తున్నారు.
- మొత్తం 42 వ్యాగన్లతో 2,768 టన్నుల బియ్యాన్ని రవాణా చేసే తొలి పూర్తిస్థాయి సరకుల రైలు 2026 జనవరి 22న అనంతనాగ్ చేరింది.
- దేశంలో 7 కొత్త హై-స్పీడ్ రైలు కారిడార్లు నిర్మితం కానున్నాయి. దీని ద్వారా సుమారు 4,000 కిలో మీటర్ల మేర భారీ నెట్ వర్క్ విస్తరిస్తుంది. ఇందుకోసం ₹16 లక్షల కోట్ల మేర పెట్టుబడులు అవసరమని అంచనా.

### సముద్ర రంగ మౌలిక సదుపాయాలు బలోపేతం

**ప్రకటిత జాతీయ జల మార్గాలు**
2014 నాటికి 5 కాగా, 2026లో 111కు పెరిగాయి

**భారత పతాకంతో పయనించే ఓడలు**
2014 నాటికి 1,250 కాగా, 2026లో 1,593కు పెరిగాయి

**ప్రధాన ఓడరేవుల సామర్థ్యం దాదాపు రెట్టింపు**
2014 నాటికి 873 'ఎంఎంటీపీఏ' కాగా, 2026లో 1,726 'ఎంఎంటీపీఏ'గా నమోదు.



> దేశవ్యాప్తంగా నేడు భారీ ప్రాజెక్టుల పనులు వేగంగా పురోగమిస్తున్నాయి. మీరు ఉత్తరం వైపు చూస్తే- జమ్ము, కాశ్మీర్లో నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన 'చీనాబ్ రైల్వే వంతెన' కనిపిస్తుంది. పడమటి దిక్కుకు వెళ్తే- ముంబయి నగరంలో దేశంలోనే అత్యంత పొడవైన సముద్ర వంతెన 'అటల్ సేతు' దర్శనమిస్తుంది. తూర్పు దిశగా ప్రయాణిస్తే- అస్సాంలో 'బోగీబీల్' వంతెనను మీరు చూడొచ్చు. ఇక దక్షిణం వైపు పరికిస్తే- 'నిట్టనిలువుగా లేచే' ప్రపంచంలోనే అరుదైన వంతెనలలో ఒకటిగా 'పంబన్ వంతెన' ప్రత్యక్షమవుతుంది. భారత తొలి బుల్లెట్ రైలు పనులు కూడా వేగంగా సాగుతున్నాయి
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

ముఖపత్ర కథనం 12 సంవత్సరాల వికాస యాత్ర



## మెట్రో రైల్ నెట్‌వర్క్

**1,155**

కిలో మీటర్లు – ఈ ఏడాది ఆరంభం నాటికి దేశంలో మెట్రో రైలు నెట్‌వర్క్ పొడవు. అయితే, 2014 నాటికి ఇది కేవలం 248 కిలోమీటర్లు మాత్రమే.

- మౌలిక సదుపాయాల ఆధారిత వృద్ధి, సమతుల పట్టణాభివృద్ధి కార్యక్రమాల బలోపేతం లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ 2026–27లో 'ఇన్ఫ్రాస్ట్రక్చర్ రిస్క్ గ్యారెంటీ ఫండ్', అర్బన్ ఎకనామిక్ జోన్స్' వంటి వినూత్న కార్యక్రమాలను ప్రభుత్వం ప్రకటించింది.

- ప్రభుత్వ ఆస్తుల విక్రయం ద్వారా ₹1.5 లక్షల కోట్లకు పైగా రాబడి సమకూరడంతో కొత్త ప్రాజెక్టులకు నిధులు సమకూర్చే వీలు కలిగింది. తద్వారా అంతర్జాతీయ పెట్టుబడిదారులు కూడా దీనివైపు ఆకర్షితులయ్యారు.

## మౌలిక సదుపాయాల కల్పనలో పెరిగిన ప్రైవేట్ భాగస్వామ్యం

- ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం – దక్షిణాసియా దేశాల స్థాయిన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రైవేట్ భాగస్వామ్య పెట్టుబడులు అత్యధికంగా పొందిన దేశంగా భారత్ అవతరించింది. ఈ పెట్టుబడులలో 90 శాతానికి పైగా ఈ ప్రాంతం నుంచి వచ్చినవే కావడం గమనార్హం.



## మౌలిక సదుపాయాల వ్యయం పెంపుతో ఉద్యోగ సృష్టి

- మౌలిక సదుపాయాల కోసం వెచ్చించే ప్రతి $1 మిలియన్ (సుమారు ₹8.3 కోట్లు) నిధులకుగాను 7 నుంచి 30 కొత్త ఉద్యోగావకాశాలు అందివస్తాయని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) పేర్కొంది. ముఖ్యంగా ఉక్కు, సిమెంట్, రవాణా వంటి రంగాలకు దీనివల్ల ప్రత్యక్ష ప్రయోజనం సమకూరడమే కాకుండా వాటిలో కొత్త ఉపాధి అవకాశాలు వేగంగా పెరుగుతాయి.

- ఒకే ఏడాదిలో మౌలిక సదుపాయాలపై ₹12 లక్షల కోట్లకు పైగా వెచ్చించడం వల్ల లక్షలాదిగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా. అంటే– 2030 నాటికి ఒక్క నిర్మాణ రంగంలోనే 100 మిలియన్ల మందికి ఉద్యోగాలు లభించే వీలుంది.

## ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన...

**ఇనుమడించిన గ్రామీణ అనుసంధానం**




**8.25**

లక్షల కిలోమీటర్ల మేర 2025 డిసెంబరు నాటికి ఈ పథకం కింద గ్రామీణ రోడ్లను నిర్మించారు.

**7.87** లక్షల కిలో మీటర్ల రహదారులు 2025 డిసెంబరు నాటికి పూర్తయ్యాయి.

## 'పీఎం గతిశక్తి'తో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నవోత్తేజం

**16.10** లక్షల కోట్ల రూపాయల

విలువైన 352 మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై 'పీఎం గతిశక్తి' జాతీయ బృహత్ ప్రణాళిక కింద ఖర్చవుతాయని నెట్ వర్క్ ప్లానింగ్ గ్రూప్ పేర్కొంది.

వీటిలో 201 ప్రాజెక్టులకు ఆమోదం లభించగా, 167 ప్రాజెక్టుల పనులు కొనసాగుతున్నాయి.



# విజ్ఞానశాస్త్రం, సాంకేతికత పారదర్శకత, పరివర్తన యుగం


*ज्ञानम् विज्ञान सहितम् यत् ज्ञात्वा मोक्ष्यसे अशुभात्।।అని మన పురాతన గ్రంథాలు ఘోషిస్తున్నాయి. సైన్స్ పరిష్కారాలు, అభివృద్ధి, నవకల్పనలకు పునాదిగా నిలుస్తుంది. ఈ నైతిక విలువల ఆధారంగానే ఒకప్పుడు "జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్" నినాదంతోను, నేడు వాటికి కొత్తగా "జై అనుసంధాన్"ను కూడా జోడించుకున్న సరికొత్త నినాదంతోను "నవ భారతం" పురోగమిస్తోంది. నవ భారతావని వృద్ధికి విజ్ఞానశాస్త్రం, సాంకేతికత కీలక సాధనాలుగా నిలుస్తున్నాయి. నవ భారత నూతన గాథను రచిస్తున్నాయి.*

## ప్రపంచ శాస్త్ర, సాంకేతిక సూచీల్లో నూతన శిఖరాలకు చేరుతున్న భారత్

**గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ (జిఐఐ) 2025**
ఇన్నోవేషన్ పునాదిగా పురోగమిస్తున్న ప్రపంచంలోని అగ్రగామి ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఇప్పుడు 38వ ర్యాంకును సాధించింది

**విప్రో నివేదిక 2023**
మేధో సంపత్తి హక్కుల దరఖాస్తుల్లో ప్రపంచ స్థాయిలో భారత్ 6వ స్థానంలో ఉంది.

**నెట్‌వర్క్ సంసిద్ధతా సూచీ 2024**




- ప్రపంచంలోని 133 ఆర్థిక వ్యవస్థల్లో ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసిటి) వినియోగం, ప్రభావాన్ని మదింపు చేసే ప్రపంచ స్థాయి సూచీల్లో ఒకటి నెట్‌వర్క్ రెడీనెస్ ఇండెక్స్ (ఎన్ఆర్ఐ).
- పరిశోధనా పత్రాల ప్రచురణలో ప్రపంచంలో భారత్ 3వ స్థానంలో నిలిచింది.


## గత దశాబ్ది కాలంలో చోటు చేసుకున్న మార్పులు

- పరిశోధన, అభివృద్ధిపై (ఆర్ & డి) వ్యయాలు రెట్టింపయ్యాయి.
- మంజూరైన పేటెంట్ల సంఖ్య 10,000 దాటింది. 2014 మంజూరైన పేటెంట్లు 5,978. పరిమాణంపరంగా పేటెంట్లు 17 రెట్లు పెరిగాయి.
- 2,00,000 స్టార్టప్‌లతో భారత్ నేడు ప్రపంచంలోనే మూడో పెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించింది.

ప్రస్తుతం **6,000+** లకు పైగా 'డీప్ టెక్' స్టార్టప్‌లు స్వచ్ఛ ఇంధనం, అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ విభాగాల్లో పని చేస్తున్నాయి.

- భారత సెమీ కండక్టర్ రంగం సైతం వేగాన్ని పుంజుకుంది. సెమీ కండక్టర్ మిషన్ 2.0 ప్రారంభానికి సిద్ధంగా ఉంది.

**బయో-ఎకానమీ**




**నేషనల్ క్వాంటమ్ మిషన్**
17 ప్రాజెక్టు బృందాలు, 43 సంస్థలకు చెందిన 152 మంది పరిశోధకులతో 4 థీమాటిక్ హబ్‌లు ఏర్పాటయ్యాయి.

- ప్రపంచంలోనే తొలి, అత్యంత విజయవంతమైన డిజిటల్ పబ్లిక్ మౌలిక వసతులు గల దేశంగా భారత్ అవతరించింది. 2,18,000 గ్రామ పంచాయతీలు ఆప్టికల్ ఫైబర్‌తో అనుసంధానం అయ్యాయి. ఈ సదుపాయం ప్రజల జీవితాలను మరింత సౌకర్యవంతం చేసింది.
- భారత అంతరిక్ష కార్యక్రమం ఇటీవల చంద్రమండలాన్ని, కుజ గ్రహాన్ని కూడా చేరింది. ఈ ఆధునిక టెక్నాలజీ ప్రయోజనాలు రైతులు, మత్స్యకారులకు చేరాయి.
- మహిళలు దాఖలు చేస్తున్న వార్షిక పేటెంట్ల సంఖ్య 5,000 దాటింది.
- ఇన్‌స్పైర్ మనక్ (INSPIRE MANAK) స్టెమ్ (STEM) ఎడ్యుకేషన్‌ను ప్రోత్సహించింది. 2025-26 సంవత్సరంలో విభిన్న పాఠశాలల నుంచి 11.47 కోట్ల సరికొత్త ఆలోచనలు, నవకల్పనలు వెలువడ్డాయి. వాటిలో 52% బాలికలు దాఖలు చేశారు.
- స్టెమ్ ఎడ్యుకేషన్‌లో మహిళా భాగస్వామ్యం 43 శాతానికి చేరడంతో పాటు ప్రపంచ సగటును కూడా దాటింది.
- 10,000 టింకరింగ్ లాబ్‌లు ఏర్పాటయ్యాయి. వాటిలో ప్రస్తుతం కోటి కన్నా ఎక్కువ మంది బాలబాలికలు ప్రయోగాలు నిర్వహిస్తున్నారు. మరో 25,000 కొత్త అటల్ టింకరింగ్ లాబ్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రస్తుతం భారత్ కృషి చేస్తోంది.
- గత కొద్ది సంవత్సరాల్లో 7 కొత్త ఐఐటీలు, 16 ట్రిపుల్ ఐటీలు ఏర్పాటయ్యాయి.
- నూతన విద్యా విధానం కింద ఇప్పుడు యువత సైన్స్, ఇంజనీరింగ్ వంటి స్టెమ్ కోర్సులు స్థానిక భాషల్లో చేయగలుగుతున్నారు.
- నేడు రిటైల్ నుంచి లాజిస్టిక్స్ వరకు, కస్టమర్ సర్వీస్ నుంచి బాలల హోమ్‌వర్క్ వరకు పలు విభాగాల్లో ఏఐని విస్తృతంగా వినియోగిస్తున్నారు. ఈ ధోరణికి దీటుగా భారతదేశం ఇప్పుడు ఇండియా 'ఏఐ మిషన్' పై రూ.10,000 కోట్లకు పైగా పెట్టుబడి పెడుతోంది..

ముఖపత్ర కథనం
12 సంవత్సరాల
వికాస యాత్ర

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వీకరించిన స్థాయిలో ప్రపంచంలోని ఏ ఒక్క నాయకుడు డిజిటల్ టెక్నాలజీని స్వీకరించలేదు. రాజకీయాలు, విధాన నిర్ణయాలు రెండింటిలోనూ ఆయన డిజిటల్ టెక్నాలజీని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటున్నారనేందుకు ఎన్నో ఆధారాలున్నాయి.

## భారతదేశ డిజిటల్ యాత్ర

కేవలం 22 నెలల కాలంలో 5జి సర్వీసులు దేశంలోని 99.6% జిల్లాలకు విస్తరించాయి.

ప్రస్తుతం 5జి సర్వీసులు **99.9%** జిల్లాలకు అందుబాటులోకి వచ్చాయి.

- దేశంలో కొత్త టెక్నాలజీలను అమలు పరిచేందుకు అపారమైన అవకాశాలను 5జి అందుబాటులోకి తెచ్చింది.
- ఇంటర్నెట్ డేటా వ్యయాలు 97.07% తగ్గాయి. తద్వారా ఇంటర్నెట్ సగటు ప్రజలకు మరింత చౌక ధరలకు అందుబాటులోకి వచ్చింది.
- 6జి టెక్నాలజీలో ప్రపంచానికి నాయకత్వం వహించేందుకు భారత్ సంసిద్ధంగా ఉంది. 6జికి సంబంధించి ప్రపంచ పేటెంట్ల దాఖలులో 10% వాటా సాధించాలన్నది భారత్ లక్ష్యం. ఇప్పటి వరకు భారతదేశం సుమారు 4,000 పేటెంట్లు సాధించింది.

భారత్ నెట్ పథకంలో భాగంగా **7.22** లక్షల ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ వేయడం ద్వారా దేశవ్యాప్తంగా ఇంటర్నెట్ కనెక్టివిటీ విశేషంగా బలపడింది.

**దేశంలో ఇంటర్‌నెట్ కనెక్షన్ల సంఖ్య**

**105.9 కోట్లు** — డిసెంబర్ 2025

**25.5 కోట్లు** — 2014

గత 12 ఏళ్లలో 300 శాతానికి పైగా పెరుగుదలను నమోదు చేసింది.

**నేడు 1జిబి డేటా వ్యయం ఇలా ఉంది.**

**₹7.87** — డిసెంబర్ 2025

**₹308** — 2014

- 2026 ఫిబ్రవరి నాటికి దేశంలో మొబైల్ చందాదారుల సంఖ్య 127.33 కోట్లకు చేరింది. డిజిటల్ వ్యవస్థ పుణ్యమా అని డబ్బు పంపడం, కొనుగోళ్లకు చెల్లింపులు చేయడం సరళతరం, వేగవంతం అయ్యాయి.
- "మొబైల్ త్రి-శక్తి" (మొబైల్ ట్రినిటీ) ద్వారా నేడు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నేరుగా లబ్ధిదారులకు చేరుతున్నాయి. దీని వల్ల డూప్లికేషన్, మోసాలు గణనీయంగా తగ్గాయి.

## చౌర్యానికి గురైన మొబైల్ ఫోన్ల రికవరీకి టెక్నాలజీ సహాయం



సమాచార్ సాథీ కార్యక్రమం సహాయంతో ప్రజలు తమంత తాముగా పోగొట్టుకున్న లేదా చోరీకి గురైన **10** లక్షల మొబైల్ ఫోన్లను కనుగొనగలిగారు.

టెలికాం వనరుల దుర్వినియోగాన్ని నిలువరించేందుకు రూపొందించిన టెక్నాలజీ ఆధారిత పరిష్కారం ఇది.

దీని సహాయంతో వినియోగదారులు అనుమానాస్పద కాల్స్/సందేశాలు, మొబైల్ ఫోన్ల చోరీపై ఫిర్యాదు చేయవచ్చు. తాము కొనుగోలు చేసిన మొబైల్ హ్యాండ్ సెట్ సరైనదా లేక నకిలీయా అనేది కూడా పరీక్షించుకోవచ్చు.

**2** కోట్లకు పైబడిన యాప్ డౌన్ లోడ్లు నమోదయ్యాయి.

2025మే నెలలో ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్ (ఎఫ్ఆర్ఐ) ప్రారంభించిన నాటి నుంచి దాని సహాయంతో **₹ 2,300** కోట్ల విలువ గల మోసపూరిత లావాదేవీలను నిరోధించడం జరిగింది.


> **విజ్ఞానశాస్త్రం కొత్త శిఖరాలు చేరినప్పుడు, ఆవిష్కరణలు సమ్మిళితమైనప్పుడు, సాంకేతికత పరివర్తనకు దోహదపడినప్పుడు అసాధారణ విజయాలకు పునాదులు పటిష్ఠమై, దృఢంగా పాదుకుంటాయి. గత 10-11 సంవత్సరాల భారత యానం ఈ విజన్‌కు చక్కని ఉదాహరణగా నిలిచింది. ఇక భారతదేశం ఏ మాత్రం టెక్నాలజీ వినియోగదారుగా ఉండిపోదు; టెక్నాలజీ ఆధారిత పరివర్తనలో అగ్రగామిగా నిలుస్తుంది..**
>
> *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

# పరిశ్రమలకు సంస్కరణలతో సులభమైన మార్గం

*వ్యాపారాలు, పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యంగా భారతదేశాన్ని తయారుచేయాలన్న ప్రయత్నాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళికను రూపొందించి తద్వారా సమగ్ర సంస్కరణలకు నిరంతరాయంగా కృషి చేస్తోంది. దేశంలో వ్యాపారాలు నెలకొల్పేందుకు పట్టే సమయం, వ్యయాలు గణనీయంగా తగ్గేందుకు ఈ సంస్కరణలు దోహదపడ్డాయి. ప్రస్తుతం నెలకొన్న ఈ సానుకూల వాతావరణాన్ని దేశవ్యాప్తంగా కొత్త పెట్టుబడులు, కొత్త వ్యాపారాలు ఆకర్షించేందుకు; నూతన ఉపాధి అవకాశాల కల్పనకు వినియోగించుకోవాలని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.*

**దేశంలో వ్యాపార నిర్వహణకు మరింత సానుకూల వాతావరణం కల్పించడం లక్ష్యంగా రూపొందించిన వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక (బిఆర్ఏపి) లో భాగంగా కేంద్ర ప్రభుత్వం పలు ప్రధాన సంస్కరణలు అమలు పరుస్తోంది.**

- 7వ బిఆర్ఏపి కింద 9,700 సంస్కరణలు అమలుపరుస్తున్నారు.
- కార్మిక, పర్యావరణ, భూమి, పన్ను నిబంధనలకు చెందిన సంస్కరణలు వీటిలో ఉన్నాయి.
- పర్యావరణ అనుమతులు, రిజిస్ట్రేషన్లకు సంబంధించిన విధివిధానాలను ప్రక్షాళన చేయడంతో పాటు డిజిటైజ్ చేశారు.
- భూ వినియోగ మార్పులకు సంబంధించిన విధివిధానాలను సరళీకరించారు.
- పరిశ్రమలకు అందుబాటులో ఉండే భూములకు సంబంధించిన సమాచారాన్ని జిఐఎస్ వేదికలు, ఇండియా ఇండస్ట్రియల్ ల్యాండ్ బ్యాంక్‌తో అనుసంధానం చేశారు.
- భవన నిర్మాణ నిబంధనల్లో చేసిన మార్పులు భూముల వృథా కనిష్ఠ స్థాయికి తగ్గేందుకు దోహదపడ్డాయి.
- థర్డ్-పార్టీ ఏజెన్సీలు ప్రత్యేకించి ప్రైవేటు సంస్థలు ఇప్పుడు భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియలో సహాయపడగలుగుతున్నాయి.
- ఆక్యుపెన్సీ, భవన నిర్మాణ సంపూర్ణ సర్టిఫికెట్లు పొందడం ఇప్పుడు తేలికయింది. ఆన్‌లైన్ ప్రాసెసింగ్ అందుబాటులోకి వచ్చింది.
- చిన్న చిన్న ఉల్లంఘనలను నేరపూరిత చర్యల జాబితా నుంచి తొలగించారు.
- ప్రభుత్వ-వ్యాపార (జి2బి) అనుమతులు డిజిటైజేషన్ ప్రక్రియ ద్వారా నిరంతరాయంగా సాగేందుకు వీలుగా 32 కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు/ప్రభుత్వ శాఖలు; 33 రాష్ట్ర ప్రభుత్వ/కేంద్రపాలిత ప్రాంతాలు నేషనల్ సింగిల్ విండో సిస్టమ్‌తో (ఎన్ఎస్‌డబ్ల్యుఎస్) అనుసంధానమయ్యాయి.
- ఎన్ఎస్‌డబ్ల్యుఎస్ ద్వారా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 3,000 లకు పైగా జి2బి అనుమతులు సరళతరమయ్యాయి. ఇవి కాకుండా కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందిన 300లకు పైగా అనుమతులు సైతం ఈ వేదిక ద్వారా అందుబాటులోకి వచ్చాయి.



## రెగ్యులేటరీ కంప్లయెన్స్ బర్డెన్ (ఆర్‌సిబి) కార్యక్రమం

*కేంద్ర ప్రభుత్వం 2020 సంవత్సరంలో రెగ్యులేటరీ కంప్లయెన్స్ బర్డెన్ (ఆర్‌సిబి) కార్యక్రమం ప్రారంభించింది. దీనిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం, కేంద్ర పాలిత ప్రాంతాలు వ్యాపారాలు, పౌరులకు భారంగా మారిన 47,000 నిబంధనలను గుర్తించి 2025 నాటికి వాటిని రద్దు చేయడం ద్వారా ఆ భారాన్ని తొలగించాయి.*


**16,109** నిబంధనలు సరళీకరించారు.

కాలం చెల్లిపోయిన **1,500** చట్టాలను రద్దు చేశారు.

ఆర్‌సిబి+ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు అమలు పరుస్తున్న 23 చట్టాల పరిధిలో గుర్తించిన 6,262 నిబంధనల్లో 4,846 నిబంధనలను తొలగించడం జరిగింది.

**4,623** నిబంధనలను నేరపూరిత చర్యల జాబితా నుంచి తొలగించారు.

**4,270** అనవసర, డూప్లికేట్ నిబంధనలు తొలగించారు.




**22,287** నిబంధనలు డిజిటైజ్ చేశారు.

జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) చట్టం, 2023తో సంస్కరణల ప్రక్రియ ప్రారంభమైంది. దీనిలో భాగంగా 42 కేంద్రీయ చట్టాలను సవరించారు.

**183** నిబంధనలను నేరపూరిత చర్యల జాబితా నుంచి తొలగించారు. నేరపూరిత చర్యలకు జైలు శిక్ష స్థానంలో జరిమానాలు, ఇతర పాలనాపరమైన చర్యలను ప్రవేశపెట్టారు.



## జన్ విశ్వాస్ చట్టం ద్వారా సులభతర వాణిజ్యం


జన్ విశ్వాస్ చట్టం (నిబంధనల సవరణ) బిల్లు, 2026 ద్వారా 23 మంత్రిత్వ శాఖలకు చెందిన 79 కేంద్ర చట్టాల్లోని

**784** నిబంధనలను సవరించారు.



- **317** నిబంధనల ఉల్లంఘనలపై ఫైన్స్ స్థానంలో సివిల్ పెనాల్టీలు ప్రవేశపెట్టారు.
- **158** నిబంధనల ఉల్లంఘనలపై ఫైన్లను పూర్తిగా తొలగించారు.
- **113** నిబంధనల విషయంలో జైలుశిక్ష, ఫైన్లు రెండూ పూర్తిగా తొలగించారు. సివిల్ పెనాల్టీలు ప్రవేశపెట్టారు.
- **57** నిబంధనల విషయంలో జైలు శిక్ష, ఫైన్లు పూర్తిగా తొలగించారు.
- **63** నిబంధనల విషయంలో తొలి నేరంగా పరిగణించిన చర్యలకు హెచ్చరికలు/నోటీసుల విధానం ప్రవేశపెట్టారు.
- **17** నిబంధనల విషయంలో జైలు శిక్ష కాలాన్ని తగ్గించారు. 29 నిబంధనల విషయంలో జైలు శిక్షను పూర్తిగా తొలగించారు.
- **17** నిబంధనల విషయంలో పరస్పర అంగీకారం ద్వారా కేసుల పరిష్కార (కాంపౌండింగ్) విధానం ప్రవేశపెట్టారు.
- **9** ఇతర నిబంధనల విషయంలో జైలు శిక్ష స్థానంలో సివిల్ పెనాల్టీలను ప్రవేశపెట్టారు. జైలు శిక్ష స్వభావాన్ని హేతుబద్ధీకరించారు. నేరాల స్వభావాన్ని తగ్గించారు.

### ప్రపంచ బ్యాంక్ "సులభతర వాణిజ్యం ర్యాంకింగ్ 2020"




ఎమ్ఎస్ఎమ్ఇ నిర్వచనాన్ని సవరించారు. ఎమ్ఎస్ఎమ్ఇ రుణాలను వెలుపలి బెంచ్ మార్క్ లతో అనుసంధానం చేశారు. ఇప్పుడు సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు రూ.10 లక్షల వరకు హామీ రహిత రుణాలు అందించే ఏర్పాటు చేశారు. ఎమ్ఎస్ఎమ్ఇలకు రూ.5 కోట్ల వరకు వర్కింగ్ క్యాపిటల్ కోసం రుణ పరిమితిని వాటి వార్షిక టర్నోవర్ లో కనీసం 20 శాతంగా నిర్ణయించారు.



> **గత దశాబ్ది కాలంలో భారతదేశం పాలనా సంస్కృతిలో పరివర్తిత మార్పును సాధించింది. సకాలంలో నిర్ణయాలు తీసుకుని, సమర్థవంతమైన సమన్వయం ఏర్పడి, జవాబుదారీతనం నిర్ధారణ అయినట్లయితే ప్రభుత్వ కార్యకలాపాల్లో వేగం సహజంగానే పెరుగుతుంది. పౌరుల జీవితాలపై దాని ప్రభావం స్పష్టంగానే కనిపిస్తుంది.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

# జీవన సౌలభ్యం

## విప్లవాత్మక పరివర్తన

*"జీవన సౌలభ్యం" అంటే ప్రతీ ఒక్కరూ ఎలాంటి అసౌకర్యం లేకుండా జీవితం గడపగలిగే స్థితి. అది ప్రతీ ఒక్కరి హక్కు. "కేవలం సంపన్నులే కాదు" గ్రామీణులు, పేదలు, గిరిజన సమాజం, మధ్యతరగతి అందరికీ 'జీవన సౌలభ్యం' కల్పించాలనేది "నవ భారత" నాయకత్వం నిబద్ధత. గత 12 సంవత్సరాలుగా దేశ ప్రజల కలలు సాకారం చేసే ప్రయత్నం ఒక్కటే కాకుండా పేదరికం నుండి మధ్యతరగతి స్థాయికి ఎదగడానికి, ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచడానికి రూపొందించిన కార్యక్రమాల అమలు "సంతృప్త స్థాయి"కి చేర్చేందుకు అమిత వేగంగా కృషి చేస్తోంది. ఫలితంగా "జీవన సౌలభ్యం" అనేది కేవలం ఒక పదం మాత్రమే కాదు... మార్గదర్శక మంత్రంగా మారింది.*

- కొత్త తరం జిఎస్‌టి సంస్కరణలు పన్నుల సరళీకరణ, పౌరులపై పన్నుల భారం తగ్గింపు, సులభతర వాణిజ్యం మెరుగుదల దిశగా ఒక నిర్ణయాత్మక అడుగు.
- జీవన సౌలభ్యం కల్పించే కృషిలో భాగంగా ప్రభుత్వం ఢిల్లీ-ఎన్‌సిఆర్ ప్రాంతం సహా దేశవ్యాప్తంగా హైవేలు, రైల్వేలు, పోర్టులు, హైస్పీడ్ వైమానిక అనుసంధానతను విశేషంగా విస్తరింపచేసింది.
- "జీవన సౌలభ్య సూచీ 2025"లో పూణే, నవీ ముంబై, గ్రేటర్ ముంబై, తిరుపతి, చండీగఢ్ మొదటి 5 స్థానాలు సాధించాయి.
- ఆదాయపు పన్ను చట్టం 1961ని సమగ్రస్థాయిలో పునర్నిర్మించడం ద్వారా ప్రభుత్వం నూతన ఆదాయపు పన్ను చట్టం 2025ని అమలులోకి తెచ్చింది. పన్ను చట్టాలను సరళీకరించి, ప్రక్షాళన చేయడం ద్వారా అది మరింత పారదర్శకంగా, అందరికీ అందుబాటులో ఉండేదిగా మారింది.
- పర్యాటకులకు ప్రయాణాలు మరింత సుఖవంతంగా, సౌలభ్యంగా ఉండేలా చేసేందుకు ప్రభుత్వం టోల్‌ఫ్రీ నంబర్లు 1800111363, 1363లను ప్రారంభించింది. ఈ ప్రత్యేక ప్రత్యేక హెల్ప్ లైన్లు 24 గంటలూ పని చేస్తాయి. 10 అంతర్జాతీయ భాషలు సహా 12 భాషల్లో అవి పని చేస్తాయి.
- కార్మిక సంక్షేమాన్ని ప్రోత్సహించి, కార్మికుల జీవితాలు సరళతరం చేసే కృషిలో భాగంగా గతంలోని కార్మిక చట్టాల స్థానంలో 4 లేబర్ కోడ్స్ ను అమలులోకి తెచ్చింది.

2026 మే 13 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో అదనంగా

**12.61 కోట్ల**



గృహాలకు కుళాయి కనెక్షన్లు అందించారు. తద్వారా ప్రస్తుతం 15.85 కోట్ల గృహాలకు ఇంటిలోనే మంచినీటి వసతి అందుబాటులోకి వచ్చింది.



**58.18**

కోట్ల జన్‌ధన్ ఖాతాలు ప్రారంభమయ్యాయి. తద్వారా బ్యాంకింగ్ సేవల సౌలభ్యం పెరిగింది. ప్రభుత్వ సబ్సిడీ ప్రయోజనాలు సామాన్య పౌరులకు చేరుతున్నాయి.

**డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు వయో వృద్ధుల జీవితాన్ని సులభతరం చేశాయి. 2025 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 తేదీల మధ్య కాలంలో 1.90 డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను ఇంటికే అందచేశారు.**


నూతన పన్ను విధానం కింద

**₹12** లక్షల వరకు వార్షికాదాయానికి ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు.




వేతన జీవులైన పన్ను చెల్లింపుదారులకు

**₹75,000**




ఐటిఆర్‌లు దాఖలు చేసిన పన్ను చెల్లింపుదారులు

**2025-26 సంవత్సరంలో యుపిఐ ద్వారా ₹314 లక్షల కోట్లకు పైబడిన లావాదేవీలను ప్రాసెస్ చేశారు. అంటే గత 10 సంవత్సరాల కాలంలో ఈ లావాదేవీల్లో 12,000 రెట్ల వృద్ధి నమోదయింది.**




**ప్రపంచ వాటా: ప్రపంచ స్థాయిలో యుపిఐ ద్వారా జరుగుతున్న తక్షణ చెల్లింపుల్లో (రియల్ టైమ్) భారత్ యుపిఐ వాటా 49%**

**700 బ్యాంకులు నెట్ వర్క్‌లో చేరాయి. నేడు యుపిఐ వినియోగదారుల సంఖ్య సుమారు 54 కోట్లకు చేరింది.**

ముఖపత్ర కథనం 12 సంవత్సరాల వికాస యాత్ర

> జీవన సౌలభ్యం ప్రతీ ఒక్క పౌరుని హక్కు. అనుదినం దేశ పౌరులకు "జీవన సౌలభ్యం", "జీవన నాణ్యత" మెరుగుపడేలా చూడటం మన పాలనలో ప్రధానాంశం కావాలి. అదే మా లక్ష్యం. భారతదేశంలో జీవించేందుకు ఇది ఉత్తమ సమయం అని నేను పూర్తి నమ్మకంతో చెబుతున్నాను. నేటి భారతదేశంలో వ్యాపారాల నిర్వహణ తేలికైంది. ప్రజల జీవితాలు కూడా సరళం అవుతున్నాయి.

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*



## జీవనాన్ని సరళతరం చేసిన సదుపాయాలు



**1.15** కోట్ల మంది ప్రజలు రోజువారీ మెట్రో సేవలు


26 నగరాల్లో **1155** కిలో మీటర్ల నిడివితో మెట్రో నెట్ వర్క్ విస్తరించింది.

స్వచ్ఛ భారత్ కార్యక్రమం లో భాగంగా 12 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం జరిగింది.

- పిఎం ఆవాస్ యోజన పథకంలో భాగంగా 4 కోట్ల ఆవాస గృహాల పంపిణీ జరిగింది. తద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అన్ని వాతావరణ పరిస్థితులను తట్టుకోగల గృహాలు అందుబాటులోకి వచ్చాయి.
- ఉజ్వల యోజన కింద 10.56 కోట్ల గ్యాస్ కనెక్షన్లు అందించారు. దీని వల్ల పొగ ద్వారా ఏర్పడే అనారోగ్యాల నివారణ సాధ్యమైంది. గతంలో వంటచెరకు సేకరణకు లేదా ఆవు పేడతో పిడకలు తయారుచేసేందుకు పట్టే సమయం ఆదా అయింది.
- విమానాశ్రయాల్లో "డిజి యాత్ర" ప్రయోజనాలు 9.3 కోట్ల మంది ప్రయాణికులు ఇప్పటికే ఉపయోగించుకున్నారు. 38 విమానాశ్రయాల్లో ఇప్పుడు ఈ సదుపాయం అందుబాటులో ఉంది.
- ప్రస్తుతం (2025 డిసెంబర్ నాటికి) దేశవ్యాప్తంగా 5,87,000 కామన్ సర్వీస్ కేంద్రాలు (సిఎస్‌సి) వివిధ రకాల పౌర సేవలు అందిస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా 800 విభిన్న రకాల సేవలు అందుబాటులో ఉన్నాయి.
- 2025 డిసెంబర్ నాటికి దేశంలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 102.86 కోట్లకు చేరింది. 2014 సంవత్సరం నాటికి ఇంటర్నెట్ అందుబాటులో ఉన్న పౌరుల సంఖ్య కేవలం 25 కోట్లు. అంటే ఇంటర్నెట్ వినియోగంలో 300% వృద్ధి నమోదయింది. ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్యలో నేడు భారతదేశం ప్రపంచంలో మొదటి 3 దేశాల్లో ఒకటిగా ఉంది.
- వైర్‌లెస్ చందాదారుల సగటు డేటా వినియోగం నెలకి 25 జిబికి చేరింది. అధిక ఆదాయ దేశాల్లో ఇది 17.9 జిబి మాత్రమే ఉంది. ఒక జిబి డేటా వ్యయం 2014 సంవత్సరంలో రూ.308 ఉండగా ఇప్పుడది కేవలం రూ. 7.87. డేటా ధరలు తక్కువ ధరకే అందుబాటులోకి రావడం వల్ల డిజిటల్ సేవలు విస్తరించి ప్రజల జీవనం మరింత సులభతరం అయింది.

**1.64** కోట్ల మంది కన్నా ఎక్కువ మంది ప్రయాణికులు ఉడాన్ పథకం కింద సేవలు అందుకున్నారు.

**665** రూట్లు 95 విమానాశ్రయాలు, హెలీపోర్టులు, వాటర్ ఏరోడ్రోమ్‌లను కలుపుతున్నాయి.



విమానాశ్రయాల సంఖ్య



# అష్టలక్ష్మి: నవభారతంలో శాంతి, సుసంపన్నతల శక్తి కేంద్రం

*అష్టలక్ష్ములుగా పేరొందిన ఎనిమిది ఈశాన్య రాష్ట్రాల్లో నేడు ఆత్మవిశ్వాసం పరవళ్లు తొక్కుతోంది. ఆ రాష్ట్రాలన్నీ సరికొత్త మార్గంలో ప్రయాణం సాగిస్తూ జాతి అభివృద్ధి యానాన్ని ముందుండి నడిపించేందుకు సిద్ధంగా ఉన్నాయి. 5 కోట్లకు పైబడిన జనాభాతో ఒకప్పుడు దౌర్జన్యకాండ, నిరంతర స్తంభనలకు మారుపేరుగా అట్టుడికిపోయిన ఆ ప్రాంతం నేడు ప్రగతి బాట పట్టింది. సర్వసమగ్ర అభివృద్ధిని చవిచూస్తోంది. గత 12 సంవత్సరాలుగా చోటుచేసుకున్న అభివృద్ధి ఈశాన్య ప్రాంతం ఇక ఏ మాత్రం సరిహద్దు ప్రాంతం కాదని; భద్రత, సుసంపన్నతల ముఖద్వారమని నిరూపించింది. ఆ ప్రాంతం అటు ఢిల్లీకి గాని, ఇటు ప్రజల హృదయాలకు గాని దూరం కానే కాదు.*

## ఈశాన్య ప్రాంతంపై ప్రత్యేక దృష్టి; ఢిల్లీతో పెరిగిన అనుసంధానత

- గత 12 సంవత్సరాల కాలంలో కేంద్రంలోని ప్రభుత్వం ఈశాన్య భారతంతో ప్రత్యక్ష అనుబంధాన్ని మరింత పటిష్ఠం చేసింది. ప్రధానమంత్రి, ఆయన కేబినెట్ సహచరులు, కేంద్రంలోని సీనియర్ అధికారులు నిరంతరం ఈశాన్య రాష్ట్రాలను సందర్శిస్తున్నారు.
- ప్రతీ 15 రోజులకు ఒక కేంద్ర మంత్రి ఏదో ఒక ఈశాన్య రాష్ట్రాన్ని తప్పనిసరిగా సందర్శించాలని ప్రభుత్వం ఆదేశించింది.
- 2015 జనవరి నుంచి 2025 డిసెంబర్ మధ్య కాలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా 83 పర్యాయాలు ఈశాన్య రాష్ట్రాలను సందర్శించగా పలువురు కేంద్ర మంత్రులు 880 విడతలు సందర్శించారు.



## 10% బడ్జెట్ సహాయం

ఈశాన్య రాష్ట్రాలకు కేటాయింపులు పెంచే లక్ష్యంలో భాగంగా 55 మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ శాఖలు తమ తమ బడ్జెట్లలో 10% ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి కేటాయించాయి. ఈ నిరంతర ప్రయత్నాల ఫలితంగా ఈశాన్య ప్రాంతం వేగవంతమైన అభివృద్ధిని చవి చూస్తోంది.




### బడ్జెట్ వ్యయాల చారిత్రక పెంపు

2014–15: ₹24,819 కోట్లు

2025–26: ₹1,00,271 కోట్లు



*గత 12 సంవత్సరాల కాలంలో ఈశాన్య ప్రాంతం విశేషమైన ఆర్థిక వనరులు అందుకుంది.*

**మొత్తం బడ్జెట్ కేటాయింపు**

**6.97**

లక్షల కోట్ల రూపాయలు

**వాస్తవ వ్యయం**

**7.12**

లక్షల కోట్ల రూపాయలు





## ఈశాన్య ప్రాంతంలో నిరంతర అభివృద్ధి పనులు

**ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎంఓడిఎన్ఇఆర్) నిర్వహణలోని పథకంలో భాగంగా**

**ఈశాన్య ప్రాంతానికి**

**₹3,735**

**కోట్ల విలువ గల ప్రాజెక్టులు మంజూరయ్యాయి.**

**వాటి మొత్తం అంచనా వ్యయం**

**₹49,907**

**కోట్లు**

## అభివృద్ధి ప్రాజెక్టులపై భారీ పెట్టుబడులు, పెరిగిన కనెక్టివిటీ...

- బోగీబీల్ వంతెన: 2018 సంవత్సరంలో ప్రారంభం (16 సంవత్సరాల క్రితం ప్రకటించిన ప్రాజెక్టు).
- గత 12 సంవత్సరాల కాలంలో 8 కొత్త విమానాశ్రయాల నిర్మాణం జరిగింది. దీంతో ఈశాన్యంలో 2014వ సంవత్సరంలో అందుబాటులో ఉన్న విమానాశ్రయాలు 9 కాగా 2026 నాటికి 17కి పెరిగాయి.
- 2014వ సంవత్సరం నాటికి ఈశాన్య ప్రాంతంలో జాతీయ రహదారుల నిడివి 10,905 కిలోమీటర్లు కాగా 2025 ఏప్రిల్ 1వ తేదీ నాటికి అది 16,207 కిలోమీటర్లకు పెరిగింది. 3,634 కిలో మీటర్ల నిడివి గల 177 రోడ్డు ప్రాజెక్టులు ప్రస్తుతం వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. వాటి ఉమ్మడి వ్యయం రూ. 87,000 కోట్ల పై మాటే.
- ఎన్ఇఎస్ఐడిఎస్ పథకంలో భాగంగా 72 ప్రాజెక్టులు పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టులలో 997.55 కిలోమీటర్ల నిడివి గల రోడ్ల నిర్మాణం జరిగింది. ప్రస్తుతం 911 ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి.



### ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన

**89,503**
కిలో మీటర్ల నిడివి గల రోడ్లు (17,666 కిలో మీటర్ల జిల్లా రోడ్లు సహా); 2,396 వంతెనలు మంజూరయ్యాయి.

**81,448**
కిలో మీటర్ల నిడివి గల రోడ్లు (16,547 కిలో మీటర్ల జిల్లా రోడ్లు సహా); 2,126 వంతెనలు పూర్తయ్యాయి.

**₹ 53,353.49**
కోట్లు ఖర్చు చేశారు

> ఈశాన్య ప్రాంతం భారతదేశంలో కీలకమైన అంతర్భాగం మాత్రమే కాదు; అది ''అష్టలక్ష్మి''లకు (సంపద ఇచ్చే ఎనిమిది మంది దేవతామూర్తులు) చిహ్నం. ఈ కారణంగానే మేం ''యాక్ట్ ఈస్ట్'' విధానంపై కృషిని కొనసాగించడమే కాదు... ఈశాన్య భారతం విషయంలో ''యాక్ట్ ఫాస్ట్'' విధాన సంకల్పం కూడా చేపట్టాం.
>
> *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

### స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా...

**2022**
సంవత్సరంలో తొలి గూడ్స్ రైలు మణిపూర్ చేరింది.

**2023**
సంవత్సరంలో తొలి గూడ్స్ రైలు మేఘాలయ చేరింది.

**2025**
సంవత్సరంలో తొలి రైలు మిజోరాం చేరింది.






ముఖపత్ర కథనం
12 సంవత్సరాల
వికాస యాత్ర

# దేశమే ప్రథమం

## సాధికార, సుసంపన్న, సురక్షిత భారత్

राष्ट्र रक्षा समं पुण्यं, राष्ट्ररक्षासमं व्रतम्
राष्ट्र रक्षा समं यज्ञो, दृष्टो नैव च नैव च


*'ఒక దేశాన్ని రక్షించుకోవడాన్ని మించిన విలువ, ప్రతిజ్ఞ, త్యాగం మరొకటి ఉండదని' దీని భావం. ఏడు పొరుగు దేశాలతో 15,000 కిలో మీటర్ల కన్నా ఎక్కువ భూ సరిహద్దు; 7,500 కిలో మీటర్లకు పైబడిన సాగర సరిహద్దులు కలిగి ఉన్న భారత్ "దేశం ప్రథమం" సిద్ధాంతం మార్గదర్శకమైన విదేశాంగ విధానం అనుసరిస్తోంది. సమాంతరంగా రక్షణ రంగంలో స్వయం-సమృద్ధి సాధన బాటలో పయనిస్తోంది. "ఉగ్రవాదాన్ని ఏ మాత్రం సహించేది లేదు" (జీరో టాలరెన్స్) అని సంకల్పం చేసుకోవడంతో పాటు దాన్ని తుచ తప్పకుండా అమలు పరిచేందుకు కట్టుబడి ఉంది. పుల్వామాలో సిఆర్‌పిఎఫ్ దళాల వాహన శ్రేణి మీద, ఉరిలోని సైనిక శిబిరం మీద ఉగ్రవాదులు దాడులు చేసిన సమయంలో ఈ చెక్కు చెదరని సంకల్పాన్ని ప్రపంచం యావత్తు వీక్షించింది. గత ఏడాది అంటే 2025 మే 6, 7 తేదీల మధ్య రాత్రిలో నిర్వహించిన "ఆపరేషన్ సిందూర్" ద్వారా భారతదేశం ఎవరితోనూ యుద్ధం కోరుకోదు, అదే సమయంలో ఉగ్రవాదాన్ని ఎలాంటి పరిస్థితుల్లో అయినా ఉపేక్షించేది లేదన్న స్పష్టమైన సందేశం ప్రపంచానికి పంపింది. గౌతమ బుద్ధుని జన్మభూమి అయిన భారతదేశం యుద్ధాన్ని ఎన్నడూ విశ్వసించదు... బుద్ధుని బోధనలనే అంటే శాంతినే నమ్ముతుందన్న సందేశం నిరంతరం అందిస్తూనే ఉంది. ప్రపంచంలోని ఏ దేశానికైనా శక్తిమంతమైన సైనిక శక్తి అవసరమే. కానీ, వాస్తవమైన ప్రపంచ శక్తిగా మారేందుకు యుద్ధం లేదా సైనిక బలం ఏ మాత్రం అర్హతలు కాదు. గత 12 సంవత్సరాల కాలంలో యోగాను ప్రపంచవ్యాప్తం చేయడం, అంతర్జాతీయ శక్తిగా గుర్తింపు తెచ్చుకోవడం; సంక్షోభ సమయాల్లో తన పౌరులకు, ప్రపంచ దేశాల పౌరులకు మద్దతు ఇచ్చే ఆశాజ్యోతిగా నిలబడటం; కోవిడ్-19 వంటి ప్రపంచ మహమ్మారిని ఒక అవకాశంగా మలుచుకుని ప్రపంచానికి చక్కని ఉదాహరణగా నిలవడం; రక్షణ రంగంలో స్వయం-సమృద్ధి విప్లవం సృష్టించడం వంటి చర్యల ద్వారా తిరుగులేని సాఫ్ట్ పవర్‌గా భారతదేశం ఎప్పటికప్పుడు నిలకడగా కొత్త గుర్తింపును సాధిస్తూనే ఉంది.*


## అభివృద్ధి, విశ్వాసం, స్వావలంబన దిశగా నూతన ప్రస్థానం


*నేడు భారతదేశం స్వయం-సమృద్ధి, ఆవిష్కరణ, సమ్మిళిత వృద్ధిలో నూతన శిఖరాలు అధిరోహిస్తోంది. డిజిటల్ విప్లవం, మౌలిక వసతుల అభివృద్ధి, మహిళా సాధికారత, యువ నాయకత్వం వంటివి భారతదేశానికి ప్రపంచ యవనికపై బలమైన స్థానాన్ని కల్పించాయి. "సాధికార భారత్" ఇక ఏ మాత్రం స్వప్నం కాదు, సంఘటిత ప్రయత్నాలకు, కోట్లాది మంది భారతీయుల సంకల్పాలకు సజీవ నిదర్శనం. అభివృద్ధి, విశ్వాసంలో కొత్త కథనాలు రచిస్తోంది.*


### సాధికార భారత్ కీలకాంశాలు

- 2018 నుంచి భారతదేశం ప్రపంచలో రెండో పెద్ద ఉక్కు ఉత్పత్తిదారుగా నిలిచింది. 2014 సంవత్సరం నాటికి ప్రపంచ ఉక్కు ఉత్పత్తిలో భారతదేశం వాటా 5.2% ఉండగా 2024 నాటికి 7.9 శాతానికి పెరిగింది.
- "ప్రపంచ ఫార్మసీ": నేడు భారతదేశం పరిమాణం పరంగా ప్రపంచంలో మూడవ, విలువ పరంగా 11వ పెద్ద ఫార్మా ఉత్పత్తిదారుగా ఉంది. 2024-25 సంవత్సరంలోఈ రంగం రూ. 4.72 లక్షల కోట్ల వార్షిక టర్నోవర్ సాధించింది.
- రక్షణ పరికరాల్లో సుమారు 65% ఇప్పుడు దేశంలోనే ఉత్పత్తి అవుతున్నాయి. గతంలో 65-70% దిగుమతి చేసుకోవలసి వచ్చేది.
- నేడు భారతదేశం ప్రపంచానికి ఐదింట ఒక వంతు జనరిక్ ఔషధాలు సరఫరా చేస్తోంది. యునిసెఫ్‌కి అవసరం అయిన వ్యాక్సిన్లలో సగానికి పైగా అందిస్తోంది.
- "శక్తి" మెడికల్ టూరిజం, అధిక నాణ్యత గల ఔషధాల ఎగుమతి వంటి చర్యల ద్వారా భారత్ 300 బిలియన్ (30,000 కోట్లు) డాలర్ల బయోఫార్మా సూపర్ పవర్‌గా అవతరించేందుకు సిద్ధంగా ఉంది.
- గత కొద్ది సంవత్సరాలుగా భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల (ఎఫ్‌టిఏ) పరిధిని గణనీయంగా విస్తరించింది. నేడు 38 దేశాలతో 9 ఒప్పందాలపై సంతకాలు చేసింది.
- చరిత్రలో తొలిసారిగా "స్పేస్ సిస్టమ్స్, ఆపరేషన్స్" పై ఐఎస్ఓ ఇంటర్నేషనల్ సబ్ కమిటీ సమావేశాలకు భారత్ ఆతిథ్యం ఇచ్చింది.




**నేడు భారత్ ప్రపంచంలో రెండో పెద్ద రోడ్ నెట్‌వర్క్ గల దేశం**

జాతీయ రహదారుల నెట్‌వర్క్ విస్తరణ

మార్చి 2014 — 91,287 కిమీ

ఫిబ్రవరి 2026 — 1,46,572 కిమీ

### అంతరిక్ష రంగంలో భారత్

**రిజిస్టర్డ్ స్టార్టప్‌లు**

2014: 1 → నేడు: 400 పైబడి

**విదేశీ ఉపగ్రహాలు**

ఇస్రో ఇంతవరకు ప్రయోగించిన 434 ఉపగ్రహాల్లో 399 ఉపగ్రహాలను 2014 నుంచి ప్రయోగించారు. ఈ ప్రయోగాలు భారతదేశానికి సుమారు 32.3 కోట్ల యూరోలు, 23.3 కోట్ల అమెరికన్ డాలర్ల ఆదాయం ఆర్జించి పెట్టాయి.

భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ సుమారు 840 కోట్ల డాలర్ల విలువ సాధించింది.



### అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ


ప్రపంచ బ్యాంకు అంచనా: 2026-27 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ సుమారు 6.6% వృద్ధిరేటు నమోదు చేస్తుందని అంచనా.

వరల్డ్ ఎకనామిక్ ఔట్ లుక్ 2026 ప్రకారం భారతదేశం 6.5% వృద్ధిని సాధించవచ్చు. ఇదే కాలంలో సంపన్న దేశాల వృద్ధి 1.8%, వర్ధమాన దేశాల వృద్ధి 3.9%, మొత్తం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధి 3.1% ఉండవచ్చు

ముఖపత్ర కథనం 12 సంవత్సరాల వికాస యాత్ర

## భారత్: ఎలక్ట్రానిక్స్ తయారీలో ప్రపంచ శక్తి

(అంకెలు లక్షల కోట్ల రూపాయల్లో)




## సాధికార భారత్ గుర్తింపు

**ఏఐలో సాధికార భారత్**

ఇంపాక్ట్ ఏఐ సదస్సు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ఏఐ టెక్నాలజీ ఉపయోగించి విభిన్న సామర్థ్యాలు గల వారి కోసం సమాంతరంగా సంకేత భాషలో తర్జుమా చేశారు.

**సాహసోపేత నిర్ణయాలకు సాధికార భారత్**

కశ్మీర్‌లో "ఒక రాజ్యాంగం, ఒకే చట్టం" సిద్ధాంతం అమలుకు పెద్ద అవరోధంగా నిలిచిన రాజ్యాంగంలోని 370వ అధికరణాన్ని రద్దు చేశారు. ఫలితంగా దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అమలులో ఉన్న చట్టాలన్నీ ఇప్పుడు కశ్మీర్‌లో కూడా అమలు జరుగుతున్నాయి.

**మహిళా నాయకత్వంతో సాధికార భారత్**

లోక్ సభ, రాష్ట్రాల శాసన సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లులో మూడు దశాబ్దాల ప్రతిష్టంభనను ఛేదిస్తూ 'నారీ శక్తి వందన్ అధినియమ్'ను నోటిఫై చేశారు. 1996 నుంచి పలు ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ ఎట్టకేలకు నారీ శక్తి వందన్ అధినియమ్ 2023ని నూతన పార్లమెంటు భవనంలో ఆమోదించారు.



**అంతరిక్షంలో సాధికార భారత్**

భారతదేశం ఇప్పుడు చంద్రమండల దక్షిణ ధ్రువానికి చేరింది. ఇంతవరకు ప్రపంచంలోని ఏ ఒక్క దేశం చేరేందుకు చేయని సాహసం ఇది.

**వలసవాద వారసత్వ నిర్మూలన**

"పంచామృత్" పేరిట ఇచ్చిన పిలుపునకు అనుగుణంగా దేశంలో వలసపాలన కాలం నాటి చిహ్నాలన్నింటినీ చెరిపివేస్తున్నారు. మన వారసత్వ సంపదకు గర్వకారణంగా నిలిచేలా కర్తవ్య పథ్‌లో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అలాగే నౌకాదళ చిహ్నాన్ని రీడిజైన్ చేయడం; స్వాతంత్ర్య దినోత్సవ, గణతంత్ర దినోత్సవ వేడుకల సమయంలో దేశీయ అస్త్ర సంపదను ఉపయోగించి 21 శతఘ్నుల వందనం ప్రవేశపెట్టడం ఈ కట్టుబాటుకు ఉదాహరణలు.

## విపత్తు ప్రమాద నివారణ కార్యక్రమాలు

- ఆపరేషన్ మైత్రి (నేపాల్, 2015)
- ఆపరేషన్ దేవీ శక్తి (అఫ్గానిస్తాన్, 2021)


## "మిషన్ సాగర్"లో భాగంగా నౌకాదళం అందించిన మానవతాపూర్వక సహాయం

- ఆపరేషన్ సముద్ర సేతు (2020)
- ఆపరేషన్ గంగ (ఉక్రెయిన్, 2022)
- ఆపరేషన్ దోస్త్ (తుర్కియే-సిరియా, 2023)
- ఆపరేషన్ కావేరి (సూడాన్, ఏప్రిల్ 2023)
- ఆపరేషన్ బ్రహ్మ (మయన్మార్, 2025)
- ఆపరేషన్ సాగర్ బంధు (2025)



"దేశానికి ఎదురయ్యే ముప్పులను నిర్ణయాత్మకంగా తిప్పి కొట్టడానికి; అధికారం, ఆత్మగౌరవాలను స్వయం-సమృద్ధికి పునాదులుగా వేయడానికి; 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తయారుచేయడానికి వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి, దేశీయ సామర్థ్యాలు అత్యంత కీలకం.

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*



# ఆపరేషన్ సిందూర్...

### తొమ్మిది ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం

లష్కర్-ఎ-తాయిబా, జైష్-ఎ-మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద సంస్థల బలమైన స్థావరాలను లక్ష్యంగా చేసుకుని నిర్వహించిన దాడుల్లో పాకిస్తాన్, పాక్ ఆక్రమిత జమ్ము-కశ్మీర్ (పిఓజెకె) ప్రాంతాల్లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలు విజయవంతంగా ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతులయ్యారు.

### లక్ష్యనిర్దేశిత సీమాంతర దాడులు

పంజాబ్ రాష్ట్రం, బహవల్‌పూర్ వంటి పాకిస్తాన్‌లో అంతర్భాగంగా ఉన్న ప్రదేశాల్లోకి చొచ్చుకుపోయి దాడులు నిర్వహించడం ద్వారా పోరాట నియమాలను భారత్ పునర్నిర్వచించింది. ఈ ప్రాంతాలు ఒకప్పుడు అమెరికన్ డ్రోన్లకు కూడా నిషిద్ధ ప్రాంతాలుగా ఉండేవి.

### సరికొత్త వ్యూహాత్మక రెడ్‌లైన్

ఆపరేషన్ సిందూర్ సరికొత్త రెడ్ లైన్‌ను గీసింది. ఉగ్రవాదం ప్రభుత్వ విధానంలో భాగం అయినట్లయితే దానికి ప్రత్యక్ష, శక్తిమంతమైన ప్రతిఘటన తప్పదని తేల్చి చెప్పింది.

### భారత గగనతల రక్షణ ఆధిపత్య ప్రదర్శన

దేశీయంగా తయారైన ఆకాశ్ తీర్ వ్యవస్థ సహా బహుళ అంచెల భారత గగనతల రక్షణ వ్యవస్థ వందలాది డ్రోన్లు, క్షిపణులను కూల్చివేసింది. ఆధునిక రక్షణ వ్యవస్థల ఎగుమతిలో పెరుగుతున్న భారత సామర్థ్యాలను ఇది నిరూపించింది.

### పాకిస్తాన్ సైనిక స్థావరాలపై సైనిక దాడులు

మే 9-10 తేదీల మధ్య రాత్రి వేళ ఒకే ఒక్క సైనిక చర్య ద్వారా అణ్వాయుధ దేశం అయిన పాకిస్తాన్ లోని 11 వైమానిక స్థావరాలపై దాడులు నిర్వహించిన తొలి దేశంగా భారత్ గుర్తింపు సాధించింది. ఈ దాడిలో పాకిస్తాన్ వైమానిక దళానికి చెందిన 20% మౌలిక వసతులు ధ్వంసం అయ్యాయి.

### ప్రపంచానికి సందేశం పంపిన భారత్

తన ప్రజలను రక్షించుకునే విషయంలో ఏ ఒక్కరి అనుమతి తీసుకోవలసిన అవసరం లేదని భారతదేశం ప్రపంచానికి చాటి చెప్పింది. ఉగ్రవాదులు, వారిని నడిపించే నాయకులు ఎక్కడా దాక్కోలేరని; పాకిస్తాన్ ప్రతీకార దాడులు నిర్వహించినట్లయితే వాటిని తిప్పి కొట్టడానికి భారతదేశం సిద్ధంగా ఉందని కూడా బలమైన సందేశం ఇచ్చింది.




### ప్రపంచ విస్తృత మద్దతు

గతంలో సంఘర్షణలు ఏర్పడిన సమయంలో సంయమనం పాటించాలంటూ సందేశాలు పంపిన పలువురు ప్రపంచ నాయకులు ఆ ధోరణికి భిన్నంగా ఈ సారి భారతదేశానికి తమ మద్దతు తెలిపారు. ప్రపంచంలో భారతదేశానికి, దేశం వినిపించే వాదానికి మద్దతు పెరుగుతోందనేందుకు ఇది నిదర్శనం.

# ప్రపంచ యవనికపై వెలుగులీనుతున్న భారత్

*గత దశాబ్ది కాలంలో పిఎం నరేంద్ర మోదీ సారథ్యంలో భారత విదేశాంగ విధానం సాంప్రదాయిక హద్దులు దాటి విస్తరించడమే కాకుండా ప్రపంచ యవనికపై భారతదేశం పాత్రను పునర్నిర్వచించింది. నానాటికీ మారుతున్న ప్రపంచ ముఖచిత్రంలో, బహుముఖీన ప్రపంచ వ్యవస్థలో, పెరుగుతున్న భౌగోళిక/రాజకీయ సవాళ్ల నడుమన భారతదేశం సమతూకమైన, క్రియాశీల, వ్యూహాత్మక వైఖరి అనుసరించడం ద్వారా తన దౌత్యపరమైన గుర్తింపును పటిష్ఠం చేసుకుంది. ఇరుగు, పొరుగు దేశాలతో సంబంధాలకు ప్రాధాన్యత ఇస్తూనే ప్రపంచ శక్తులతో లోతైన భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకోవడంలోను; సమాంతరంగా ప్రపంచ శాంతి, సుస్థిరత, సహకారాలను పెంపొందించడం ద్వారా జాతీయ ప్రయోజనాలు పరిరక్షించుకోవడంలోను భారత విదేశాంగ విధానం కీలక పాత్ర పోషించింది.*

## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు

- ప్రపంచ వాణిజ్య వ్యవస్థ పయనిస్తున్న బాటను భారతదేశం పునర్నిర్వచించింది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల్లో (ఎఫ్‌టిఏ) నూతన శకానికి నాంది పలికింది.
- గత కొద్ది సంవత్సరాల కాలంలో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల పరిధిని విస్తరించింది. ఇప్పటి వరకు 38 దేశాలతో మొత్తం 9 ఎఫ్‌టిఏలు కుదుర్చుకుంది. 2021లో భారత్-మారిషస్ ఒప్పందంతో ఇది ప్రారంభమైంది.

## జి-20 అధ్యక్షత: "ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు" సిద్ధాంతానికి పట్టం

- 2022 డిసెంబర్ 1వ తేదీ నుంచి 2023 నవంబర్ 30వ తేదీ వరకు జి-20 దేశాలకు భారతదేశం నాయకత్వం వహించిన సమయంలో ప్రపంచ దౌత్యంలో విశిష్టమైన నూతన అధ్యాయం ప్రారంభమైంది.
- న్యూఢిల్లీలోని భారత మండపంలో 2023 సెప్టెంబర్ 9, 10 తేదీల్లో జరిగిన జి-20 దేశాల నాయకుల 18వ శిఖరాగ్ర సమావేశంలో 20 సభ్య దేశాలు, 9 ఆహ్వానిత దేశాలు, 14 అంతర్జాతీయ సంస్థలు పాల్గొన్నాయి.
- జి-20 అధ్యక్ష కాలంలో భారతదేశంలోని 60 నగరాల్లో 200లకు పైగా సమావేశాలు నిర్వహించింది.. వాటిలో 1,00,000 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు.




## వర్ధమాన దేశాలకు విశ్వసనీయ స్వరం

- గ్లాస్గోలో జరిగిన సిఓపి26, షర్మ్ ఎల్-షేక్ లో జరిగిన సిఓపి27 సదస్సుల్లో వర్ధమాన దేశాలకు విశ్వసనీయమైన స్వరంగా భారత్ అవతరించింది.

## వ్యాక్సిన్ మైత్రి






- కొవిడ్-19 సంక్షోభ కాలంలో భారత్ చేపట్టిన "వ్యాక్సిన్ మైత్రి" కార్యక్రమం భారతదేశం అనుసరిస్తున్న మానవతాపూర్వక దౌత్యానికి సాక్షిగా నిలిచింది.
- 2021 జనవరి నుంచి 99 దేశాలు, రెండు ఐక్య రాజ్య సమితి సంస్థలకు భారత్ 30.12 కోట్ల వ్యాక్సిన్ డోస్‌లు సరఫరా చేసింది.
- భారతదేశం అమిత వేగంగా అందించిన సమగ్ర సహాయం ప్రపంచ ఆరోగ్యంలో దేశాన్ని విశ్వసనీయ భాగస్వామిగా నిలిపింది. ప్రపంచ దక్షిణ ప్రాంతానికి కరుణతో కూడిన స్వరంగా మారింది.

**50 కు పైగా దేశాలకు బహుమతిగా 1.51 కోట్ల వ్యాక్సిన్ డోస్‌లు**

## అంతర్జాతీయ సోలార్ అలయెన్స్




- వాతావరణ మార్పుల సమస్యను దీటుగా ఎదుర్కొనేందుకు భారతదేశం ప్రతిపాదించిన ప్రధాన కూటమి అంతర్జాతీయ సోలార్ అలయెన్స్ ను (ఐఎస్ఏ) 2015 నవంబర్ 30వ తేదీన సిఓపి21 సదస్సు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఫ్రాంకోయిస్ హోలండ్ ప్రారంభించారు.

**120** సభ్య, సంతకాలు చేసిన దేశాలు గల ఐఎస్ఏ 2030 నాటికి సౌర ఇంధన రంగంలోకి లక్ష కోట్ల డాలర్ల పెట్టుబడులు సమీకరించడం లక్ష్యంగా నిర్దేశించుకుంది.

- గురుగ్రామ్ ప్రధాన కేంద్రంగా పని చేస్తున్న ఐఎస్ఏ భారతదేశం నుంచి కార్యకలాపాలు సాగిస్తున్న తొలి అంతర్జాతీయ అంతర్ ప్రభుత్వ సంస్థ.

## భారత్: సంక్షోభ సమయాల్లో నాయకత్వ పాత్ర



- 150 కు పైగా దేశాలకు భారత్ మానవతాపూర్వక, వైపరీత్య సహాయం అందించింది.
- 2021 జూలైలో విదేశాంగ మంత్రిత్వ శాఖ జాతీయ సంస్థలు, విదేశీ ప్రభుత్వాల మధ్య సమన్వయకర్తగా పని చేసేందుకు రాపిడ్ రెస్పాన్స్ సెల్ ఏర్పాటు చేసింది.

## ఇరుగు పొరుగులకు ప్రాధాన్యం

- భారతదేశం అనుసరిస్తున్న "నైబర్‌హుడ్ ఫస్ట్" (ఇరుగుపొరుగులకు ప్రాధాన్యం) విధానం ప్రాంతీయ సంబంధాల విషయంలో సాహసంతో కూడిన దార్శనిక వైఖరికి రూపం కల్పించింది.
- భూటాన్, నేపాల్, శ్రీలంక, మాల్దీవులు, మయన్మార్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ వంటి ఇరుగుపొరుగు దేశాలతో బలమైన భౌతిక, డిజిటల్, సాంస్కృతిక సంబంధాలు కలిగి ఉండేందుకు ఈ విధానం ప్రాధాన్యత ఇస్తోంది.

## కొత్త రాయబార కార్యాలయాలు, కాన్సులేట్‌లు



2014 నుంచి 2025 మధ్య కాలంలో ప్రపంచవ్యాప్తంగా భారతదేశం **40** కు పైగా కొత్త రాయబార కార్యాలయాలు, కాన్సులేట్లు ప్రారంభించింది.

నేడు వాటి సంఖ్య **220** కు చేరింది. ఈ విస్తరణతో ప్రపంచంలో భారతదేశ అస్తిత్వం, బంధం మరింత పటిష్ఠం అయింది.

## విదేశాల్లో ఉపాధి అవకాశాలు

- గత దశాబ్ది కాలంలో సౌదీ అరేబియా, ఫ్రాన్స్, యుఏఇ, జపాన్, యుకె, ఆస్ట్రేలియా, జర్మనీ సహా 18 కి పైగా దేశాలతో భారత్ మొబిలిటీ, మైగ్రేషన్ భాగస్వామ్యాలు కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యాల ఫలితంగా భారతీయ పౌరులకు విదేశాల్లో ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వచ్చాయి.





## సహాయ, తరలింపు చర్యలు

- గత 10-12 సంవత్సరాల కాలంలో భారతదేశ విదేశాంగ విధానం దౌత్యం, చర్చలకే పరిమితం కాలేదు. విదేశాల్లో నివశిస్తున్న లేదా విదేశాలను సందర్శిస్తున్న తన పౌరుల భద్రతకు ముప్పు ఏర్పడినప్పుడు నిర్ణయాత్మక కార్యాచరణ చేపట్టడంపై కూడా దృష్టి సారించింది. అలాంటి సమయాల్లో చేపట్టిన సహాయ, పౌరుల తరలింపు చర్యలు "జాతి ప్రథమం" విధానానికి చక్కని ఉదాహరణగా నిలిచాయి. మహమ్మారి కావచ్చు, సంఘర్షణ కావచ్చు, రాజకీయ తిరుగుబాటు, ప్రకృతి వైపరీత్యం ఏదైనా కావచ్చు అన్ని వైపరీత్య సమయాల్లోనూ భారత్ తన పౌరులను అమిత వేగంగా, భద్రంగా స్వదేశానికి తరలించింది.

## ప్రధాన తరలింపు చర్యలు



- కేంద్ర ప్రభుత్వం చొరవలో భాగంగా సంక్షోభ సమయాల్లో పౌరులను స్వదేశానికి తరలించేందుకు విదేశాంగ శాఖ వందే భారత్ మిషన్, ఆపరేషన్ దేవీ శక్తి, ఆపరేషన్ గంగా, ఆపరేషన్ కావేరి, ఆపరేషన్ అజయ్, ఆపరేషన్ ఇంద్రావతి సహా పలు కార్యక్రమాలు చేపట్టింది.

## అత్యున్నత పౌర పురస్కారాలతో పెరిగిన భారత ప్రతిష్ఠ



- 2026 ఏప్రిల్ నాటికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి 29 కి పైగా దేశాలు అత్యున్నత పౌర పురస్కారాలు అందించాయి. దీంతో చరిత్రలో అధిక సంఖ్యలో విదేశాల నుంచి అత్యున్నత పౌర పురస్కారాలు అందుకున్న తొలి భారత నాయకుడుగా ఆయన నిలిచారు.

## ఉగ్రవాదంపై కఠిన విధానం




- ఉగ్రవాద దాడులకు గట్టి జవాబు: భారతదేశంపై ఎలాంటి ఉగ్రవాద దాడి జరిగినా దాన్ని ప్రేరేపించిన వారు ఎక్కడ నుంచి ఆ దాడి నిర్వహిస్తున్నారన్న అంశంతో సంబంధం లేకుండా దీటైన, నిర్ణయాత్మక చర్య ఎదుర్కొనక తప్పదు.

- అణు బెదిరింపులను సహించేది లేదు: అణు బెదిరింపులకు భారతదేశం ఏ మాత్రం భయపడదు. ఉగ్రవాదుల రహస్య స్థావరాలపై లక్ష్య నిర్దేశిత దాడులు కొనసాగిస్తుంది.

- ఉగ్రవాద శక్తుల మధ్య తేడా పాటించేది లేదు: ఉగ్రవాద దాడులకు కుట్రలు చేసిన వారు, వాటిని ప్రేరేపించిన వారి మధ్య ఎలాంటి తేడా చూపేది లేదు. దాడులకు ఉభయులనూ సమాన బాధ్యులుగా పరిగణిస్తుంది.

- ఏ చర్చలో అయినా ఉగ్రవాదానికి అగ్ర ప్రాధాన్యత: పాకిస్తాన్‌తో ఎలాంటి చర్చలు ప్రారంభం కావాలన్నా ఉగ్రవాదం లేదా పాక్ ఆక్రమిత కశ్మీర్ అంశమే అగ్ర ప్రాధాన్యంలో నిలుస్తుంది. భారతదేశ సార్వభౌమత్వం విషయంలో రాజీ పడేది లేదు. "ఉగ్రవాదం, చర్చలు సమాంతరంగా సాగవు; ఉగ్రవాదం, వాణిజ్యం సహజీవనం చేయవు. నీరు, నెత్తురు కలిసి పారేది లేదు". ఉగ్రదాడుల నేపథ్యంలో పాక్ తో ద్వైపాక్షిక సంబంధాలు సుప్తావస్థలో పెట్టారు.




# ఉగ్రవాదాన్ని సహించేది లేదు

*భారతదేశం ఉగ్రవాదాన్ని "మంచి ఉగ్రవాదం" లేదంటే "చెడు ఉగ్రవాదం" అని వేరు చేసి చూడని స్పష్టమైన విధానాన్ని కలిగి ఉంది. ఉగ్రవాదం అనేది మానవత్వం, స్వేచ్ఛ నాగరికతపై జరిగే దాడి. అందువల్ల, కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల 'టాలరెన్స్' (అసలు సహించకూడని) విధానానికి కట్టుబడి ఉంది. ఉరి సర్జికల్ దాడులు, బాలాకోట్ వైమానిక దాడులు, ఆపరేషన్ సిందూర్ వంటి దాడులతో భారతదేశ నిబద్ధతను ప్రపంచం ప్రత్యక్షంగా చూసింది. కచ్చితమైన, కఠినమైన, నిర్ణయాత్మక దాడులు చేపట్టడం ద్వారా ప్రపంచానికి ఒక స్పష్టమైన సందేశం అందింది: భారత్ యుద్ధాన్ని కోరుకోదు..కానీ ఉగ్రవాదాన్ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు.*

## ఆపరేషన్ సిందూర్

- ఏప్రిల్ 2025లో పహల్గామ్‌లో పౌరులపై జరిగిన ఘోర, అమానుష ఉగ్ర దాడికి ప్రతిదాడిగా, భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది.
- పాకిస్తాన్, పాక్ ఆక్రమిత జమ్మూ, కాశ్మీర్‌లో ఉన్న తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై కచ్చితమైన లక్ష్యంతో ప్రతీకార దాడులు నిర్వహించింది.
- భారత సైన్యం అంతర్జాతీయ సరిహద్దులను దాటకుండానే ముప్పును అణచివేయడానికి డ్రోన్ దాడులు, ఆర్టిలరీ కాల్పులు, బహుళ-అంచెల వైమానిక రక్షణ వ్యవస్థలను ఉపయోగించింది.
- ఈ ఆపరేషన్ భారత ఆర్మీ, వైమానిక దళం, నావికాదళాల మధ్య సమన్వయానికి ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలిచింది.
- భారత వైమానిక దళం పాకిస్తాన్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై కచ్చితమైన దాడులను నిర్వహించింది. నూర్ ఖాన్ ఎయిర్ బేస్, రహీమ్ యార్ ఖాన్ ఎయిర్ బేస్ వంటి కీలక లక్ష్యాలను నిర్దేశించుకుని వైమానిక చర్యలు చేపట్టింది.
- నావికాదళం మిగ్-29కె యుద్ధ విమానాలను, ఎయిర్‌బోర్న్ ఎర్లీ వార్నింగ్ హెలికాప్టర్లతో కూడిన 'క్యారియర్ బ్యాటిల్ గ్రూప్' (సిబిజి)ను రంగంలోకి దింపింది.
- ఈ ఆపరేషన్ తన వ్యూహాత్మక విజయంతో పాటు, భూమి, ఆకాశం, సముద్ర రంగాలలో సమన్వయంతో కూడిన సైనిక చర్యలను చేపట్టగల భారతదేశ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తూ ఒక శక్తివంతమైన వ్యూహాత్మక సందేశాన్ని అందించింది.
- జకోబాబాద్ లోని షాబాజ్ ఎయిర్ బేస్ పై దాడికి ముందు, తర్వాత తీసిన ఉపగ్రహ చిత్రాలు అక్కడ జరిగిన విధ్వంస తీవ్రతను స్పష్టంగా చూపిస్తున్నాయి.
- ఎఫ్-16, జెఎఫ్-17 యుద్ధ విమానాలు ఉన్న సర్గోధా, భోలారి వంటి ప్రధాన మందుగుండు సామగ్రి ప్రాంతాలు, ఎయిర్ బేస్‌లను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. దీని ఫలితంగా, పాకిస్తాన్ వైమానిక దళ మౌలిక సదుపాయాలలో సుమారు 20% ధ్వంసమైంది
- భోలారి ఎయిర్ బేస్ పై జరిగిన బాంబు దాడిలో స్క్వాడ్రన్ లీడర్ ఉస్మాన్ యూసఫ్, నలుగురు ఎయిర్ మెన్‌లతో సహా 50 మందికి పైగా మరణించారు. పలు పాకిస్తానీ యుద్ధ విమానాలు కూడా ధ్వంసమయ్యాయి.
- ఆపరేషన్ సిందూర్ ఒక కొత్త చరిత్రను సృష్టించింది: ఉగ్రవాదం అనేది ఒక దేశ విధానం అయితే, దానికి స్పష్టమైన, బలమైన ప్రతిస్పందన ఉంటుంది.

**భారత్ కేవలం మూడు గంటల వ్యవధిలోనే, నూర్ ఖాన్, రఫీఖీ, మురిద్, సుక్కూర్, సియాల్‌కోట్, పస్రూర్, చునియాన్, సర్గోధా, స్కర్డూ, భోలారి, జకోబాబాద్‌లతో సహా 11 సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది.**





### ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏకమైన భారత్, ఫ్రాన్స్

- ఉగ్రవాద నిధులకు అడ్డుకట్ట వేసేందుకు ఎఫ్ఏటీఎఫ్ నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి.
- ఉగ్రవాదాన్ని నిరోధించేందుకు భారతదేశ నాయకత్వాన్ని ప్రదర్శించడానికి న్యూఢిల్లీలో 'మిలిపోల్ 2025' నిర్వహణ.
- ఏప్రిల్ 2024లో భారత్-ఫ్రాన్స్ ఉగ్రవాద నిరోధక సదస్సు నిర్వహణ.



### ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్, అమెరికా ఉమ్మడి కూటమి

- ఉగ్రవాద మూలాలను తుడిచిపెట్టడానికి భారత్-అమెరికా సంఘీభావం.
- అల్-ఖైదా, ఐసిస్, జైష్-ఎ-మహమ్మద్, లష్కరే తోయిబా వంటి ఉగ్రవాద సంస్థలపై సంయుక్త చర్యలు.
- 26/11 ముంబయి దాడులు, అబ్బే గేట్ దాడుల నిందితులపై కఠినమైన చర్యలు.
- 26/11 దాడుల వ్యూహకర్త తహవ్వూర్ రాణాను భారతదేశానికి అప్పగించిన అమెరికా.
- 26/11 పఠాన్ కోట్ దాడుల నిందితులపై చర్యలు తీసుకోవాలని పాకిస్తాన్ కు పిలుపు.


### ఉగ్రవాద నిధుల కట్టడికి అంతర్జాతీయ ప్రచారం

- భారత్ 2022లో 'నో మనీ ఫర్ టెర్రర్' సదస్సుకు ఆతిథ్యాన్ని ఇచ్చింది.
- ప్రపంచవ్యాప్తంగా క్రిప్టో నిబంధనలను పటిష్టం చేయాల్సిన అవసరాన్ని భారత్ ప్రధానంగా ప్రస్తావించింది.



- 28-29 సెప్టెంబర్, 2016 తేదీల్లో, 18 మంది సైనికుల ప్రాణాలను బలిగొన్న ఉరి ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా భారతదేశం సర్జికల్ స్ట్రైక్స్ (వ్యూహాత్మక దాడులు) చేపట్టింది.
- ఈ దాడులు నియంత్రణ రేఖ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఉగ్రవాదులకు, వారికి మద్దతునిచ్చే వారికి భారీ నష్టాన్ని కలిగించాయి.
- 14 ఫిబ్రవరి 2019న జరిగిన పుల్వామా ఉగ్రవాద దాడికి ప్రతిచర్యగా, భారతదేశం తక్షణ చర్యలు చేపట్టింది. ఫిబ్రవరి 26, 2019న జరిగిన బాలాకోట్ వైమానిక దాడుల ద్వారా సీనియర్ కమాండర్లతో సహా పెద్ద సంఖ్యలో జైష్-ఎ-మహమ్మద్ ఉగ్రవాదులు హతమయ్యారు.
- ముందస్తుగా చేపట్టిన ఈ చర్యలు, ఉగ్రవాదం ద్వారా సాగించే పరోక్ష యుద్ధాన్ని భారత్ ఇక ఎంతమాత్రం సహించబోదని ప్రపంచానికి చాటిచెప్పాయి.

### సర్జికల్ దాడులు, బాలాకోట్ వైమానిక దాడులు




### మసూద్ అజార్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించడం

- ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి మసూద్ అజార్ ను ఉగ్రవాది జాబితాలో చేర్చింది.
- ఇది 2019లో భారతదేశానికి లభించిన ఒక ప్రధాన దౌత్య విజయంగా నిలిచింది.

### సురక్షితమైన నవ భారత్ దిశగా...

- 2010 - 2024 మధ్య కాలంలో ఉగ్రవాదం కారణంగా సంభవించే మరణాలు 85 శాతం తగ్గాయి.
- జమ్మూ, కాశ్మీర్‌లో 2019 నుండి ఉగ్రవాద సంబంధిత సంఘటనలు 70 శాతం తగ్గాయి.



ముఖపత్ర కథనం
12 సంవత్సరాల
వికాస యాత్ర



## ఉగ్రవాదానికి తావులేని భారత్


- ఆగస్టు 2, 2019న ఎన్ఐఏ చట్టానికి చేసిన సవరణల ద్వారా కొత్త నేరాలను చేర్చారు. విదేశాలలో కూడా దర్యాప్తు జరిపేందుకు ఎన్ఐఏకు అధికారం కల్పించారు.
- ఉపా (UAPA) చట్టానికి చేసిన సవరణలు ఉగ్రవాదుల ఆస్తులను జప్తు చేయడానికి, వ్యక్తులను ఉగ్రవాదులుగా ప్రకటించడానికి అధికారాన్ని ఇచ్చాయి.
- ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా ఉగ్రవాదానికి ఒక చట్టపరమైన నిర్వచనాన్ని అందించింది.


## పటిష్టమైన విధానాలతో సురక్షిత భారతానికి పునాది

- గత 10 ఏళ్లలో ఉగ్రవాద సంఘటనలలో 70 శాతం తగ్గుదల నమోదైంది.
- ఉపా కేసులలో ఎన్ఐఏ 95 శాతం శిక్షల రేటును సాధించింది. ఇది భారతదేశ బలమైన ఉగ్రవాద నిరోధక విధానానికి నిదర్శనం.

**15 కంటే ఎక్కువ సంస్థలపై ఉగ్రవాద సంస్థలుగా నిషేధం విధించారు**

## ఉగ్రవాద సంఘటనలు



> కొన్ని దేశాలు తమ విదేశాంగ విధానంలో భాగంగా ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్నాయి. అటువంటి దేశాలను ఒంటరి చేయాలి. ఈ విషయంలో ఎలాంటి 'నిబంధనలు' లేదా 'మినహాయింపులు' ఉండకూడదు.
>
> *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*



# నక్సల్ రహిత భారత్ : నవ భారత విజయగాథ

*భారతదేశానికి నక్సలిజం, మావోయిజం నుండి విముక్తి లభించింది. దేశ భద్రత పరంగా, గత 12 ఏళ్లలో భారతదేశం సాధించిన అత్యంత ముఖ్యమైన విజయాలలో ఇది ఒకటిగా నిలుస్తుంది. బాంబులు, తుపాకులు, పిస్టళ్లపై దేశ రాజ్యాంగం విజయం సాధించింది. ఒకప్పుడు "రెడ్ కారిడార్లు"గా పిలవబడిన ప్రాంతాలు, నేడు స్పష్టంగా "గ్రీన్ గ్రోత్ జోన్లు" (హరిత వృద్ధి ప్రాంతాలు) గా మారుతున్నాయి. దశాబ్దాల నాటి ఈ సమస్యను నిర్ణీత కాలవ్యవధిలో నిర్మూలించాలనే సంకల్పం, నక్సల్స్ రహిత భారతదేశం కోసం చేసిన ప్రతిజ్ఞ, మార్చి 31, 2026 తేదీ నాటికి "పోరాటం ద్వారా గెలుపొందిన విజయం" అనే ఒక చారిత్రాత్మక అధ్యాయాన్ని లిఖించింది.*

## నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో అభివృద్ధి పనులు

2014 నుండి నక్సలిజం ప్రభావిత ప్రాంతాలలో:

**17,589** కిలో మీటర్ల రోడ్ల నిర్మాణానికి అనుమతి లభించింది.

వీటిలో **12,000** కిలో మీటర్ల రోడ్ల నిర్మాణం పూర్తయింది.

రూ. 6,000 కోట్ల వ్యయంతో సుమారు **5,000** మొబైల్ టవర్లు ఏర్పాటు చేశారు.

**6,025** పోస్టాఫీసులు ప్రారంభించారు.

మరో **8,000** 4జీ టవర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

గత 12 ఏళ్లలో:
**1,804** బ్యాంక్ శాఖలు తెరిచారు.
**1,321** ఏటీఎంలు ఏర్పాటు చేయడం జరిగింది.



### 2024 నాటికే పలు రాష్ట్రాల్లో నక్సలిజం నిర్మూలన

- ఒడిశా, బీహార్ రాష్ట్రాలు 2024 కంటే ముందే నక్సలిజం నుండి పూర్తిగా విముక్తి పొందాయి.
- మహారాష్ట్ర ఒకే ఒక్క తహసీల్ మినహా, 2024 కంటే ముందే నక్సలిజం రహితంగా మారింది.
- ఝార్ఖండ్ ఒకే ఒక్క జిల్లా మినహా, 2024 కంటే ముందే నక్సలిజం రహితంగా మారింది.
- ఆగస్టు 24, 2024న, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, మార్చి 31, 2026 నాటికి దేశం మొత్తం నుండి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని ప్రకటించారు.



> "వామపక్ష తీవ్రవాదులు, వారి మద్దతుదారులు అమాయక గిరిజనుల హక్కుల కోసం, న్యాయం చేకూర్చడం కోసమే తాము పోరాడుతున్నామని చెబుతూ వారికి ఒక తప్పుడు కథనాన్ని వినిపించారు.
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

### మావోయిస్టుల మృతి

| 2024 | 2025 | 2026 |
|---|---|---|
| 217 | 256 | ఇప్పటివరకు 26 |

(గమనిక – 30 మార్చి, 2026 నాటికి)

### అరెస్టులు

| 2024 | 2025 | 2026 |
|---|---|---|
| 1,090 | 1,022 | 139 |

(గమనిక– 30 ఏప్రిల్ 2026 నాటికి)

### లొంగిపోయినవారు

| 2024 | 2025 | 2026 |
|---|---|---|
| 881 | 2,337 | 817 |

### నక్సలిజాన్ని నిర్మూలించడానికి తీసుకున్న చర్యలు

11 ఏళ్లకు పైగా కాలంలో, **596** పటిష్టమైన పోలీస్ స్టేషన్ల నిర్మాణం.

అత్యధికంగా ప్రభావితమైన జిల్లాల సంఖ్య

| 2014 | ఇప్పుడు |
|---|---|
| 35 | 0 |

## ప్రభుత్వ విధానాలపై ప్రభావం

- నక్సలైట్ల నుండి స్వాధీనం చేసుకున్న ఆయుధాలలో **92%** పోలీస్ దళాల నుండి లూటీ చేసినవే.
- నక్సలైట్ జనరల్ సెక్రటరీ బసవరాజు హతమయ్యాడు.
- **27** మంది హత్యకు కారకుడైన హిడ్మా హతమయ్యాడు.
- **11** ఏళ్లుగా చురుగ్గా ఉన్న గాజురెల్ల రవి హతమయ్యాడు
- **46** ఏళ్లుగా చురుగ్గా ఉన్న కద్రి సత్యనారాయణ రెడ్డి హతమయ్యాడు.
- **44** ఏళ్లుగా చురుగ్గా ఉన్న గణేష్ ఉయికే హతమయ్యాడు.
- **46** ఏళ్లుగా చురుగ్గా ఉన్న వేణుగోపాల్, పల్లూరి ప్రసాదరావు చందన లొంగిపోయారు.
- **36** ఏళ్లుగా చురుగ్గా ఉన్న వాసుదేవ్, రామ్‌దేవ్ మాంఝీ దేబు లొంగిపోయారు.
- **44** ఏళ్లుగా చురుగ్గా ఉన్న తిప్పి తిరుపతి కూడా లొంగిపోయాడు.
- మిగిలిన అగ్రశ్రేణి సాయుధ మావోయిస్టు నాయకులందరూ హతమయ్యారు.

నక్సలిజం

నక్సల్బరీలో ప్రారంభమైన ఉద్యమం దేశంలోని 12 రాష్ట్రాలకు విస్తరించింది.

దేశంలోని **17%** భూభాగాన్ని ఆక్రమించారు.

**10%** పైచిలుకు ప్రజలు ప్రభావితులయ్యారు..

## నక్సలైట్ల నిర్మూలన కోసం చేపట్టిన ఆపరేషన్లు



**ఆపరేషన్ ఆక్టోపస్:** 2022లో బీహార్ లోని బుద్ధ పహాడ్ ప్రాంతంలో నిర్వహించారు.

**ఆపరేషన్ డబుల్ బుల్:** ఫిబ్రవరి 2022లో ఝార్ఖండ్ లోని గుమ్లా, లోహర్దగా, లాతేహార్ జిల్లాల్లో నిర్వహించారు. ఆ తర్వాత ఈ మూడు జిల్లాలకు నక్సలిజం నుండి విముక్తి లభించింది.

**ఆపరేషన్ థండర్‌స్టార్మ్:**సెప్టెంబర్ 2022లో ఝార్ఖండ్‌లోని సెరైకెలా, పశ్చిమ సింగ్‌భూమ్, ఖుంటి జిల్లాల్లో నిర్వహించారు.

**ఆపరేషన్ భీమ్‌బర్గ్:** జూన్-జూలై 2022 ప్రాంతంలో ముంగేర్‌లో నిర్వహించారు.

**ఆపరేషన్ చక్రబంధ:** 2022లో బీహార్ లోని గయ, ఔరంగాబాద్ జిల్లాల్లో నిర్వహించారు.

**ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్:** తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఉన్న 50 కిలోమీటర్ల పొడవు, 37 కిలో మీటర్ల వెడల్పు గల ఒక కొండ ప్రాంతంలో 2025లో నిర్వహించారు.

## ప్రత్యేక న్యాయస్థానాలు, దర్యాప్తు సంస్థల ఏర్పాటు

- ఎన్ఐఏను గణనీయంగా బలోపేతం చేయడం జరిగింది. వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాలలో స్టేట్ ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీలను కూడా స్థాపించారు.
- ఛత్తీస్‌గఢ్‌లో నాలుగు వామపక్ష తీవ్రవాద (ఎల్‌డబ్ల్యుఈ) ప్రత్యేక న్యాయస్థానాలు అమలులోకి వచ్చాయి. ఇతర రాష్ట్రాల్లో కూడా ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేశారు.

## నక్సల్స్ ఆర్థిక మూలాలు అణచివేత

**కేంద్ర దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)ను చురుగ్గా రంగంలోకి దించడం ద్వారా నక్సలైట్ల ఆర్థిక మూలాలను అణచివేయడానికి ఒక దూకుడు వ్యూహాన్ని అవలంభించారు. ఇది వారి ఆర్థిక వనరుల క్షీణతకు దారితీసింది.**



## పోలీసు దళాల ఆధునీకరణ

- "పోలీసు దళాల ఆధునీకరణ" పథకంలో భాగంగా రాష్ట్ర పోలీస్ దళాలను సంసిద్ధం చేయడానికి, ఆధునీకరించడానికి అవసరమైన ప్రయత్నాలు చేపట్టారు.
- ఈ పథకంలో భాగంగా ఆయుధాలు, ఐటీ పరికరాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, శిక్షణ, పోలీస్ స్టేషన్ల నిర్మాణం, రవాణా వనరులు, పోలీస్ వసతి గృహాలు, ఇతర పోలీస్ మౌలిక సదుపాయాల కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం సహాయం అందించింది.
- ప్రత్యేక మౌలిక సదుపాయాల పథకంలో భాగంగా వామపక్ష తీవ్రవాద (ఎల్‌డబ్ల్యుఈ) ప్రభావిత రాష్ట్రాల ప్రత్యేక దళాలు, స్టేట్ ఇంటెలిజెన్స్ శాఖలు, జిల్లా పోలీస్, ఫోర్టిఫైడ్ పోలీస్ స్టేషన్ల (ఎఫ్‌పీఎస్) నిర్మాణానికి మద్దతుగా రూ. 1,761 కోట్ల విలువైన ప్రాజెక్టులకు అనుమతి మంజూరు చేశారు.







# అభివృద్ధితో పాటు వారసత్వం

## బలమైన, సుసంపన్న, సురక్షిత భారత్

*సాంస్కృతిక వారసత్వం.. జాతీయ సమైక్యత లేదా పౌరుల పట్ల బాధ్యత వంటి విషయాలకు ఒక ముఖ్యమైన అనుసంధాన శక్తిగా పనిచేస్తుంది. ఈ బలమైన బంధమే దేశాన్ని మాత్రమే కాకుండా, మొత్తం ప్రపంచాన్ని భారతదేశంతో కలుపుతుంది. ఈ సిద్ధాంత స్ఫూర్తితో, మన సాంస్కృతిక వారసత్వం పట్ల గర్వపడుతూ భారత్ గత 12 ఏళ్లలో ఒక సువర్ణ భవిష్యత్తును లిఖించింది. అభివృద్ధిని వారసత్వంతో సమన్వయం చేస్తూ, అద్భుతమైన వైభవోపేతమైన చరిత్రలో సరికొత్త కోణాలను ఆవిష్కరించింది. అంతేకాకుండా, "ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు" అనే ఇతివృత్తంతో 'వసుధైవ కుటుంబకం' మంత్రాన్ని స్వీకరించి, పర్యావరణ పరిరక్షణలో భారత్... ప్రపంచానికే ఒక మార్గదర్శిగా అవతరించింది. అనేక అంతర్జాతీయ సంస్థల సమావేశాల్లో దేశం గళాన్ని వినిపిస్తూ, ప్రపంచానికి ఒక సరికొత్త మార్గాన్ని చూపింది. ప్రకృతితో సామరస్యపూర్వక సహజీవనంపై అనే అంశాలపై రూపొందించిన 'మిషన్ లైఫ్' ప్రపంచానికి ఒక నూతన మార్గాన్ని చూపింది.*




# గతకాలపు గుర్తింపు, భవిష్యత్తుకు దిశానిర్దేశం

*భారతదేశ వారసత్వం ఇక్కడి వేలాది సంవత్సరాల పురాతన నాగరికత, సంస్కృతి, సంప్రదాయాలకు సజీవ ప్రతిబింబం. వైవిధ్యత కలిగిన ఈ దేశంలో, చారిత్రక కట్టడాలు, జీవన విధానాలు దాని గుర్తింపును మరింత సుసంపన్నం చేస్తున్నాయి. నేటి యుగంలో, వారసత్వం అనేది కేవలం గత కాలానికి చెందిన అస్తిత్వం మాత్రమే కాదు, అభివృద్ధికి, దేశ గౌరవానికి ఒక పునాది లాంటిది కూడా. ప్రభుత్వం చేపడుతున్న పరిరక్షణ, ప్రచారం, డిజిటల్ డాక్యుమెంటేషన్ వంటి ప్రయత్నాల ద్వారా, ఈ అమూల్యమైన వారసత్వాన్ని నేటి యువతరానికి అందివ్వడం జరుగుతోంది. ఈ నిర్ణయాలు మన మూలాలను బలోపేతం చేయడమే కాకుండా, ప్రపంచ సాంస్కృతిక పటంలో భారతదేశాన్ని శక్తిమంతంగా నిలబెడుతోంది.*

## నూతన పార్లమెంట్ భవనం

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 28, 2023వ తేదీన నూతన పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించి, దేశానికి అంకితం చేశారు.
- డిసెంబర్ 10, 2020న నూతన పార్లమెంట్ భవన నిర్మాణానికి స్వయంగా ప్రధానమంత్రి మోదీయే శంకుస్థాపన చేశారు.



## జాతీయ యుద్ధ స్మారకం

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 25, 2019న జాతీయ యుద్ధ స్మారకాన్ని దేశానికి అంకితం చేశారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి మన వీర జవాన్లు చేసిన అత్యున్నత త్యాగాలకు ఈ స్మారక చిహ్నం ఒక సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది.



## వలసవాద మనస్తత్వం నుండి విముక్తి



- ఇండియా గేట్ వద్ద గతంలో ఉన్న కింగ్ జార్జ్ V విగ్రహం స్థానంలో, జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ యొక్క భారీ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.
- బ్రిటిష్ పాలనా కాలంలో బానిసత్వానికి ప్రతీకగా నిలిచిన 'కింగ్స్ వే' లేదా 'రాజ్‌పథ్' ఇప్పుడు చరిత్రగా మారింది. సెప్టెంబర్ 2022లో దీని పేరును 'కర్తవ్య పథ్'గా మార్చారు.
- 2016లో రేస్ కోర్స్ రోడ్ పేరును '7 లోక్ కల్యాణ్ మార్గ్'గా మార్చడం జరిగింది.
- 2017లో డల్హౌసీ రోడ్ పేరును 'దారా షికో రోడ్'గా మార్చారు.

- నౌకాదళ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 4, 2022న విశాఖపట్నంలో భారత నౌకాదళం నూతన ప్రెసిడెంట్స్ కలర్స్, ఎన్‌సైన్ (పతాకం), క్రెస్ట్ (చిహ్నం)లను ఆవిష్కరించారు.
- వలసవాద మనస్తత్వం నుండి విముక్తి పొందే ప్రయత్నంలో భాగంగా, నౌకాదళం ఒక కొత్త పతాకాన్ని రూపొందించారు. దీని రూపకల్పన ఛత్రపతి శివాజీ మహారాజ్ వారసత్వ స్ఫూర్తితో తయారు చేశారు.



- అండమాన్, నికోబార్ దీవులలోని పేరు లేని 21 అతిపెద్ద ద్వీపాలకు, పరమ వీర చక్ర గ్రహీతలైన 21 మంది వీరుల పేర్లతో నామకరణం చేశారు.

**కాలం చెల్లిన 1,500 పాత చట్టాలను రద్దు చేయడం జరిగింది.**

ముఖపత్ర కథనం
12 సంవత్సరాల
వికాస యాత్ర

## ప్రధానమంత్రి సంగ్రహాలయం

- ఏప్రిల్ 14, 2022న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ 'ప్రధానమంత్రి సంగ్రహాలయాన్ని' ప్రారంభించారు. ఈ మ్యూజియం భారతదేశ ప్రధానమంత్రుల అందరి సేవా సహకారాలను కళ్లముందుంచుతుంది. సమాజంలోని ప్రతి వర్గం, స్థాయి నుండి వచ్చిన నాయకులకు దేశం కోసం సేవలందించే అవకాశాన్ని మన ప్రజాస్వామ్యం ఎలా కల్పించిందో ఈ సంగ్రహాలయం తెలియజేస్తుంది.



## కోల్పోయిన వారసత్వ పునరుద్ధరణ

- 2014 నుండి ఇప్పటివరకు 653 కంటే ఎక్కువ చోరీకి గురైన పురాతన కళాఖండాలను దేశానికి తిరిగి తీసుకురావడం జరిగింది.



- 2013 కంటే ముందు, విదేశాల నుండి భారతదేశానికి తిరిగి తీసుకువచ్చిన పురాతన వస్తువుల సంఖ్య కేవలం 13 మాత్రమే.
- 2016 నుండి, అక్రమ రవాణాకు గురైన లేదా దొంగిలించబడిన అనేక పురాతన వస్తువులను తిరిగి అప్పగించడంలో అమెరికా ప్రభుత్వం గణనీయమైన సహకారాన్ని అందించింది.

**2016 నుండి నేటి వరకు అమెరికా నుండి భారతదేశానికి తిరిగి వచ్చిన సాంస్కృతిక కళాఖండాల మొత్తం సంఖ్య 578కి చేరింది. కేవలం ఒకే దేశం నుంచి భారతదేశానికి తిరిగి వచ్చిన అత్యధిక సాంస్కృతిక కళాఖండాల సంఖ్య ఇదే కావడం విశేషం.**

## యునెస్కో: వారసత్వ మైలురాళ్లు

- గత దశాబ్దంలో, ప్రపంచ వారసత్వ జాబితాలో భారతదేశం తన ఉనికిని మరింత విస్తరించుకుంది. ప్రస్తుతం భారతదేశం నుండి 44 ప్రాంతాలు ప్రపంచ వారసత్వ జాబితాలో స్థానం సంపాదించగా, మరో 69 ప్రాంతాలు యునెస్కో తాత్కాలిక జాబితాలో ఉన్నాయి. ఈ చారిత్రక ప్రాంతాలు కేవలం గత కాలపు గుర్తులుగా మాత్రమే కాకుండా, రాబోయే తరాల జ్ఞానాన్ని పంచే వేదికలుగా కూడా పరిరక్షిస్తున్నారు.



## చారిత్రక రికార్డుల డిజిటలైజేషన్

- చారిత్రక ప్రాధాన్యత కలిగిన పత్రాలను భద్రపరచడానికి, పరిశోధకులకు, సాధారణ ప్రజలకు ఈ చారిత్రక వనరులను సులభంగా అందుబాటులోకి తెచ్చేందుకు రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియను నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియా (ఎన్ఏఐ) దశలవారీగా ప్రారంభించింది.

### అభిలేఖ్ పటల్ పోర్టల్ లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం:

**18.98** కోట్ల పేజీలు డిజిటలైజేషన్

**40.09** లక్షల ఫైళ్ల డిజిటలీకరణ

**74.03** లక్షల రెఫరెన్స్ మీడియా రికార్డులు



## సానుకూల వారసత్వ పరిరక్షణ

- దేశాలు అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తున్నప్పుడు, అవి తమ సానుకూల వారసత్వాన్ని వదిలి ముందుకు వెళ్లవు. బదులుగా, దానిని భద్రపరచుకుంటాయి. నేడు భారతదేశం కూడా ఇదే 'వికాస్ ఔర్ విరాసత్' (అభివృద్ధి, వారసత్వం) అనే దృక్పథంతో ముందుకు సాగుతోంది.
- నూతనంగా నిర్మించిన కర్తవ్య భవన్ తర్వాత, నార్త్, సౌత్ బ్లాక్‌లు కూడా భారతదేశ వారసత్వంలో భాగం కానున్నాయి. నార్త్, సౌత్ బ్లాక్ లను దేశ ప్రజల కోసం "యుగే యుగీన్ భారత్" అనే మ్యూజియంగా మారుస్తున్నారు. దీనివల్ల ప్రతి పౌరుడు ఇక్కడికి వచ్చి మన దేశ చారిత్రక ప్రయాణాన్ని స్వయంగా వీక్షించే అవకాశం లభిస్తుంది.

## 'పంచ ప్రాణాలు'

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోట ప్రాకారాల నుండి దేశ ప్రజలను ఐదు సంకల్పాలను (పంచ ప్రాణ్) స్వీకరించాల్సిందిగా పిలుపునిచ్చారు. వికసిత భారత్‌ను లక్ష్యంగా పెట్టుకోవడం, వలసవాద మనస్తత్వాన్ని పూర్తిగా వీడటం, మన సాంస్కృతిక సంప్రదాయాల పట్ల గర్వించడం, దేశ ఐక్యత సమగ్రత కోసం జీవితాన్ని అంకితం చేయడం, ప్రతి పౌరుడి మనస్సులో కర్తవ్య భావాన్ని పెంపొందించడం.

## స్మారక చిహ్నాల నూతన శకం: వారసత్వం నుండి సరికొత్త స్ఫూర్తి

- ప్రధానమంత్రి సంగ్రహాలయం, జాతీయ యుద్ధ స్మారకం, జాతీయ పోలీస్ స్మారకం, జలియన్ వాలాబాగ్ స్మారకం, విప్లోబీ భారత్ గ్యాలరీల నిర్మాణంతో పాటు దేశవ్యాప్తంగా 11 గిరిజన మ్యూజియంల ఏర్పాటుకు ఆమోదం లభించింది.

# ప్రపంచ వేదికపై సాంస్కృతిక గుర్తింపు

*ఒక దేశ ఆర్థిక శక్తితోపాటు దాని సాంస్కృతిక వారసత్వానికి కూడా గుర్తింపు లభించినప్పుడే, ఆ దేశానికి ప్రపంచ వేదికపై నిజమైన గౌరవం, గుర్తింపు లభిస్తాయి. అందుకే, గత 12 ఏళ్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత ప్రభుత్వం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో అనేక రకాల కార్యక్రమాలను చేపట్టింది. ఇవి దేశ ప్రజలలో తమ సాంస్కృతిక వారసత్వం పట్ల అపారమైన గౌరవ భావాన్ని పెంపొందించాయి...*




## రామ మందిరం

- జనవరి 22, 2024న అయోధ్యలో, వైభవంగా నిర్మించిన శ్రీరామ మందిరంలో బాలరాముడి (రామ్ లల్లా) ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించారు. ఇది 500 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలికింది.
- ఈ భవ్యమైన శ్రీరామ జన్మభూమి మందిరాన్ని సంప్రదాయ నగార నిర్మాణ శైలిలో నిర్మించారు.
- ఈ ఆలయం పొడవు (తూర్పు-పడమర) 380 అడుగులు, వెడల్పు 250 అడుగులు, ఎత్తు 161 అడుగులు.
- ఆలయ స్తంభాలు, గోడలపై వివిధ హిందూ దేవతామూర్తుల అద్భుతమైన శిల్పాలను, కళాకృతులను చెక్కారు.
- ప్రధాన గర్భగుడిలో బాల్య రూపంలో ఉన్న శ్రీరాముడి (రామ్ లల్లా) విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.
- నవంబర్ 25, 2025న శ్రీరామ మందిర శిఖరంపై కాషాయ పతాకాన్ని ఎగురవేయడంతో ఆలయ సముదాయ నిర్మాణ పనులు పూర్తిగా ముగిశాయి.

## భూమి పూజ, శంకుస్థాపన

- ఆగస్టు 5, 2020న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రీరామ మందిర నిర్మాణానికి భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు.
- ఫిబ్రవరి 5, 2020న భారత ప్రభుత్వం ఈ ఆలయ నిర్మాణ ప్రాజెక్టుకు ఆమోదాన్ని తెలిపింది.
- నవంబర్ 9, 2019న సుప్రీంకోర్టు ఏకగ్రీవంగా చారిత్రక తీర్పును వెలువరిస్తూ, వివాదాస్పదంగా ఉన్న పూర్తి 2.77 ఎకరాల భూమిని శ్రీరామ మందిర నిర్మాణానికి కేటాయించింది.

> **ఈ దివ్య రామమందిరం భారతదేశ పురోగతికి, భారతదేశ అభ్యుదయానికి సాక్షిగా నిలుస్తుంది. ఈ భవ్యమైన రామమందిరం భారతదేశ శ్రేయస్సుకు, వికసిత భారత్‌కు సాక్షిగా నిలుస్తుంది.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*







## శ్రీ కాశీ విశ్వనాథ్ కారిడార్

**5.5** ఎకరాల విస్తీర్ణంలో, ₹355 కోట్ల వ్యయంతో నిర్మించిన కాశీ విశ్వనాథ్ కారిడార్ ప్రాజెక్టును డిసెంబర్ 13, 2021న ప్రారంభించారు.

- ఈ కారిడార్ కాశీ విశ్వనాథ ఆలయాన్ని గంగా నదితో నేరుగా నాలుగు వరుసల మార్గం ద్వారా అనుసంధానమవుతుంది. దీనివల్ల ఆలయాన్ని సందర్శించే భక్తులకు రవాణా సౌకర్యం ఎంతో సులభతరమైంది.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏప్రిల్ 11న కాశీ నగరంలో **₹3,880** కోట్ల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు.

- 2014 నుండి మార్చి 2025 వరకు కాశీలో మొత్తం ₹48,459 కోట్ల విలువైన 580 అభివృద్ధి ప్రాజెక్టుల పనులు ప్రారంభించారు.



“

**నేడు కాశీ కేవలం చారిత్రక నగరానికి ప్రతీక మాత్రమే కాకుండా, ప్రగతికి ఒక దిక్సూచిగా కూడా నిలుస్తోంది.**

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

## మహాకాల్ లోక్ ప్రాజెక్ట్

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అక్టోబర్ 11, 2022న మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో, 'మహాకాల్ లోక్' ప్రాజెక్ట్ మొదటి దశను దేశానికి అంకితం చేశారు.
- ఈ మొత్తం ప్రాజెక్ట్ అంచనా వ్యయం ₹850 కోట్లు.
- మహాకాల్ మార్గంలో శివుని ఆనంద తాండవ రూపాన్ని ప్రతిబింబించేలా 108 స్తంభాలను నిర్మించారు.
- ఈ మహాకాల్ మార్గం పొడవునా పరమశివుని జీవిత విశేషాలను వివరించే పలు ఆధ్యాత్మిక శిల్పాలను ప్రతిష్ఠించారు.
- మార్గం ఇరువైపులా ఉన్న గోడలపై చెక్కిన మ్యూరల్స్ శివపురాణంలోని సృష్టి కథలను, వినాయకుడి జననాన్ని, సతీదేవి-దక్షుడి కథలను కళ్లకు గట్టినట్లు ప్రదర్శిస్తాయి.
- కృత్రిమమేధస్సు(ఏఐ), నిఘా కెమెరాలతో కూడిన ప్రత్యేక కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఈ మొత్తం సముదాయాన్ని నిరంతరం పర్యవేక్షిస్తారు.




## కామాఖ్య మాత ఆలయం, అస్సాం

ఇక్కడి మౌలిక సదుపాయాలను, భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. దీనివల్ల భక్తులకు మెరుగైన వసతులు లభించడంతో పాటు, ఎంతో సౌకర్యవంతమైన, సులభతరమైన ఆధ్యాత్మిక అనుభూతి లభిస్తుంది.



## కేదార్‌నాథ్ ఆలయం, ఉత్తరాఖండ్

కేదార్‌నాథ్ అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా ఆది శంకరాచార్యుల విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఇది మన నాగరికత ఐక్యతకు ప్రతీకగా నిలవడమే కాకుండా, ఈ పుణ్యక్షేత్రం యొక్క ఆధ్యాత్మిక ప్రాధాన్యతను మరింత పెంచుతుంది.



## గుజరాత్‌లోని జునా సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణం

అహల్యాబాయి హోల్కర్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తూ.. సోమనాథ్ ఆలయ పరిసర ప్రాంతాల అభివృద్ధి, పార్వతీ దేవి ఆలయ నిర్మాణంతో సహా కీలకమైన పుణ్యక్షేత్రాల నవీకరణ పనులను చేపట్టడం జరిగింది.

- అరేబియా సముద్ర ప్రాంతంలో, సోమనాథ్ ఆలయ అద్భుతమైన దృశ్యాన్ని భక్తులు వీక్షించేలా ఇక్కడ ఒక సుందరమైన విహార మార్గాన్ని అభివృద్ధి చేశారు.



## విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో ప్రత్యేక విభాగం ఏర్పాటు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, సాంస్కృతిక వారసత్వ పునరుద్ధరణ (నవీకరణ), పరిరక్షణ కోసం భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో ఒక ప్రత్యేక విభాగాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

# పర్యావరణ నిబద్ధతలో నాయకత్వ శకం

*“ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు” అనే ఇతివృత్తంతో “వసుధైవ కుటుంబకం” (ప్రపంచమే ఒక కుటుంబం) అనే మంత్రాన్ని స్వీకరించి, పర్యావరణ పరిరక్షణలో భారతదేశం ప్రపంచానికే ఒక మార్గదర్శిగా అవతరించింది. అనేక అంతర్జాతీయ సంస్థల తరఫున ఒక బలమైన స్వరంగా నిలుస్తోంది. ప్రకృతితో మమేకమై జీవించడం ద్వారా భారతదేశం ప్రపంచానికి ఒక సరికొత్త మార్గం ‘మిషన్ లైఫ్’ను చూపింది. గత 12 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం ప్రకృతితో సామరస్యపూర్వకమైన జీవన విధానంలో ఒక నూతన శకానికి నాంది పలికింది.*


## భారతదేశం: ప్రపంచానికి దిక్సూచి

- భారతదేశం యుఎన్ఎఫ్‌సీసీసీ, పారిస్ ఒప్పందం ప్రకారం వాతావరణ లక్ష్యాలను నిరంతరం ముందుకు తీసుకెళ్తోంది. 2015లో నిర్దేశించుకున్న ప్రారంభ ఎన్‌డీసీ లక్ష్యాల నుండి, ప్రస్తుతం 2031-2035 కాలానికి నిర్దేశించుకున్న నూతన లక్ష్యాల వరకు, భారతదేశం తన నిబద్ధతలను నెరవేర్చడంలో స్థిరంగా కొనసాగుతోంది. అంతర్జాతీయ వాతావరణ మార్పుల చర్చలలో భారతదేశం ప్రస్తుతం ఒక బలమైన వాణిని వినిపిస్తోంది.
- 2015లో, భారతదేశం యుఎన్ఎఫ్‌సీసీసీలో నిర్ణయించిన మొదటి ‘జాతీయంగా నిర్ణయించబడిన సహకారాన్ని’ (ఎన్‌డీసీ) సమర్పించింది. ఇందులో 2030 నాటికి భారత్ సాధించాల్సిన లక్ష్యాలను పొందుపరచింది.
- కాప్21 నుండి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదించిన “వాతావరణ న్యాయం” అనే సూత్రం.. వాతావరణ మార్పులకు సంబంధించిన విషయాలలో సమానత్వం, న్యాయం గురించిన ఆందోళనలు విస్మరించబడకుండా ఉండేలా చూసింది.
- 2021లో గ్లాస్గోలో జరిగిన కాప్26 సదస్సులో, ప్రధానమంత్రి



మోదీ “లైఫ్‌స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్” (లైఫ్) అనే భావనను పరిచయం చేశారు. వాతావరణ మార్పులను ఎదుర్కొనే మార్గంగా ప్రజలు, సమాజం తమ దైనందిన జీవితంలో చిన్నచిన్న, పర్యావరణానుకూల చర్యలను అవలంబించేలా ప్రేరేపించడం ఈ చొరవ ముఖ్య ఉద్దేశం.
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన “పంచామృత్” అనే సిద్ధాంతం, వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భారతదేశాన్ని ప్రపంచానికే ఒక రోల్ మోడల్‌గా నిలిపింది.
- బ్రిక్స్ 2026: సుస్థిర జీవనశైలిని ప్రోత్సహించడం, అడవుల పెంపకం, అడవుల్లో కార్చిచ్చుల నిర్వహణ, విపత్తులను తట్టుకునే సామర్థ్యం, సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థ, వాతావరణ అనుకూలత వంటి కీలకమైన అంశాలపై భారతదేశం తోటి సభ్య దేశాలతో చర్చలను ప్రారంభించింది.
- అడవుల్లో కార్చిచ్చులపై యూఎన్ఈఏ-7లో తీర్మానం: డిసెంబర్ 2025లో కెన్యాలోని నైరోబీలో జరిగిన ఐక్యరాజ్యసమితి పర్యావరణ అసెంబ్లీ 7వ సమావేశంలో (యూఎన్ఈఏ-7), భారతదేశం ప్రతిపాదించిన “అడవుల్లో కార్చిచ్చుల నిర్వహణపై ప్రపంచ స్పందనను బలోపేతం చేయడం” అనే తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

### పునరుత్పాదక ఇంధన సామర్థ్యంలో నాలుగు రెట్ల వృద్ధి




### పునరుత్పాదక ఇంధన రంగంలో దూసుకుపోతున్న భారత్

- పొందుపరచిన పునరుత్పాదక ఇంధన సామర్థ్యంలో భారతదేశం ప్రపంచంలోనే మూడవ స్థానంలో ఉంది.
- పవన విద్యుత్ సామర్థ్యంలో భారతదేశం ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద దేశంగా నిలిచింది.
- సౌర విద్యుత్ సామర్థ్యంలో భారతదేశం ప్రపంచంలో మూడవ స్థానంలో ఉంది.
- మార్చి 2026 నాటికి భారతదేశం శిలాజేతర ఇంధన రంగంలో 283.47 గిగావాట్ల సామర్థ్యాన్ని సాధించింది. ఇది దేశంలోని మొత్తం విద్యుత్ సామర్థ్యమైన 532.74 గిగావాట్లలో 53.21 శాతంగా ఉంది.



## సమయానికంటే ముందే సాధించిన లక్ష్యాలు

- జీడీపీలో భారతదేశం ఉద్గారాల తీవ్రతను తగ్గించాలనే లక్ష్యాన్ని అనుకున్న సమయానికంటే 11 సంవత్సరాల ముందే.. అంటే 2019 నాటికే సాధించింది.
- శిలాజేతర ఇంధన వనరుల వాటాను పెంచడానికి సంబంధించిన 2015 నాటి 'జాతీయంగా నిర్దేశించిన కట్టుబాట్లు' (నేషనల్లీ డిటర్‌మైన్డ్ కాంట్రిబ్యూషన్ - ఎన్‌డీసీ) లక్ష్యాన్ని, నిర్దేశిత గడువు కంటే తొమ్మిదేళ్ల ముందే భారతదేశం నెరవేర్చింది.
- జాతీయ బయోఫ్యూయల్ విధానంలో భాగంగా పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమాన్ని కలిపే లక్ష్యాన్ని కూడా నిర్ణీత కాలపరిమితి కంటే ఐదు నెలల ముందే సాధించడం జరిగింది.
- శిలాజేతర ఇంధన వనరుల ద్వారా 50% విద్యుత్ సామర్థ్యాన్ని సాధించాలనే పారిస్ ఒప్పందం నాటి 2030 లక్ష్యాన్ని.. ఐదేళ్ల ముందే, అంటే జూన్ 2025 నాటికే సాధించడం జరిగింది.
- 2005, 2020 సంవత్సరాల మధ్య కాలంలో, భారతదేశం తన ఉద్గారాల తీవ్రతను 36% తగ్గించింది.
- 2021 నాటికి, భారతదేశం 2.29 బిలియన్ టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ కు సమానమైన అదనపు కార్బన్ సింక్‌ను సృష్టించింది. ఇది 2030 నాటికి నిర్దేశించుకున్న 2.5 బిలియన్ టన్నుల లక్ష్యానికి చాలా దగ్గరగా ఉంది.
- మార్చి 2026లో, ప్రధానమంత్రి అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో 2031-2035 కాలానికి గాను భారతదేశ తదుపరి 'జాతీయంగా నిర్దేశించిన కట్టుబాట్లు' (ఎన్‌డీసీ) ఆమోదించింది.
- భారతదేశం 2030 సంవత్సరం నాటికి 500 గిగావాట్ల శిలాజేతర (పునరుత్పాదక) ఆధారిత విద్యుత్ సామర్థ్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తోంది.



## పరిశుభ్రత కోసం ప్రవర్తనా మార్పు

- పారిశుధ్యం మెరుగుపరచడం నుండి ఒక్కసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ వాడకాన్ని నివారించడం వరకు.. పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే జీవనశైలి మార్పులను అవలంబించేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలను నిరంతరం ప్రేరేపిస్తున్నారు.
- గోబర్ధన్ పథకం: ఇది వృత్తాకార ఆర్థిక వ్యవస్థ (సర్క్యూలర్ ఎకానమీ) 'మిషన్ లైఫ్' సూత్రాలకు అనుగుణంగా రూపొందించబడిన "వ్యర్థాల నుండి సంపద" సృష్టించే కార్యక్రమం. ఈ పథకం ఏప్రిల్ 30, 2018న ప్రారంభించారు. జనవరి 2026 నాటికి, దీని కింద 189 కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీజీబీ) ప్రాజెక్టులు ప్రారంభించారు.

### స్వచ్ఛ భారత

**120** మిలియన్ల (12 కోట్ల) మరుగుదొడ్లు నిర్మించారు.



ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా రికార్డు స్థాయిలో **262** కోట్ల మొక్కలు నాటారు.

'నమామి గంగే' వంటి ప్రచారాలను కేవలం ప్రభుత్వ పథకాలుగా కాకుండా ప్రజా ఉద్యమాలుగా మార్చడం ద్వారా, పెద్ద ఎత్తున ప్రజల అలవాట్లలో సానుకూల మార్పులు వచ్చేలా చర్యలు తీసుకున్నారు.

> प्रकृति रक्षति रक्षिता—మనం ఈ మంత్రాన్ని తప్పక గుర్తుంచుకోవాలి. దీని అర్థం.. ప్రకృతిని ఎవరు రక్షిస్తారో, వారిని ప్రకృతి తిరిగి రక్షిస్తుంది. 'మిషన్ లైఫ్' (పర్యావరణం కోసం జీవనశైలి) విధానానికి కట్టుబడి ఉండటం ద్వారా, మనం ఒక మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తామనే నమ్మకం నాకు ఉంది.

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణలు.. రెండూ ఏకకాలంలో సాగుతాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం నిరూపించింది. పర్యావరణ చట్టాలలో తీసుకొచ్చిన సంస్కరణలు.. ఒకవైపు నిబంధనలు మెరుగైన అమలుకు దారి తీయడమే కాకుండా, మరోవైపు సులభతర వాణిజ్యాన్ని మరింత పెంపొందించాయి.

## రైల్వే లైన్ల విద్యుద్దీకరణ...


ఏడాదికి 178 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా





**2014 నుండి రైల్వే ప్రయాణీకుల బోగీలలో 3.61 లక్షల బయో-టాయిలెట్లు ఏర్పాటుచేయడమైంది. కాగా, 2004 నుంచి 2014 మధ్య కేవలం 9,587 మాత్రమే ఏర్పాటు చేశారు.**

### సౌరశక్తితో వెలుగుతున్న ఇళ్లు

ఏప్రిల్ 30, 2026 నాటికి ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా 36.88 లక్షల గృహాలలో సౌరవిద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. ఈ పథకంలో భాగంగా అమర్చిన మొత్తం సౌర విద్యుత్ సామర్థ్యం 10.77 గిగా వాట్లకు చేరుకుంది. ఇప్పటివరకు ఈ పథకం కింద లబ్ధిదారులకు ₹19,480 కోట్ల విలువైన సబ్సిడీలను విడుదల చేశారు.




**అమర్చిన మొత్తం సౌర విద్యుత్ సామర్థ్యం 53 రెట్లు పెరిగింది**





**సౌర విద్యుత్ టారిఫ్‌లలో 65 శాతం తగ్గుదల**

### కఠినమైన నిబంధనలతో కూడిన సామర్థ్య విస్తరణ

కేంద్ర ప్రభుత్వం ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్‌డబ్ల్యుఎమ్) నిబంధనలు, 2026ని నోటిఫై చేసింది. ఇవి అంతకుముందు ఉన్న ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, 2016 స్థానంలో తీసుకువచ్చారు. ఈ నూతన నిబంధనలు ఏప్రిల్ 1, 2026 నుండి పూర్తి స్థాయిలో అమలులోకి వచ్చాయి. ఈ నిబంధనలలో 'కాలుష్య కారకుడే చెల్లించాలి' అనే సూత్రం ఆధారంగా పర్యావరణ పరిహారం విధించే నిబంధనను చేర్చారు. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, 2026 ప్రకారం.. వ్యర్థాలను తడి చెత్త, పొడి చెత్త, పారిశుధ్య వ్యర్థాలు, ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన వ్యర్థాలుగా వర్గీకరించడం (వేరు చేయడం) తప్పనిసరి చేశారు.


**5 రెట్లు పెరిగిన ఘన వ్యర్థాల నిర్వహణ**




### ఇంధన ఆదా

టోల్ ప్లాజాల వద్ద నిరీక్షణ సమయాన్ని 12 నిమిషాల నుండి 47 సెకన్ల కంటే తక్కువకు ఫాస్ట్ ట్యాగ్ తగ్గించింది. ఈ ఆధునిక వ్యవస్థ కారణంగా జరిగిన ఇంధన ఆదా వల్ల ఏటా సుమారు ₹1,500 కోట్ల మేర ఆదా అవుతోంది..

**ఇథనాల్ బ్లెండింగ్ 13 రెట్లు పెరుగుదల**





**భారతదేశంలోని 13 బీచ్‌లు 'బ్లూ ఫ్లాగ్' ధృవీకరణను సాధించాయి. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, భద్రత, అత్యుత్తమ పర్యాటక వసతులలో కనబరిచిన ప్రతిభకు గుర్తింపుగా ఈ అంతర్జాతీయ పురస్కారం లభిస్తుంది.**

# వన్యప్రాణుల సంరక్షణ, సంక్షేమం కోసం చేపట్టిన చర్యలు

*దేశంలో అడవుల విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. రక్షిత అడవుల పరిధిలోని ప్రాంతం కూడా నిరంతరం విస్తరిస్తోంది. దేశంలో రామ్‌సర్ సైట్లు జీవవైవిధ్యాన్ని పెంపొందిస్తుండగా, 'ప్రాజెక్ట్ టైగర్' దేశంలోని పులుల సంఖ్యను పెంచుతోంది. వీటితో పాటు, ఆఫ్రికన్ చిరుతలను భారతదేశంలోకి తిరిగి ప్రవేశపెట్టేందుకు చేపట్టిన ఖండాంతర నిర్ణయం కూడా దేశ జీవవైవిధ్యానికి ఊతాన్ని ఇచ్చింది. అంతేకాకుండా, కేవలం చిరుతల సంఖ్య మాత్రమే పెరగడం లేదు. నూతన సంరక్షణ చర్యల ఫలితంగా గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ (బట్టమేక పక్షి) పిల్లలు మళ్లీ పుంజుకుంటున్నాయి. ఇది మన ప్రాచీన గ్రంథాలలో కూడా ప్రతిధ్వనించే సమస్త జీవుల సంక్షేమం పట్ల మనకున్న లోతైన ఆకాంక్షకు ఒక నిదర్శనమని చెప్పవచ్చు.*

## భారత్: రామ్‌సర్ ప్రదేశాల నుండి పులులు, డాల్ఫిన్‌ల సంరక్షణ వరకు





**గత 12 ఏళ్లలో, భారతదేశం 73 నూతన రామ్‌సర్ సైట్‌లను చేర్చడం ద్వారా ఈ దిశగా ప్రభుత్వ కృషిని గణనీయంగా బలోపేతం చేసుకుంది.**

- గత దశాబ్ద కాలంలో, భారతదేశంలో పులుల జనాభా రెట్టింపు కంటే ఎక్కువైంది. 2022 గణాంకాల ప్రకారం, పులుల సంఖ్య రికార్డు స్థాయిలో 3,682కు చేరుకుంది.
- ప్రస్తుతం, ప్రపంచంలోని మొత్తం పులులలో సుమారు 70 శాతం భారతదేశంలోనే ఉన్నాయి. అంతేకాకుండా, 'ప్రాజెక్ట్ టైగర్' పరిధిలోని రక్షిత అడవుల వైశాల్యం సుమారు 85,000 చదరపు కిలో మీటర్లకు విస్తరించింది.
- 'ప్రాజెక్ట్ చీతా' ఒక ప్రధాన వన్య మృగానికి సంబంధించిన కార్యక్రమం. ప్రపంచంలోనే మొట్టమొదటి ఖండాంతర స్థాన చలనం చేసిన ప్రాజెక్ట్. ఈ చొరవ దేశంలోని వన్యప్రాణుల వైవిధ్యాన్ని గణనీయంగా మెరుగుపరచింది.



- భారతదేశంలో ఈ జాతి అంతరించిపోయిన తర్వాత.. దాదాపు 70 ఏళ్ల సుదీర్ఘ విరామం అనంతరం, 2023లో దేశంలో చిరుత పిల్లలు జన్మించి సరికొత్త చరిత్రను సృష్టించాయి. ఇప్పటివరకు భారతదేశంలో జన్మించిన అటువంటి చిరుత పిల్లల మొత్తం సంఖ్య 37కు చేరుకుంది.




'భారత్‌లో చిరుతపులుల స్థితిగతులు - 2022' నివేదిక ప్రకారం, భారతదేశంలో చిరుతపులుల సంఖ్య **13,874** గా ఉంది.



**గుజరాత్‌లోని కచ్‌లో దాదాపు దశాబ్దం తర్వాత 'గ్రేట్ ఇండియన్ బస్టర్డ్' -జీఐబీ (బట్టమేక పక్షి) పిల్ల గుడ్డు నుండి బయటకు వచ్చింది. ఒక సంవత్సరం క్రితం ప్రణాళిక చేసిన 'జంప్‌స్టార్ట్ అప్రోచ్' అనే వినూత్న సంరక్షణ చర్య ద్వారా ఈ విజయం సాధ్యమైంది. గుజరాత్‌తో సహా సహజ ఆవాసాలలో గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ సంరక్షణ కోసం 2011లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో 'ప్రాజెక్ట్ జీఐబీ' రూపకల్పన చేశారు.**

**దేశంలో ప్రాజెక్ట్ టైగర్, ప్రాజెక్ట్ ఎలిఫెంట్, ప్రాజెక్ట్ లయన్, ప్రాజెక్ట్ స్నో లెపర్డ్, ప్రాజెక్ట్ డాల్ఫిన్ వంటి కార్యక్రమాల ద్వారా కీలకమైన జీవజాతుల సంరక్షణ చర్యలు చేపడుతున్నారు. సముద్ర తాబేళ్లతో సహా 24 అంతరించిపోతున్న వన్యప్రాణి జాతులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సంరక్షణ చర్యలను అమలు చేస్తున్నారు.**



## వన్యప్రాణుల సంరక్షణ చర్యలు

దేశంలో వన్యప్రాణుల రక్షణ, సంరక్షణ, అభివృద్ధి కోసం కేటాయించిన రక్షిత ప్రాంతాల సంఖ్య 2020లో 921గా ఉండగా, 2025 నాటికి అది **1,134** కు పెరిగింది.

2014లో దేశంలో పులుల సంరక్షణ కేంద్రాల సంఖ్య 48గా ఉండగా, 2025 నాటికి ఆ సంఖ్య 58కి చేరుకుంది. ఏనుగుల సంరక్షణ కేంద్రాలు- 2020- 2025 సంవత్సరాల మధ్య కాలంలో దేశంలో ఈ కేంద్రాల సంఖ్య 31 నుండి 33కి పెరిగింది.





- నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్ 7వ సమావేశంలో, మొసళ్ల సంరక్షణ, వాటి మనుగడకు ఎదురవుతున్న ముప్పులను నివారించడం కోసం ఒక కొత్త నిర్ణయానికి ఆమోదం లభించింది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన 'ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ వైల్డ్ లైఫ్ హ్యాబిటాట్స్' పథకం పరిధిలోని 'స్పీషీస్ రికవరీ ప్రోగ్రామ్' లో ఇప్పుడు ఘరియాల్‌ను కూడా చేర్చారు.
- అసోంలో 'మానస్-పాబిటోరా-నామేరి-కాజీరంగా-దిబ్రూ సైఖోవా' వన్యప్రాణి సర్క్యూట్‌ను అభివృద్ధి చేయడం జరిగింది.
- మధ్యప్రదేశ్‌లో 'పన్నా-ముకుంద్ పూర్-సంజయ్ దుబ్రి-బాంధవ్ గఢ్-కన్హా-ముక్కి-పెంచ్' పరిధిలో ఒక వన్యప్రాణి సర్క్యూట్‌ను అభివృద్ధి చేశారు.

**"భారతదేశం ప్రపంచంలోని అత్యంత అద్భుతమైన వన్యప్రాణులకు నిలయంగా ఉన్నందుకు మనం ఎంతో గర్విస్తున్నాం. ప్రపంచంలోని మొత్తం పులుల సంఖ్యలో 70 శాతం కంటే ఎక్కువ మన దేశంలోనే నెలకొని ఉన్నాయి. అలాగే, ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో ఒంటికొమ్ము ఖడ్గమృగాలు, ఆసియా ఏనుగులు మన దగ్గరే ఉన్నాయి. ప్రపంచంలో 'అడవికి రాజు' అయిన ఆసియా సింహం వర్ధిల్లుతున్న ఏకైక ప్రాంతం భారతదేశం మాత్రమే.**

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*





ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

# ఆధ్యాత్మికత, చైతన్యానికి కేంద్రంగా వెలుగొందుతున్న బెంగళూరు

*సాఫ్ట్ వేర్ రంగంతో పాటు సేవా రంగాలలో ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన నగరం బెంగళూరు.. భారతదేశ సాంస్కృతిక గుర్తింపును, ఆధ్యాత్మికతను, ఆధ్యాత్మిక చైతన్యాన్ని కూడా సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లింది. మే 10వ తేదీన కర్ణాటకలోని బెంగళూరులో జరిగిన 'ది ఆర్ట్ ఆఫ్ లివింగ్' 45వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఒక స్పష్టమైన సంకల్పం ఉన్నప్పుడు, సేవాభావంతో పనిని చేపట్టినప్పుడు, ప్రతి ప్రయత్నం కూడా సానుకూల ఫలితాలను ఇస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.*

ది ఆర్ట్ ఆఫ్ లివింగ్‌ను 45 సంవత్సరాల క్రితం శ్రీ శ్రీ రవిశంకర్ గారు ప్రారంభించారు. నేడు అది ఒక మహావృక్షంగా వికసించింది. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఉద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, “నేడు, ఇది వేలాది శాఖలతో, ప్రపంచవ్యాప్తంగా అసంఖ్యాక ప్రజల జీవితాలను స్పృశిస్తూ, ఒక విశాలమైన మర్రి వృక్షంలా మన ముందు నిలిచి ఉంది” అని పేర్కొన్నారు. భారతదేశం విభిన్న భాషలు, సంప్రదాయాలు, ఆచారాలు కలిగి గొప్ప వైవిధ్యాన్ని కలిగి ఉంది. ఈ అందమైన వైవిధ్యాలన్నింటినీ ఒకతాటిపైకి బంధించేది ఏమిటి? ఆ సమాధానం తన కోసం తాను జీవించడంలో కాదు, ఇతరుల కోసం జీవించడంలో ఉంది. ఇది భారతదేశ విలువలలో లోతుగా పాతుకుపోయిన యోగా, ధ్యానం, ప్రాణాయామాల సాంప్రదాయాలలో ఉంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు భారతదేశ ఆధ్యాత్మిక విలువల ద్వారా స్ఫూర్తి పొందుతున్నారని, ఈ ప్రాచీన విలువలే భారతదేశంలోని అనేక సంస్థలకు నిరంతరం స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఇతరులకు సేవ చేయడం పుణ్యకార్యమని, ఇతరులకు బాధ కలిగించడం పాపమని మన పురాణాల్లో ఉన్నాయి. సేవ అనేది భారతీయ సమాజ అంతర్గత స్వభావం. దేశంలోని అనేక ఆధ్యాత్మిక ఉద్యమాలు అంతిమంగా మానవ సేవ రూపంలోనే వ్యక్తమయ్యాయి. ఇదే భావన ఆర్ట్ ఆఫ్ లివింగ్ చేపట్టిన ప్రతి ప్రయత్నంలోనూ స్పష్టంగా కనిపిస్తుంది. భారతదేశ సమగ్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. రైతులను ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించేలా ప్రేరేపించాలని ప్రధాని పిలుపునిచ్చారు. సుస్థిరమైన వ్యవసాయం అనేది తనకై తానుగా ఒక జీవించే కళ అని పేర్కొన్నారు. భూమాతను రసాయనాల బారి నుండి రక్షించడమనేది ఆధ్యాత్మికంగానూ, పర్యావరణ పరిరక్షణపరంగానూ.. రెండింటికీ ప్రకృతి వ్యవసాయం ప్రతీక అని ఆయన అన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని స్వీకరించడం, రసాయనాల నుండి భూమాతను కాపాడటం ఇది కూడా 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' అని పేర్కొన్నారు.

> **బెంగళూరు వాతావరణం... ఇక్కడి పరిసరాలు... నిజంగా ఎంతో ప్రత్యేకమైనవి. ఈ నగరం సాఫ్ట్ వేర్, సేవల రంగాలకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. అయినప్పటికీ, ఈ నగరం భారతదేశ సాంస్కృతిక గుర్తింపును, దాని ఆధ్యాత్మికతను, ఆధ్యాత్మిక స్పృహను కూడా నూతన శిఖరాలకు తీసుకెళ్లింది.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

రైతులు మెరుగైన నీటి యాజమాన్య పద్ధతులను అవలంబించాల్సిన అవసరాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తావించారు. “పర్ డ్రాప్, మోర్ క్రాప్” (ప్రతి నీటిబొట్టుకు అధిక పంట) కార్యక్రమాన్ని గుర్తు చేశారు. సమాజ సహకారంతో ఈ దిశగా మరింత మెరుగైన ఫలితాలను సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. త్వరలో రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పని ప్రాముఖ్యతను ప్రధాని వివరించారు. నీటి సంరక్షణపై విస్తృతంగా అవగాహన కల్పించడానికి ఇది సరైన సమయమని అన్నారు. ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి ఆదా చేయడం కూడా జీవన కళే (ఆర్ట్ ఆఫ్ లివింగ్) అని అన్నారు. ●

ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

# దూసుకెళ్తున్న భారత సంస్కరణల ఎక్స్‌ప్రెస్

*భారతదేశం సంస్కరణలను వేగవంతం చేస్తూ, ప్రపంచ స్థాయి రోడ్డు, రైలు, వైమానిక, ఇంధన అనుసంధాన మౌలిక సదుపాయాలను వేగంగా విస్తరిస్తోంది. 'పీఎం మిత్ర పార్కుల' సహాయంతో, జౌళి పరిశ్రమలో భారతదేశానికి ఉన్న గొప్ప వారసత్వాన్ని పునరుజ్జీవింపజేస్తూ, మరింత బలోపేతం చేస్తున్నారు. ఇదే ఉత్సాహాన్ని కొనసాగిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 10న తెలంగాణలోని హైదరాబాద్‌లో సుమారు 9,400 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.*



"గతంలో, భారతదేశం ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉన్నప్పుడు, మన జౌళి పరిశ్రమ కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు మనం ఆ వారసత్వానికి మళ్లీ జీవం పోస్తున్నాం. వరంగల్‌లోని పీఎం మిత్ర పార్క్ దేశంలో జౌళి విప్లవాన్ని వేగవంతం చేస్తుంది.

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

తెలంగాణ ప్రజల జీవనాన్ని సులభతరం చేయడానికి, యువతకు కొత్త ఉపాధి అవకాశాలను కల్పించడానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 10న రాష్ట్రంలో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ ప్రాజెక్టులు మొత్తం పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడతాయి. ఇందులో ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయబోయే ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, అలాగే ఈ ప్రాంతంలో తర్వాతి తరం వాహనాలు, యంత్రాల తయారీ రంగాలు ఉన్నాయి. ఈ కార్యక్రమాల ప్రయోజనాలు కేవలం సాధారణ ప్రజలకే కాకుండా, తెలంగాణలోని కార్మికులకు, రైతులకు కూడా అందుతాయి.

తెలంగాణలోని హైదరాబాద్ నగరంలో సైబరాబాద్ ఒక ప్రముఖ ఐటీ, వ్యాపార కేంద్రం. అందుకే సైబరాబాద్ నుండి అనేక ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం భారతదేశం 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' పై దూసుకుపోతోంది. అదే సమయంలో, ఆధునిక భారతదేశం అత్యాధునిక మౌలిక సదుపాయాలను కూడా చురుగ్గా నిర్మిస్తోంది. జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతం అభివృద్ధి ముఖ్య ఉద్దేశ్యం ఉంది. పారిశ్రామిక కారిడార్లను అభివృద్ధి చేయడానికి భారత ప్రభుత్వం చేపట్టిన జాతీయ ప్రచారంలో ఈ పారిశ్రామిక ప్రాంతం ఒక ముఖ్యమైన భాగం. ఇది ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో పాటు అంతరాయం లేని విద్యుత్ సరఫరాను కలిగి ఉంటుంది. పారిశ్రామిక కార్యకలాపాలకు అవసరమైన ప్రతి సదుపాయం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారుల కోసం ఇక్కడ అందుబాటులో ఉంటుంది. వరంగల్ లో ఏర్పాటు చేసిన 'పీఎం మిత్ర పార్క్' దేశంలో జౌళి విప్లవాన్ని వేగవంతం చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇక్కడ తమ కార్యకలాపాలను ప్రారంభించే విభాగాలు ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకంతో సహా వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలలో భాగంగా ప్రయోజనాలను పొందడానికి అర్హత సాధిస్తాయి. లబ్ధిదారులైన సంస్థలు ఇప్పటికే పీఎల్ఐ పథకం ద్వారా లభించే ప్రయోజనాలను పొందడం ప్రారంభించాయి. ఈ టెక్స్ టైల్ పార్క్ ముఖ్యంగా మహిళలకు భారీ సంఖ్యలో ఉపాధి అవకాశాలను సృష్టించడానికి సిద్ధంగా ఉంది. గత 12 ఏళ్లలో రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలతో కూడిన ఆధునిక అనుసంధాన మౌలిక సదుపాయాల కోసం భారత ప్రభుత్వం పెద్ద సంఖ్యలో పెట్టుబడులు పెట్టిందని ప్రధాని పేర్కొన్నారు. జాతీయ రహదారుల అభివృద్ధి కోసం సుమారు 1.75 లక్షల కోట్ల రూపాయల కేటాయింపులు జరిగాయి. 12 ఏళ్లలో రాష్ట్రంలోని జాతీయ రహదారుల నెట్‌వర్క్ పొడవు రెట్టింపు అయింది. 2014 కంటే ముందు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రైల్వే బడ్జెట్ 1,000 కోట్ల రూపాయల కంటే తక్కువగా ఉండేది. దీనికి పూర్తి భిన్నంగా, తెలంగాణ ప్రస్తుత వార్షిక రైల్వే కేటాయింపులు 5,500 కోట్ల రూపాయలను మించిపోయాయి. సుమారు 50,000 కోట్ల రూపాయల విలువైన రైల్వే ప్రాజెక్టులు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. అంతేకాకుండా, తెలంగాణలో ఐదు వందే భారత్, ఆరు అమృత్ భారత్ రైళ్లు ప్రారంభించడం జరిగిందని ప్రధాని తెలిపారు ఈ 21వ శతాబ్దంలో ఇంధన భద్రతపై ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న క్లిష్టమైన పరిస్థితులను ప్రస్తావిస్తూ, ఇంధన సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడినా అది అన్ని






## పీఎం మిత్ర పార్క్ ప్రారంభోత్సవం

**వరంగల్ లో ₹1,700 కోట్ల వ్యయంతో చేపట్టిన పీఎం మిత్ర పార్క్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. భారతదేశంలో పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిన మొదటి ఈ పీఎం మిత్ర పార్క్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌గా కూడా పిలువబడుతోంది. ఈ పార్క్ ప్రతిపాదిత నాగ్‌పూర్-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే (జాతీయ రహదారి-163జీ), జాతీయ రహదారి-163కి సమీపంలో ఉంది. ఇది ప్రధాన రైల్వే నెట్‌వర్క్‌లు, ఓడరేవులకు అద్భుతమైన మల్టీమోడల్ కనెక్టివిటీని అందిస్తుంది.**

## క్యాన్సర్ రోగుల కోసం సౌకర్యాలు

**ప్రధాని తెలంగాణ పర్యటనలో భాగంగా హైదరాబాద్‌కు చెందిన సింధు ఆసుపత్రిని దేశ ప్రజలకు అంకితం చేశారు. ఈ ఆసుపత్రి క్యాన్సర్ చికిత్స కోసం ప్రత్యేకించబడిన ఒక అత్యాధునిక, మల్టీ-సూపర్ స్పెషాలిటీ సంస్థ. 18 అంతస్తులలో విస్తరించి ఉన్న ఈ ఆసుపత్రిలో 1,500 పడకలు, 150 కి పైగా కన్సల్టేషన్ గదులు, 29 అధునాతన ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయి. ఈ ఆసుపత్రి కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, క్యాన్సర్ సర్జరీ, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ (ఎముక మజ్జ మార్పిడి), అధునాతన ఇంటెన్సివ్ కేర్, 33 కి పైగా వైద్య విభాగాలలో సమగ్రమైన సంరక్షణను అందిస్తుంది.**



## అభివృద్ధిని వేగవంతం చేయనున్న ప్రాజెక్టులు...

హైదరాబాద్-పనాజీ ఆర్థిక నడవా (కారిడార్)లో భాగంగా గుడెబెల్లూర్ నుండి మహబూబ్‌నగర్ వరకు **₹3,175** కోట్ల పైబడులకు వ్యయంతో నిర్మించనున్న 4-లేన్ల జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 167) కి శంకుస్థాపన జరిగింది.

ఇది ప్రయాణ సమయాన్ని దాదాపు ఒక గంట 30 నిమిషాలు తగ్గిస్తుంది.

- రంగారెడ్డి జిల్లాలో హైదరాబాద్-నాగ్‌పూర్ ఇండస్ట్రియల్ కారిడార్ (హెచ్ఎన్ఐసీ)లో భాగంగా అభివృద్ధి చేస్తున్న జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతానికి శంకుస్థాపన జరిగింది. 3,245 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ ప్రాంతాన్ని మొత్తం 2,350 కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో అభివృద్ధి చేస్తున్నారు.
- జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతంలో ఏర్పాటు చేయబోయే ప్రాజెక్టులు సుమారు 10,000 కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షిస్తాయని, భారీ ఎత్తున ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని భావిస్తున్నారు.

**సుమారు 1,535 కోట్ల రూపాయల విలువైన రైల్వే మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు దేశానికి అంకితం చేశారు.**

**వీటిలో కాజీపేట-విజయవాడ మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్ట్‌లో 118 కిలో మీటర్ల పొడవు ఉన్న పలు విభాగాలు ఉన్నాయి.**

- హైదరాబాద్‌లో ఇండియన్ ఆయిల్ సంస్థ ₹600 కోట్ల కంటే ఎక్కువ వ్యయంతో అభివృద్ధి చేసిన మల్కాపూర్ టెర్మినల్ ప్రాజెక్టు దేశానికి అంకితం చేశారు. ఈ టెర్మినల్ మొత్తం ట్యాంక్ సామర్థ్యం 1,65,000 కిలోలీటర్లు.

*విదేశీ మారకాన్ని ఆదా చేయడానికి, వివిధ దేశాల మధ్య వచ్చే ఘర్షణల వల్ల తలెత్తే సంక్షోభాల దుష్ప్రభావాలను తగ్గించడానికి మనం అవసరమైనంత మేరకే ఇంధనాన్ని వినియోగించేలా కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.*

ఆర్థిక కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేయగలదని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ కారణం చేతనే దేశ ఇంధన భద్రతను బలోపేతం చేయడానికి భారత ప్రభుత్వం పెద్ద సంఖ్యలో పెట్టుబడులు పెడుతోందన్నారు. మల్కాపూర్ లో కొత్త ఇండియన్ ఆయిల్ టెర్మినల్ ప్రారంభోత్సవాన్ని ఒక ముఖ్యమైన వ్యూహాత్మక అడుగుగా అభివర్ణించారు. ఈ టెర్మినల్ తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ఇంధన అవసరాలను తీరుస్తుందని, సరఫరా గొలుసును బలోపేతం చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

*ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

**సోమనాథ ఆలయ పునరుద్ధరణ - 75 ఏళ్ల వైభవం**

# సోమనాథ్ అమృత్ మహోత్సవ్

## భారత అచంచల స్ఫూర్తికి వేడుక

***సోమనాథ్ అనేది కేవలం ఒక దేవాలయం మాత్రమే కాదు.. అది సనాతన ధర్మం యొక్క అమరత్వ దీపానికి ప్రతీక. శిథిలావస్థ నుండి పునర్ నిర్మాణం వరకు సాగిన ప్రయాణం, భారతదేశ అజేయమైన వారసత్వాన్ని, దాని అచంచలమైన సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది. గుజరాత్‌లో సోమనాథ్ ఆలయ పునరుద్ధరణ జరిగి సరిగ్గా 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన 'సోమనాథ్ అమృత్ మహోత్సవ్' కార్యక్రమంలో పాల్గొనడానికి ముందు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక సంపాదకీయ వ్యాసం రాశారు. అందులో ఆయన, సోమనాథ్ నేపథ్యంలో మే 11వ తేదీకి ఉన్న శాశ్వత ప్రాముఖ్యతను, అలాగే భారతదేశ నాగరికత గొప్పతనాన్ని ప్రస్తావించారు. గుజరాత్ పర్యటనలో భాగంగా ప్రధాని వడోదరలో 'సర్దార్ ధామ్ హాస్టల్'ను కూడా ప్రారంభించారు.***

మన ప్రాచీన గ్రంథాలు ఇలా చెబుతున్నాయి **प्रभासं च परिक्रम्य पृथिवीक्रमसंभवम्।** దీని అర్థం, పవిత్రమైన ప్రభాస (సోమనాథ్) క్షేత్రాన్ని ప్రదక్షిణ చేయడం అనేది మొత్తం భూమండలాన్ని ప్రదక్షిణ చేయడంతో సమానం. భక్తులు ఇక్కడికి దర్శనం కోసం వచ్చినప్పుడు, ఎన్నడూ చెరిగిపోని ఒక గొప్ప నాగరికత నిరంతరాయ ప్రయాణాన్ని కూడా వారు అనుభూతి చెందుతారు. ఎన్నో సామ్రాజ్యాలు ఉద్భవించి అంతమైపోయాయి... కాలం మారింది... చరిత్ర ఎన్నో ఒడిదుడుకులను చూసింది. అయినప్పటికీ, సోమనాథ్ ఎల్లప్పుడూ దేశ పౌరుల హృదయాలలో కొలువై ఉంది.

సోమనాథ్ ఆలయ పునరుద్ధరణ వజ్రోత్సవ వేడుక సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జరిగిన ఒక భారీ సభను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారు. "సోమనాథుని పరమ భక్తుడిగా, నేను ఆయన ముందు ఎన్నోసార్లు శిరస్సు వంచాను, కానీ ఈ రోజు నేను ఇక్కడికి వస్తున్నప్పుడు, కాలంలో సాగిన ఈ ప్రయాణం నాకు ఒక అద్భుతమైన అనుభూతిని కలిగిస్తోంది. కేవలం కొన్ని నెలల క్రితమే నేను ఈ క్షేత్రాన్ని సందర్శించాను. ఆ సమయంలో, మనం 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' జరుపుకుంటున్నాం. మొదటి విధ్వంసం జరిగిన వెయ్యి సంవత్సరాల తర్వాత కూడా సోమనాథ్ క్షేత్రం నాశనం కాకపోవడం దాని గొప్పతనం, నేటికి ఈ ఆధునిక రూపానికి ప్రాణ ప్రతిష్ఠ జరిగి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, వెయ్యి సంవత్సరాల చారిత్రక ప్రయాణం తర్వాత మనకు దక్కిన భాగ్యం" అని అన్నారు.

డెబ్బై ఐదు సంవత్సరాల క్రితం, మే 11వ తేదీన జరిగిన సోమనాథ్ ఆలయ ప్రతిష్ఠాపన ఏ మాత్రం సామాన్యమైన సందర్భం కాదు. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వస్తే, 1951లో జరిగిన సోమనాథ్ ప్రాణ ప్రతిష్ఠ భారతదేశ స్వతంత్ర స్పృహను చాటిచెప్పింది. స్వాతంత్ర్యం వచ్చిన కాలంలో, సర్దార్ వల్లభ్ బాయ్ పటేల్ 500 కంటే ఎక్కువ సంస్థానాలను దేశంలో విలీనం చేసి సమగ్ర భారతదేశ ఆధునిక రూపాన్ని నిర్మించారు.

దేశం పరాయి సంకెళ్లబారి నుండి విముక్తి పొందినప్పుడు, సోమనాథ్ ఆలయ పునరుద్ధరణ భారతదేశానికి కేవలం స్వాతంత్ర్యం మాత్రమే



*ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

*ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*


## వడోదరలో సర్దార్‌ధామ్ వసతి గృహం ప్రారంభోత్సవం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వడోదరలో సర్దార్‌ధామ్ వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులో 1,000 మంది బాలురు, 1,000 మంది బాలికల కోసం ప్రత్యేక వసతులతో పాటు సెంట్రల్ డైనింగ్ హాల్, లైబ్రరీ, ఒక ఆడిటోరియం వంటి సౌకర్యాలు ఉన్నాయి. అదనంగా, ఆయన సర్దార్‌ధామ్ కాంప్లెక్స్ లోని రిసెప్షన్ ఏరియా, పౌర సదుపాయాలు, భోజనశాల, ఈ-లైబ్రరీతో సహా ఏర్పాటు చేసిన వివిధ సౌకర్యాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వీక్షించారు.




**ప్రస్తుత కాలంలో ''వోకల్ ఫర్ లోకల్'' అనే నినాదాన్ని ఒక ప్రజా ఉద్యమంగా మార్చడమే తక్షణావసరం. విదేశీ వస్తువులకు బదులుగా... మన స్థానిక ఉత్పత్తులను వినియోగిద్దాం. మన గ్రామాలు, మన నగరాలు, మన దేశంలోని పారిశ్రామికవేత్తలను బలోపేతం చేద్దాం.**

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*



### సోమనాథ్ ఆలయానికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు

- ప్రతి సంవత్సరం దాదాపు కోటి మంది భక్తులు సోమనాథ్ ఆలయాన్ని దర్శించుకుంటారు. 2025 మహాశివరాత్రి పర్వదినాన, ఒకే రోజులో 3,56,000 పైచిలుకు భక్తులు పూజలు చేసి, శివుని దర్శనం చేసుకున్నారు.
- ప్రతి సంవత్సరం, సోమనాథ్ ట్రస్ట్ వందలాది మంది మహిళలకు ఉపాధి, జీవనోపాధి అవకాశాలను కల్పిస్తూ వారిని ఆర్థిక స్వావలంబన వైపు బలోపేతం చేస్తోంది..
- సోమనాథ్ ఆలయ ప్రాంగణంలో ఉన్న పవిత్ర బిల్వ (మారేడు) వనంలో, దాదాపు 1,700 మారేడు చెట్లు ఉన్నాయి, వీటిని మహిళా సంరక్షకుల బృందం పర్యవేక్షిస్తూ, సంరక్షిస్తోంది.
- సోమనాథ్ లోని మియావాకీ అడవి ఏటా దాదాపు 93,000 కిలోగ్రాముల కార్బన్ డై ఆక్సైడ్‌ను పీల్చుకుంటుంది.
- ప్రతి నెల, ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ద్వారా సోమనాథ్‌లో సుమారు 4,700 టైల్స్ తయారు చేస్తున్నారు. ఈ టైల్స్ ను ఆలయ ప్రాంగణంలోని నడకమార్గాలు, కాలినడక దారుల నిర్మాణంలో ఉపయోగిస్తున్నారు.

రాలేదని, అది ఇప్పటికే తన ప్రాచీన వైభవాన్ని తిరిగి సొంతం చేసుకుంటోందని ప్రపంచానికి ఏకకాలంలో చాటిచెప్పింది.

ఇక్కడ కేవలం గత 75 ఏళ్ల చరిత్రను మాత్రమే చూసేందుకు రాలేదని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. సోమనాథ్ విధ్వంసంలో కూడా సృజన (నిర్మాణం) సంకల్పాన్ని నేను ఇక్కడ చూస్తున్నాను. ఈ పవిత్ర ప్రాంగణంలో అసత్యంపై సత్యం సాధించిన శాశ్వత విజయాన్ని గమనిస్తున్నట్లు ప్రధాన మంత్రి అభివర్ణించారు. సార్వత్రిక శ్రేయస్సు పాఠాలను బోధించిన వేల ఏళ్ల ఆధ్యాత్మిక చైతన్యాన్ని తాను వీక్షించినట్లు ప్రధాన మంత్రి ప్రస్తావించారు. సోమనాథ్ ఆలయంలో ప్రతిబింబించే భారతదేశ అజేయమైన సారాంశం గురించిన తన దార్శనికతను ఆయన స్పష్టం చేశారు.

### సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్‌కు హృదయపూర్వక నివాళి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లోని సోమనాథ్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు హృదయపూర్వక నివాళులర్పించారు. సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణంలో సర్దార్ పటేల్ దూరదృష్టి, అచంచలమైన సంకల్పం నిర్ణయాత్మక పాత్ర పోషించాయని ఆయన పేర్కొన్నారు. భారతదేశ నాగరికత వైభవానికి, ఆధ్యాత్మిక నిరంతరతకు ప్రతీకగా నిలిచేలా సోమనాథ్ ఆలయాన్ని దాని పూర్తి వైభవంతో తిరిగి చూడాలన్నదే సర్దార్ పటేల్ కల అని ప్రధాని తెలిపారు. సర్దార్ పటేల్ కన్న ఈ కలని సాకారం చేయడానికి దేశం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది.

### అబ్బురపరిచిన వైమానిక విన్యాసాలు

సోమనాథ్ అమృత్ మహోత్సవ్ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని, భారత వైమానిక దళానికి చెందిన 'సూర్యకిరణ్' అక్రోబాటిక్ బృందం ప్రదర్శించిన ఉత్కంఠభరితమైన వైమానిక విన్యాసాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీక్షించారు. ఆకాశంలో వైభవం, పరాక్రమాల అద్భుతమైన సమ్మేళనం సోమనాథ్ ఆలయంపై కాషాయ రంగు, మువ్వన్నెల వెలుగులను ప్రసరింపజేసిందని ప్రధాని ఆనందం వ్యక్తం చేశారు. ఈ అద్భుతమైన దృశ్యాలు, భక్తి, శక్తి స్ఫూర్తి ప్రతి హృదయాన్ని అమితానందంతో నింపడమే కాకుండా, ప్రతి భారతీయుడిని గర్వపడేలా చేశాయి.



"గత శతాబ్దాల కాలంగా జరిగిన దుర్మార్గమైన ప్రయత్నాలు కూడా చెరిపివేయని, ఓడించలేని ఘనమైన భారతదేశ అజేయమైన రూపం నాకు ఇక్కడ దర్శనమిస్తోంది" అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. సోమనాథ్ అమృత్ మహోత్సవ్ అనేది కేవలం ఒక స్మారక కార్యక్రమానికి మాత్రమే పరిమితం కాదని ఆయన పేర్కొన్నారు. "ఇది కేవలం గతానికి సంబంధించిన వేడుక మాత్రమే కాదు.. రాబోయే వెయ్యి సంవత్సరాలకు భారతదేశానికి స్ఫూర్తి కూడా."

### సోమనాథ్ అమృత్ మహోత్సవంలో పాల్గొన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

భారతదేశంలోని పన్నెండు జ్యోతిర్లింగాలలో ఒకటైన, దేశం యొక్క అచంచలమైన విశ్వాసానికి, నాగరిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే పవిత్ర సోమనాథ ఆలయంలో జరిగిన సోమనాథ అమృత్ మహోత్సవంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. పునర్నిర్మించిన ఆలయ ప్రారంభోత్సవం జరిగి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమనాథ అమృత్ మహోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా, ఆయన అనేక మంగళప్రదమైన మత, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని, ధ్వజారోహణ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, సోమనాథుని గొప్ప వారసత్వానికి, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతకు గుర్తుగా ఒక స్మారక తపాలా బిళ్ళను, నాణేన్ని కూడా విడుదల చేశారు.

### సోమనాథ్ ఆలయంలో మహాపూజ, కుంభాభిషేకం

గుజరాత్ పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోమనాథ్ ఆలయంలో మహాపూజ, కుంభాభిషేక క్రతువులను కూడా నిర్వహించారు. ఇటువంటి గొప్ప భాగ్యం కలగడం తన జీవితంలో అత్యంత భావోద్వేగభరితమైన, మరపురాని క్షణాలలో ఒకటని ప్రధాని పేర్కొన్నారు. పునర్నిర్మించిన సోమనాథ్ ఆలయ వజ్రోత్సవ జ్ఞాపకార్థం జరిగిన ఈ ప్రత్యేక సందర్భంలో మహాదేవుడిని ఆరాధించడం నిజంగా ఒక మరపురాని అనుభూతి అని ఆయన అన్నారు. సోమనాథ్ దర్శనం, పూజలు అపరిమితమైన ఆధ్యాత్మిక శక్తికి మూలాధారాలుగా నిలుస్తాయని ఆయన తెలిపారు.



### సోమనాథ్ ఛాయాచిత్రాన్ని పంచుకున్న ప్రధాని

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమనాథ్ నుండి వడోదరకు ప్రయాణిస్తున్న సమయంలో తీసిన సోమనాథ్ ఆలయ ఛాయాచిత్రాన్ని పంచుకున్నారు. ప్రభాస్ పటాన్ తీరంలో, సోమనాథ్ ఆలయం భక్తి, చరిత్ర, నాగరికత స్ఫూర్తికి ఒక ఉజ్వల ప్రతీకగా గంభీరంగా నిలిచి ఉందని ఆయన పేర్కొన్నారు. ఇది శతాబ్దాల కాలంగా జరిగిన అరాచక దాడులను, దండయాత్రలను, కాల గమనాన్ని తట్టుకుని నిలబడింది. సోమనాథ ఆలయం ప్రతి భారతీయుడిలోనూ అచంచలమైన ధైర్యాన్ని, నూతన ఆశలను నింపుతున్న శాశ్వత స్ఫూర్తి కేంద్రం.●

ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.



**Narendra Modi**
@narendramodi

देशभर के किसान भाई-बहनों के हितों की रक्षा और उनकी आय में वृद्धि के लिए हम निरंतर महत्वपूर्ण निर्णय ले रहे हैं। इसी दिशा में हमारी सरकार ने वर्ष 2026-27 के मार्केटिंग सीजन के लिए खरीफ फसलों के न्यूनतम समर्थन मूल्य यानि एमएसपी में बढ़ोतरी को मंजूरी दी है। इस फैसले से देश के करोड़ों अन्नदाताओं को जहां उनकी उपज का उचित और लाभकारी मूल्य मिलेगा, वहीं उनके जीवन में और खुशहाली आएगी।



**Rajnath Singh**
@rajnathsingh

महिलाओं का सम्मान हमारी सभ्यता की आत्मा है और कोई समाज बिना इसके प्रगति नहीं कर सकता। प्रधानमंत्री मोदी जी के नेतृत्व में भारत सरकार नारी सशक्तिकरण के साथ-साथ महिला आरक्षण (33%) के लिए भी प्रतिबद्ध रही है।

यह विधेयक केवल कानून नहीं बल्कि हमारी सामूहिक इच्छा का प्रतीक था, जो भले ही पारित न हो सका, लेकिन महिलाओं को राजनीतिक अधिकार दिलाने का संकल्प और मजबूत हुआ है।



**Amit Shah**
@AmitShah

मैं अपनी माता के चरण स्पर्श हर दिन किया करता था और उनके न रहने पर भी हर दिन उनकी तस्वीर के सामने दीप जलाता हूँ। हमारे देश में हर दिन माताओं को समर्पित है।



**Nitin Gadkari**
@nitin_gadkari

🛣️ Tolling reimagined with Multi Lane Free Flow (MLFF)—a barrier-less system enabling seamless, non-stop travel. Powered by FASTag, AI, and number plate recognition, it ensures zero waiting time, faster journeys, and lower costs. Drive through at speeds of up to 80 km/h and experience the future of smart, efficient toll collection on India's highways.



**Jyotiraditya M. Sc...**
@JM_Scindia

भारत देश में अगर रक्त का संचार कोई हृदय के रूप में करता है तो मेरा @IndiaPostOffice करता है



**Hardeep Singh Puri**
@HardeepSPuri

देश में किसी भी पेट्रोलियम उत्पाद की कमी नहीं...

भारत के पास 60 दिनों का कच्चा तेल, 60 दिनों की LNG और 45 दिनों का एलपीजी भंडार उपलब्ध है।

पश्चिम एशिया में तनाव के बीच निर्बाध आपूर्ति सुनिश्चित करने के लिए भारत ने अपने दैनिक एलपीजी उत्पादन में अभूतपूर्व वृद्धि (35,000 टन से बढ़ाकर 54,000 टन) की है।

# No power can make India bow: PM invokes Pokhran in Somnath

PRESS TRUST OF INDIA
Somnath (Gujarat), May 11

PRIME MINISTER NARENDRA Modi on Monday drew parallels to the 1998 Pokhran nuclear tests, asserting that no power in the world can make India bow or succumb under pressure.

Addressing a gathering here at Somnath Amrut Mahotsav, marking 75 years of the inauguration of the restored temple dedicated to Lord Shiva, he also said that "forces" in the country continue to prioritise appeasement politics over national self-respect. A similar mindset was witnessed during opposition to the construction of the Ram temple in Ayodhya, the PM noted.

May 11 is a significant date as it not only marks the consecration of the Somnath temple



Prime Minister Narendra Modi during the Somnath Amrut Mahotsav, in Veraval, Gir Somnath district on Monday PTI

but also India's nuclear tests in 1998 under the leadership of then Prime Minister Atal Bihari Vajpayee, he said.

"On May 11, 1998, the nation conducted its nuclear tests. Our scientists demonstrated India's capabilities and potential to the entire world," Modi pointed out.

The tests "sent shockwaves across the globe" and triggered angry reactions from several countries, he said.

"Who is India to conduct nuclear tests? The world reacted with anger," Modi said, referring to the international response following the Pokhran tests.

He said global powers then tried to isolate India through sanctions and economic pressure after the tests.

Many countries would have succumbed under such circumstances, but India stood firm, he highlighted.

India went ahead with two more nuclear tests on May 13, 1998, despite mounting pressure from the international community, he noted.

He praised the then Vajpayee-led government for refusing to bow to global pressure

# India has sufficient stocks of fuel, commodities: govt.

Centre says no reason for panic buying, conservation efforts are only aimed at boosting long-term preparedness; Rajnath asks Ministries, States to implement PM's appeal on responsible use of fuels

Saurabh Trivedi
NEW DELHI

India faces no shortage of petroleum products and commodities despite the escalating conflict in West Asia, the fifth meeting of the Informal Group of Ministers (IGoM), chaired by Defence Minister Rajnath Singh at Kartavya Bhavan in New Delhi, was informed on Monday.

According to the Ministry of Defence, India currently has 60 days of crude oil reserves, 60 days of natural gas and 45 days of LPG rolling stock, ensuring uninterrupted supply across the country.

India's foreign exchange reserves remain strong at $703 billion, while the country continues to meet domestic fuel demand in full despite global disruptions. The Centre highlighted that India was among the few nations where petroleum prices have remained stable even after more than 70 days of conflict-driven international volatility.

In contrast, many countries have witnessed fuel price hikes ranging from 30% to 70%. However, Indian oil marketing companies are reportedly absorbing losses of nearly ₹1,000 crore daily, with under-recoveries touching almost ₹2 lakh crore in the first quarter of 2026, to protect citizens from rising international crude prices.



Taking stock: Defence Minister Rajnath Singh and others at the meeting of Informal Group of Ministers in New Delhi on Monday. ANI

**Supply chain stable**

They were told that there was sufficient availability of essential commodities with no reason for public anxiety or panic buying. Supply chains remain stable, and conservation efforts were aimed at strengthening long-term preparedness if the crisis prolongs further, it added.

Mr. Singh directed Ministries and State governments to implement Prime Minister Narendra Modi's appeal for responsible fuel consumption and public participation.

CONTINUED ON » PAGE 10
EDITORIAL » PAGE 6

# 'India-Oman FTA on track for June 1 start even as deal with Chile hit hurdles'

T.C.A. Sharad Raghavan
NEW DELHI

The India-Oman Comprehensive Economic Partnership Agreement (CEPA) will "probably" be implemented on June 1, 2026, Commerce Minister Piyush Goyal said on Tuesday, following a meeting with the negotiating team from Oman.

He added that the India-Chile Free Trade Agreement negotiations have hit some hurdles due to the difference in the sizes of the economies involved.

"I had a very good meeting with the Oman team today and most probably the Oman FTA will come into effect from June 1, 2026," Mr. Goyal told reporters on Tuesday on the sidelines of the CII Annual Business Summit 2026.

**'Productive meeting'**

Earlier in the day, he posted on social media that he had held a "productive" meeting with Pankaj Khimji, Adviser for Foreign Trade and International Cooperation at the Ministry of Commerce, Industry and Investment Promotion in Oman.

"Discussions focused on strengthening India-Oman economic cooperation, enhancing connectivity & logistics linkages, facilitating trade flows, and exploring new avenues for bilateral partnership under the India-Oman CEPA framework," Mr. Goyal had posted. The India-Oman CEPA was signed on December 18, 2025.



Piyush Goyal

However, in contrast, the Commerce Minister indicated that talks with Chile were running into some trouble.

"With regard to Chile, I had a very good meeting with the foreign minister," Mr. Goyal said.

**'Some challenges'**

"There are some challenges, given the very different sizes of the economies and different scales of opportunities that both countries offer to each other."

While he said that the two sides were trying to bridge that gap through "innovative solutions", he also did specify certain things that Chile could offer India to encourage it.

"If we get a good deal on critical minerals and other important concessions, then maybe there is a very good possibility that we should be able to finalise an FTA with Chile too," Mr. Goyal said.

# India set to achieve record exports of $863 bn: Goyal

ADITYA RANGROO
TRIBUNE NEWS SERVICE

NEW DELHI, MAY 12

Union Minister of Commerce and Industry Piyush Goyal on Tuesday said India is set to achieve an all-time high export figure of nearly $863 billion this year, while referring to country's export performance.

Addressing the Confederation of Indian Industry (CII) Annual Summit in New Delhi, Goyal said India remained the fastest-growing large economy and highlighted that the country had nearly 11 months of import cover in foreign exchange reserves.

He highlighted that India's trade deficit in goods and services together was much lower than the country's annual remittances, reflecting strong economic performance.

# Gujarat rail line, Nagpur airport upgrade cleared

HT Correspondent
letters@hindustantimes.com

NEW DELHI: The Cabinet Committee on Economic Affairs, chaired by prime minister Narendra Modi, on Wednesday, approved Ahmedabad (Sarkhej)-Dholera semi high-speed double line project of the Railways ministry at a total cost of approximately ₹20,667 crore, the government said.

It will be Indian Railways' first semi high-speed project, planned with indigenously developed technology, an official release said.

... ing network of Indian Railways by about 134 kms.

**Nagpur airport upgrade**

The Cabinet also approved upgrading the Nagpur International Airport through a public-private partnership (PPP) model. It cleared the extension of the lease period of the Airports Authority of India's (AAI) land allotted to MIHAN India Ltd (MIL) beyond August 6, 2039, enabling MIL to license the airport to GMR Nagpur International Airport Ltd (GNIAL), the government said.

# India backs two-state solution for Palestine issue, says Jaishankar at BRICS meeting

Kallol Bhattacherjee
NEW DELHI

Highlighting India's traditional approach to the Israel-Palestinian conflict, External Affairs Minister S. Jaishankar on Thursday presented the "National Statement" at the BRICS ministerial, reiterating India's call for a "two-state solution" to the issue and calling for an end to "risks to maritime traffic, and disruptions to energy infrastructure" in the Gulf region.

Supporting the need for dialogue and diplomacy to resolve conflicts in the region and in North Africa, Mr. Jaishankar sought "coordinated diplomatic efforts" to deal with the situations in Lebanon, Syria, Sudan and also in Libya.



Multilateral engagement: Prime Minister Narendra Modi with the Foreign Ministers and Heads of Delegation of BRICS countries during a meeting in New Delhi on Thursday. PTI

... reign Ministers' meeting witnessed several speeches, including one by Iran's Foreign Minister Seyed Abbas Araghchi who said that Iran will defend its sovereignty while "advancing diplomacy", adding that the U.S.-Israel attack against Iran will not have a

"The wider region also gives rise to serious concern. The conflict in Gaza has grave humanitarian implications. A sustained ceasefire, humanitarian access, and a credible pathway towards a durable and peaceful resolution remain essential," Mr. Jaishankar

... two-state solution where the Palestine issue is concerned." Mr. Jaishankar referred to the impact of the U.S.-Israel war on Iran and highlighted the risks that the conflict has posed to shipping and energy infrastructure.

Referring indirectly to the U.S. against multiple members of the United Nations, Mr. Jaishankar drew attention to the "increasing" tendency towards "unilateral coercive measures and sanctions", terming them "inconsistent with international law".

Earlier, Mr. Jaishankar welcomed the dignitaries that included Mr. Araghchi who made an emphatic call to resist the U.S. Referring to U.S. military and trade practices, Mr. Araghchi said the international community is facing "variations" of the "same repugnant coercion".

At the end of the engagements, visiting dignitaries Mr. Araghchi, Russian Foreign Minister Sergey Lavrov and Brazil's Foreign Minister Mauro Vieira called on Prime Mi-



దేశానికి ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ఏడు విజ్ఞప్తులు

# దృఢమైన భారత్ కోసం పిలుపు

*'వికసిత భారత్' వైపు అడుగులు వేస్తున్న భారతదేశం, ఇప్పటికే సమర్థవంతమైన, ప్రతిభావంతమైన, సాధికారత కలిగిన బలమైన పునాదిని నిర్మించుకుంది. ఈ అభివృద్ధి ప్రయాణంలో దేశం ప్రతి భారతీయుడిని భాగస్వామిని చేసింది. ఈ మార్పు వెనుక ఉన్న చోదక శక్తి వారే. ప్రజా భాగస్వామ్యమే ఈ ప్రయత్నానికి పునాదిగా నిలుస్తుంది. ఈ కారణంగానే, ప్రపంచ సవాళ్ల మధ్య, భారతదేశాన్ని మరింత బలోపేతం చేయడం కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు ఏడు ముఖ్యమైన విజ్ఞప్తులు చేశారు. గత దశాబ్దాలలో, దేశం యుద్ధాన్ని లేదా ఇతర పెద్ద సంక్షోభాలను ఎదుర్కొన్నప్పుడల్లా, ప్రతి పౌరుడు అదే విధంగా స్పందించి, ప్రభుత్వ పిలుపుకు అనుగుణంగా తమ విధిని నిర్వర్తించారు. 140 కోట్ల మంది భారతీయులు ఏకమై దేశంలో క్రమశిక్షణతో కూడిన మార్పులను తీసుకువస్తే, భారతదేశాన్ని స్వయంసమృద్ధ, శక్తివంతమైన దేశంగా మార్చకుండా ఏ శక్తీ అడ్డుకోలేదు."*

**140 కోట్ల మంది ప్రజల సమష్టి ప్రయత్నాలే భారతదేశ అతిపెద్ద బలం. మీ చిన్న చిన్న బాధ్యతలను నెరవేర్చండి...**

## రండి..., భారత్‌ను మరింత పటిష్ఠంగా చేద్దాం..

**౭ విజ్ఞప్తులు**

1. సాధ్యమైనంత వరకు ఇంటి నుండి పని చేయడానికే ప్రాధాన్యత ఇవ్వండి.
2. రాబోయే ఒక సంవత్సరం పాటు బంగారం కొనడానికి దూరంగా ఉండండి.
3. పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించండి. మెట్రో, ప్రజా రవాణాను ఉపయోగించండి.
4. వంట నూనెను పొదుపుగా వాడండి, అనవసరమైన వినియోగాన్ని తగ్గించండి.
5. రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించి, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించండి.
6. విదేశీ బ్రాండ్ వస్తువుల వాడకాన్ని తగ్గించి, స్వదేశీ ప్రత్యామ్నాయాలను అలవర్చుకోండి.
7. రాబోయే ఒక సంవత్సరం పాటు విదేశీ ప్రయాణాలు నివారించండి.


న్యూ ఇండియా
సమాచార్
పక్ష పత్రిక

**RNI NO.: DELENG/2020/78829 JUNE 01-15, 2026**

RNI Registered No DELENG/2020/78829 (Publishing Date: May 19, 2026 Pages: 78)

**EDITOR IN CHIEF**
**Dhirendra Ojha**
Principal Director General
Press Information Bureau, New Delhi

**PUBLISHER:**
**Kanchan Prasad**
Director General, on behalf of
Central Bureau Of Communication

**PUBLISHED FROM:**
Room No–278, Central Bureau Of Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003